

ఒంగోలులోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ మలికగర్గ్, ఇతర పోలీసు అధికారులు



పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు





గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, పార్టీ కార్యాలయాలు.. విద్య, వాణిజ్య, స్వచ్ఛంద సంస్థల వద్ద మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. ఒంగోలులోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన ప్రధాన వేడుకల్లో కలెక్టర్ దినేష్‌కుమార్ పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఆయా శాఖల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఏర్పాటు చేసిన శకటాలు ఆకట్టుకున్నాయి. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను అధికారులు తిలకించారు. స్వాతంత్ర్య సమరయోధుల వారసులను ఘనంగా సత్కరించారు.



జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న జిల్లా న్యాయాధికారి భారతి, న్యాయాధికారులు

సవాళ్లను అధిగమిద్దాం..

ప్రగతిపథాన సాగుదాం

- సహజవనరుల వినియోగంతో అభివృద్ధి
- ప్రజావినతులకు సత్వర పరిష్కారం
- గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ దినేష్‌కుమార్
- ఒంగోలులో జాతీయ పతాక ఆవిష్కరణ
- పారదర్శక ఎన్నికలకు సహకరించాలని విజ్ఞప్తి
- వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- ఆకట్టుకున్న శకటాలు, స్టాల్స్
- భారీగా ప్రశంసాపత్రాలు అందజేత



పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్, ఎస్పీ

ఒంగోలు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): సహజ వనరులను సద్వినియోగం చేసుకొని జిల్లాను ప్రగతిపథంలో నడిపిద్దామని కలెక్టర్ దినేష్‌కుమార్ పేర్కొన్నారు. అనేక వనరులు ఉన్నప్పటికీ పలు ప్రతికూలతలు ఎదురవుతున్నాయని, వాటిని అధిగమించి జిల్లాను అభివృద్ధి చేసేందుకు అన్నివర్గాల ప్రజానీకం కలిసిరావాలని పిలుపునిచ్చారు. భారత 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. జాతీయ జెండాను ఎగుర వేశారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన సందేశమిచ్చారు. ప్రభుత్వ పథకాల పురోగతి, ఆయా వర్గాలకు అందుతున్న లబ్ధిని వివరించారు. జిల్లాలోని 719 సచివాలయాల్లో 6,797 మంది ఉద్యోగులతో ప్రజలకు క్షేత్రస్థాయిలో సేవలు అందుతున్నాయన్నారు. ప్రజల నుంచి వస్తున్న వినతుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ ఏడాది ఇప్పటివరకు 21.83లక్షలు ఏపీ సేవా సర్వీసెస్ కింద వినతులు రాగా 99.24శాతం పరిష్కరించామన్నారు. అలాగే ప్రతి సోమవారం నిర్వహించే స్పందనలో 21,498 అర్జీలు రాగా వాటిలో 99.60శాతం పరిష్కరించామని చెప్పారు. సుమారు 14.32 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో జిల్లా రాష్ట్రంలోనే అతి పెద్దదిగా ఉండగా 31 శాతం అటవీ, 43శాతం సాగు భూములు ఉన్నాయన్నారు. దాదాపు 4.77 లక్షల మంది రైతులు సాగు చేసుకుంటున్నారని తెలిపారు. ఏటా 3.49లక్షల క్యూబిక్ మీటర్ల బ్లాక్ గెలాక్సీ గ్రానైట్, 36వేల టన్నుల క్వార్ట్జ్ జిల్లాలో ఉత్పత్తి అవుతూ ప్రభుత్వానికి దాదాపు రూ.293 కోట్ల ఆదాయంతోపాటు 60వేలమందికిపైగా ఉపాధి లభిస్తుందన్నారు. దాదాపు 30 లక్షల సర్వే రాళ్లను ఇతర జిల్లాలకు ఇక్కడి నుంచి పంపించామన్నారు.

అనేక సవాళ్లు ఉన్నాయి..

జిల్లాలో అనేక సవాళ్లు కూడా ఉన్నాయని, ప్రధానంగా పశ్చిమప్రాంతంలో సామాజిక, ఆర్థిక వెనుకబాటుతనం, తాగు, సాగునీటి కొరత, అధిక సాగు వర్షాధారంపైనే ఆధారపడటం, పరిశ్రమలు తక్కువగా ఉండటం, వ్యవసాయంలో సాగు పద్ధతులపై అవగాహన లోపం, రెవెన్యూ భూవివాదాలు అనేకం ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. వీటిని అధిగమించి జిల్లాను ప్రగతిపథంలో నడిపేందుకు పథకాల ఆధారంగా చర్యలు తీసుకొంటున్నట్లు చెప్పారు. ప్రధానంగా రెవెన్యూలోని భూవివాదాలు పరిష్కరిస్తున్నామని, వ్యవసాయ, ఉద్యాన రంగాల్లో పలు చర్యలు తీసుకున్నామన్నారు. సాగు, తాగు నీటికి కీలకమైన వెలిగొండ పనులు ఇటీవల పూర్తయ్యా యన్నారు. దాదాపు రూ.8,044 కోట్లతో ప్రాజెక్టు చేపట్ట గా రూ.5974 కోట్లు ఖర్చయ్యాయన్నారు. జగనన్న పాల వెల్లువ ద్వారా రోజుకు 49వేల లీటర్ల పాల సేకరణతో రాష్ట్రంలో మూడో స్థానంలో ఉన్నామన్నారు.

ఫిషింగ్ హార్బర్‌కు టెండర్లు పూర్తి

కొత్తపట్నం తీరంలో రూ.392 కోట్లతో 35 ఎకరాలలో ఏర్పాటు చేయబోతున్న ఫిషింగ్ హార్బర్ టెండర్ల ప్రక్రియ పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. ఎంఎస్ఎంఈ పార్కులు, సీడీపీల ద్వారా పరిశ్రమల ఏర్పాటు, నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ఉపాధి అవకాశాల మెరుగునకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా తాగునీటి సౌకర్యాలు, ఉపాధి పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు పనుల కల్పన, ప్రభుత్వ భవనాల నిర్మాణం చేస్తున్నామన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. అలాగే పారదర్శకంగా ఎన్నికలు సాగేలా అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



ప్రథమ బహుమతి సాధించిన వ్యవసాయ శాఖ శకటం





అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

రిపబ్లిక్ డే సందర్భంగా పరేడ్ గ్రౌండ్‌లో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. దేశ ఔన్నత్యాన్ని ప్రతిబింబించే విధంగా విద్యార్థులు ప్రదర్శనలు నిర్వహించారు. శకటాలు, స్టాల్స్ ఆకట్టుకున్నాయి. వ్యవసాయశాఖ శకటానికి ప్రథమ, హౌసింగ్ శకటానికి ద్వితీయ బహుమతి లభించగా వైద్యారోగ్య శాఖ, ఒంగోలు నగర పాలక సంస్థ, రవాణాశాఖ ఏర్పాటుచేసిన శకటాలకు తృతీయ బహుమతులు లభించాయి. వివిధ శాఖల్లోని 78 విభాగాల నుంచి 539మంది అధికారులు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో జేసీ శ్రీనివాసులు, ఎస్పీ మలికగర్గ్, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్సీ పోతుల సునీత తదితరులు పాల్గొన్నారు.



పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

మునిసిపల్ కమిషనర్ల బదిలీ

- ఇతర జిల్లాలకు ఒంగోలు, చీమకుర్తి, గిద్దలూరు కమిషనర్లు
- వారి స్థానాల్లో కొత్తవారు రాక
- త్వరలో ఎన్నికల నేపథ్యంలో స్థానచలనం
- ప్రభుత్వం ఉత్తర్వులు

ఒంగోలు (కార్పొరేషన్), జనవరి 26 : త్వరలో సాధారణ ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రభుత్వం 92మంది మునిసిపల్ కమిషనర్లను బదిలీ చేసింది. ఈమేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. మన జిల్లా నుంచి బదిలీ అయిన వారిలో ఒంగోలు కార్పొరేషన్‌తోపాటు, చీమకుర్తి, గిద్దలూరు మునిసిపల్ కమిషనర్లు ఉన్నారు. ఈ ఏడాది జూన్ 30లోపు ఒకేచోట మూడేళ్ల పదవీ కాలం పూర్తిచేసుకొనే అధికారులను బదిలీ చేస్తూ పురపాలక శాఖ చర్యలు చేపట్టింది. అందులోభాగంగా ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావును డీఎల్‌డీవో (పీఆర్ అండ్ ఆర్డీ)కి బదిలీ చేయడంతోపాటు డిప్యుటేషన్‌పై వైఎస్సార్ తాడిగడప మునిసిపల్ కమిషనర్‌గా నియమించారు. ఒంగోలుకు తెనాలి కమిషనర్‌గా పనిచేస్తున్న ఎం.జశ్వంత్‌రావును నియమించారు. అలాగే చీమకుర్తి నగరపంచాయతీ కమిషనర్ ఫజులుల్లాను ఆత్మకూరుకు బదిలీ చేశారు. అక్కడకు నుడా ఏవోగా విధులు నిర్వర్తిస్తున్న ఎన్.ఈశ్వర్‌రాజును నియమించారు. అలాగే ఇప్పటివరకు గిద్దలూరు కమిషనర్‌గా ఉన్న రామకృష్ణయ్యను వైఎస్సార్ జిల్లా ఎర్రగుంట్ల నగర పంచాయతీకి బదిలీ చేశారు. గిద్దలూరుకు నెల్లూరు జిల్లా నాయుడుపేట కమిషనరు వి.శ్రీనివాసరావును నియమించారు. వీరితోపాటు ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ సెక్రటరీ శ్రీలక్ష్మిని నెల్లూరు సెక్రటరీగా, ఇక్కడ ఏవోగా విధులు నిర్వరిస్తున్న ఎం.అంజయ్యను పుట్టపర్తి మునిసిపల్ కమిషనరుగా నియమించారు.

ఓటమి భయంతో మల్లగుల్లాలు

- గిద్దలూరు, మార్కాపురం ఎమ్మెల్యేలతో వైసీపీ అధిష్ఠానం మంతనాలు
- పరస్పరం మారాలని సూచన
- రాంబాబు తరఫున రంగంలోకి ఆయన కుమారుడు

వివరాలు లోపలి పేజీల్లో..

ఎస్సీ, ఎస్టీ సెల్ సీఐగా భూషణం

- 9 మంది ఎస్సైలు బదిలీ

ఒంగోలు (క్రైం), జనవరి 26 : ప్రస్తుతం రేంజ్ వీఆర్‌లో ఉన్న వి.భూషణంను ఎస్సీఎస్టీ సెల్ సీఐగా నియమిస్తూ ఎస్పీ మలికగర్గ్ ఉత్తర్వులు జారీచేశారు. అదేవిధంగా తొమ్మిది మంది ఎస్ఐలను లూప్‌లైన్ పోస్టులకు బదిలీ చేస్తూ ఆదేశాలిచ్చారు. ఎస్ఎన్‌పాడు ఎస్ఐ ఆంజనేయులు, పొదిలి ఎస్సై జి.వెంకటసైదులు, ఒంగోలు వన్‌టౌన్ ఎస్ఐ ఎల్.సంపత్ కుమార్‌లను వీఆర్‌కు పంపారు. అర్ధవీడు ఎస్ఐ వి.నాగేశ్వరరావును దిశ స్టేషన్‌కు బదిలీ చేశారు. దిశలో పనిచేస్తున్న రజియాసుల్తానా బేగంను డీసీఆర్‌బీకి పంపారు. చీమకుర్తిలో పనిచేస్తున్న జి.రామిరెడ్డి, ఎస్‌హెచ్ స్క్వాడ్‌లో ఉన్న ఎస్.కమలాకర్‌లను డీసీఆర్‌బీకి బదిలీ చేశారు. వీఆర్‌లో ఉన్న ఎస్.శారాకుమారి, సీసీఎస్‌లో ఉన్న జె.కృష్ణుడును పీసీఆర్‌కు స్థానచలనం కల్పించారు.

నా దారి నేను చూసుకుంటా..!

- బాలినేనికి తెగేసి చెప్పిన మాగుంట
- అరగంట సేపు ఇద్దరూ భేటీ
- మధ్యలో బూచేపల్లి కూడా హాజరు
- మళ్లీ సీఎం వద్దకు వెళ్లే ప్రయత్నంలో ఎమ్మెల్యే అభ్యర్థులు
- మాగుంట, కుమారుడు పోటీచేసే అవకాశం?



ఎంపీ మాగుంటతో భేటీ అనంతరం బయటకు వస్తున్న బాలినేని

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

'గడచిన 35 ఏళ్లుగా ప్రజాజీవితంలో ఉన్నాం. ప్రజలు మా కుటుంబాన్ని అమితంగా ఆదరిస్తున్నారు. ఇప్పుడు రాజకీయాలను వదలలేం కదా. నా దారి నేను చూసుకుంటా' అని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డికి తేల్చిచెప్పినట్లు తెలిసింది. శుక్రవారం ఒంగోలు వచ్చిన మాగుంటను ఆయన కార్యాలయంలో బాలినేని కలిశారు. వారిద్దరూ భేటీలో ఉండగానే దర్శి వైసీపీ అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి కూడా వచ్చి మాగుంటను కలిశారు. వీరి మధ్య త్వరలో జరగనున్న ఎన్నికల్లో పోటీచేసే అంశంపైనే మంతనాలు జరిగినట్లు సమాచారం.

ప్రస్తుతం వైసీపీ ఎంపీగా ఉన్న మాగుంటకు తిరిగి పార్టీ టికెట్ ఇచ్చే అవకాశం లేదని సీఎం జగన్ తేల్చి చెప్పారు. కొన్ని షరతులు విధించి వాటిని అమలుచేయకపోవడంతో ఎంపీని కలిసేందుకు కూడా సీఎం ససేమిరా అన్నారు. మాగుంటకు టికెట్ కోసం ఎమ్మెల్యే బాలినేని తీవ్ర ప్రయత్నాలు చేశారు. అయితే చివరికి ఒంగోలులో పేదల ఇంటి స్థలాల భూసేకరణకు ప్రభుత్వం నిధులు ఇచ్చి కొన్ని స్థానాల్లో ఆయన సూచించిన వారికి టికెట్లు ఇవ్వగానే బాలినేని ఒంగోలు నుంచి పోటీచేయటానికి సిద్ధపడిన విషయం విదితమే. మాగుంట స్థానే ఒంగోలు లోక్‌సభ నుంచి పోటీకి రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సూర్యనారాయణరెడ్డి పేరును కూడా పరిశీలనలోకి తీసుకున్నారు. ఈనేపథ్యంలో రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొనేందుకు మాగుంట శుక్రవారం ఒంగోలు వచ్చారు. కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం మాగుంటను ఆయన కార్యాలయంలో బాలినేని కలిశారు. మాగుంట టీడీపీలో చేరే అవకాశం ఉందని, ఆయనకు.. అవసరమైతే కుమారుడికి కూడా టీడీపీ నుంచి పోటీకి అవకాశం ఇవ్వవచ్చని ప్రచారం జరుగుతోంది. దీంతో మాగుంటను కలిసిన బాలినేని ఈ అంశాలపైనే ప్రధానంగా మాట్లాడినట్లు సమాచారం. మాగుంట టికెట్ కోసం తాను చేసిన ప్రయత్నాన్ని వివరించిన బాలినేని మీరు సర్దుబాటు ధోరణికి వస్తే వైసీపీ నుంచి పోటీకి అవకాశం ఉందని కూడా చెప్పినట్లు సమాచారం. అయితే మాగుంట ఆత్మగౌరవాన్ని ఫణంగా పెట్టలేం కదా అని వ్యాఖ్యానించినట్లు ప్రచారం జరుగుతోంది. అంతేగాక రాజకీయాలను వదలలేమని.. కాదు పొమ్మన్నా చూరు పట్టుకుని వేలాడలేమన్న తరహాలో మాట్లాడినట్లు కూడా చెప్తున్నారు. నా దారి నేను చూసుకుంటానని కూడా మాగుంట తేల్చిచెప్పినట్లు సమాచారం.

సీఎం దగ్గరకు తీసుకెళ్లేది ఎవరు?

కొంత సమయం తర్వాత దర్శి నుంచి పోటీచేయబోతున్న మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి కూడా వచ్చి వారిని కలిశారు. ఆయన కూడా 'మీరుండాలి అన్నా' అని మాగుంటను కోరగా 'నేను చెప్పదలచుకున్నదంతా చెప్పాను. అంతకన్నా ఎక్కువ మనం మాట్లాడుకోవడం అనవసరం' అని మాగుంట అన్నట్లు విశ్వసనీయ సమాచారం. తదనుగుణంగా ఒంగోలు లోక్‌సభ పరిధిలో ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీచేసే వారు మరోసారి సీఎంను కలిస్తే ఎలా ఉంటుందని కూడా మాగుంటతో సంబంధం లేకుండా బాలినేని, బూచేపల్లి అనుకున్నట్లు సమాచారం. దీంతో మరోసారి సీఎంను కలవాలంటే అందుకు ఎవరు నాయకత్వం వహించాలనే విషయంపై ఈ భేటీల అనంతరం నాయకుల మధ్య ఫోన్ చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. సీఎం జగన్ వైఖరి స్పష్టంగా ఉన్నందున అందుకు నాయకత్వం వహించేందుకు బాలినేని మినహా ఎవరూ సిద్ధపడటం లేదని కూడా తెలుస్తోంది.

కుమారుడి కోసం వ్యూహాత్మక అడుగులు

ఈసారి తన కుమారుడు రాఘవరెడ్డి పోటీలో ఉంటాడని గతంలోనే మాగుంట ప్రకటించి ఉన్నారు. వైసీపీ నుంచి కుమారుడికి అవకాశం ఇవ్వాలని ఆయన ఏడాదిన్నర క్రితమే సీఎం జగన్‌ను కోరారు. ప్రస్తుతం కూడా పార్టీ ఏదైనా కుమారుడిని రంగంలోకి తేవాలన్న ఆలోచనలోనే ఆయన దృఢంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల రాఘవరెడ్డి లోక్‌సభ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో వ్యక్తిగత పర్యటనలు సాగించారు. ఆ సందర్భంగా కొందరు నాయకులను ఆయన కలిశారు. ఆయా ప్రాంతాల్లో మాగుంట అనుచరులుగా ఉన్నవారు, ప్రత్యేకించి ప్రస్తుతం ఎమ్మెల్యే అభ్యర్థులుగా రంగంలోకి వచ్చిన వారికి కాస్తంత దూరంగా ఉన్న నాయకులు రాఘవరెడ్డిని కలిసివెళ్లడం విశేషం. అంతేగాక దర్శిలో తనను కలిసిన నాయకులతో రాఘవరెడ్డి తాను పోటీలో ఉండబోతున్న విషయాన్ని స్పష్ట చేశారు. అయితే పార్టీ ఏదనే విషయాన్ని తేల్చి చెప్పలేదు. ఇంకో వైపు టీడీపీ అవసరమైతే తండ్రీకొడుకులను ఒంగోలు, నెల్లూరు లోక్‌సభ స్థానాల నుంచి పోటీచేయాలని సూచించినట్లు కూడా సమాచారం. కుమారుడి భవిష్యత్తు దృష్ట్యా ఎక్కడ ఎలా పోటీ చేయాలన్న విషయంపై మాగుంట ఇంకా స్పష్టతకు రాలేదని తెలుస్తోంది. టీడీపీ నుంచి పోటీ చేయాల్సి వస్తే మాగుంట ఎంపీ స్థానానికి, ఆయన కుమారుడు అసెంబ్లీకి బరిలోకి దిగే అవకాశం కూడా లేకపోలేదంటున్నారు. ఆ పరిస్థితే వస్తే దర్శి నుంచి పోటీచేసేందుకు మాగుంట కుటుంబం మొగ్గుచూపొచ్చన్న భావన వ్యక్తమవుతోంది. ఎలాగైనా మాగుంటను రాబట్టుకోవాలన్న ఆలోచనలో ఉన్న టీడీపీ నాయకులు పార్లమెంటు, అసెంబ్లీ స్థానం రెండింటిలోనూ అవకాశం ఇచ్చే చాన్స్‌లేకపోలేదని పరిశీలకుల అంచనా. ప్రస్తుతం ఈ అంశం టీడీపీ శ్రేణులకన్నా వైసీపీ నాయకుల్లోనే చర్చనీయాంశమైంది.


టీడీపీ కార్యాలయంపై జెండాను ఆవిష్కరించిన దామచర్ల జనార్దన్


వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే బాలినేని, ఎంపీ మాగుంట జెండావందనం


జనసేన కార్యాలయంలో జెండావందనం చేస్తున్న నాయకులు


జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు

• జెండా వందనం చేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు

ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 26 : ఒంగోలులో శుక్రవారం గణతంత్ర దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. రాజకీయ పార్టీలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

వైసీపీ కార్యాలయంలో.. నగరంలోని వైసీపీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోతుల సునీత, మేయర్ గంగాడ సుజాత, ఒడా చైర్‌పర్సన్ సింగరాజు మీనాకుమారి, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి అదెన్న, మహిళా అధ్యక్షురాలు తమ్మినేని మాధవి, నాయకులు కఠారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన కార్యాలయంలో.. జన సేన పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ జాతీయజెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు చిట్టెం ప్రసాద్, మలగా రమేష్, చనపతి రాంబాబు, ముత్యాల కళ్యాణ్, రాయని రమేష్, బొందిల శ్రీదేవి, పల్ల ప్రమీల, పిల్లి రాజేష్, ఆర్‌కే.నాయుడు, ఆకుపాటి ఉష, గోవింద్ కోమలి, మహ్మద్‌యూనిస్, సుంకర కళ్యాణి, ఉంగరాల వాసు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంలో.. నగరంలోని బీజేపీ కార్యాలయంలో రిపబ్లిక్‌డే సందర్భంగా జాతీయ జెండాను జిల్లా అధ్యక్షుడు పీవీ.శివారెడ్డి ఎగురవేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వైసీ యోగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే దారా సాంబయ్య, రాయపాటి అజయ్, సీతారామయ్య సత్యవతి, కృష్ణవేణి, కాటా రాధాకృష్ణమూర్తి, కె.సుధాకర్, పి.మోజేష్, సంజీవకుమార్, పెట్లూరి ప్రసాదరావు, చల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో.. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జేసీ కె.శ్రీనివాసులు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఏవో చిరంజీవి, పలు సెక్షన్ల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో.. ఒంగోలు(కార్పొరేషన్): గణతంత్ర దినత్సోవం శుక్రవారం ఒంగోలులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ జాతీయ జెండా ఆవిష్కరించి వందనం చేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ కార్యాలయంలో..


మాట్లాడుతున్న ఎంపీ మాగుంట

నగరపాలక సంస్థ కార్యాలయంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, కమిషనరు ఎం.వెంకటేశ్వరరావు, ఎంఈ జానీబాషా, ఏసీపీ కె.వెంకటేశ్వర్లు, ఎస్ఎస్‌లు షేక్ బాబ్జి, ఎస్.పిచ్చయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

జేఎంబీ చర్చిలో.. జువెట్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చిలో ఏర్పాటు చేసిన రిపబ్లిక్ డే వేడుకల్లో సీనియర్ పాస్టర్ డి.జాన్‌అగస్టీన్ వాక్యోపదేశం చేసి జాతీయజెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాస్టర్ డి.ఆషేర్‌పాల్, స్టాండింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో.. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సూపరింటెండెంట్ డాక్టర్ భగవాన్‌నాయక్ జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఆర్ఎంవో హనుమంతరావు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ ఏడుకొండలు, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

అంబేడ్కర్‌భవన్ ప్రాంగణంలో.. మాజీ సైనికుల ఆధ్వర్యంలో అంబేడ్కర్‌భవన్ ప్రాంగణంలో గణతంత్రదినోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆర్మీడే కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో బ్రిగేడియర్ వి.వెంకటరెడ్డి, నెప్పల నాగేశ్వరరావు, జగన్‌రెడ్డి, ఆలపాటి వెంకటేశ్వర్లు, పాశం వెంకటరెడ్డి, గోరంట్లకోటేశ్వరరావు, పి.బ్రహ్మయ్య తాళ్లూరి వెంకటేశ్వర్లు, క్యాంటీన్ మేనేజర్ గుమ్మడి వెంకట్రావు పాల్గొన్నారు.

పలు సంస్థల్లో.. ఒంగోలు(విద్య): స్థానిక పీడీసీసీ బ్యాంకు ప్రధాన కార్యాలయంలో శుక్రవారం గణతంత్రం ఘనంగా నిర్వహించారు. బ్యాంకు చైర్మన్ ఎం.ప్రసాదరెడ్డి, సీఈవో ఈదా కోటిరెడ్డిలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్ కె.రాఘవయ్య పాల్గొన్నారు.

- రైజ్ కృష్ణసాయి గ్రూపు విద్యాసంస్థల్లో గణతంత్ర వేడుకల సందర్భంగా కోశాధికారి శిద్దా భరత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థినులు వేసిన జాతీయపతాక చిత్రం ఆకట్టుకుంది. కార్యక్రమంలో కరస్పాండెంట్ శిద్దా హనుమంతరావు, శిద్దా ప్రవల్లిక, ఇస్కాల చినరంగమన్నార్, భాస్కరరావు, కేవీ.సుబ్రహ్మణ్యం, జేవీ.రమేష్‌బాబు పాల్గొన్నారు.

- స్థానిక ఆంధ్రకేసరి యూనివర్శిటీలో వైస్‌చాన్స్‌లర్ అంజిరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజమోహన్, వైస్ ప్రిన్సిపాల్ నిర్మలామణి, దేవీవరప్రసాద్, హర్షప్రీతమ్‌దేవ్‌కుమార్, డీన్ డి.వెంకటేశ్వరరెడ్డి, కేవీఎస్.రాజు, జి.సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

- కేంద్రీయవిద్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్ సీహెచ్.ప్రసాద్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఫ్యాన్సీ డ్రస్ పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ బి.సూర్యప్రకాశరావు పాల్గొన్నారు.

- ఒంగోలులోని రెండు ఆర్జీయూకేటీ క్యాంపస్‌లలో శుక్రవారం గణతంత్ర దినోత్సవం కార్యక్రవలుఙ ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్ భాస్కర్‌పటేల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఓఎస్‌డీ.నారపరెడ్డి, అకడమిక్ డీన్ ఎం.రూపాస్‌కుమార్, మీరావళి, కె.సుగుణరావు, రాంప్రసాద్ పాల్గొన్నారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో..


జెండా వందనం చేస్తున్న గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు

ఒంగోలు(కల్చరల్): స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయ ఆవరణలో సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. కార్యక్రమంలో ఉప గ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి, కె.సంపూర్ణమ్మ, కె.కృష్ణవేణి, ఎం.శ్రీనివాసులు, వి శ్రాంత రీజనల్ జేడీ కరణం రాఘవరావు, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పి.పేరయ్య, పాఠకులు పాల్గొన్నారు.

పీడీఎఫ్ బ్యాంకులో..


జెండా ఎగురవేస్తున్న నల్లూరి వెంకటేశ్వర్లు

స్థానిక రాజాపా నగల్‌రోడ్డులోని ప్రకాశం డిస్ట్రిక్ పర్మినెంట్ ఫండ్ (పీడీఎఫ్) బ్యాంకు ఆవరణలో ప్రజా నాట్యమండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న) జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో బ్యాంకు చైర్మన్ పోతినేని వెంకటేశ్వర్లు, ఖాతాదారులు పాల్గొన్నారు.

సీవీఎన్ రీడింగ్ రూములో.. స్థానిక సీవీఎన్ రీడింగ్ రూము, క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు తాతా శ్రీనివాసులు, మొగిలిపువ్వు సత్యనారాయణలు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు కుర్రా ప్రసాద్‌బాబు, బూచి వనమాలి, ఉన్నవ శేషుబాబు, యేసుపోగు ఏసుదాసు, తిరుమలశెట్టి శ్రీరామమూర్తి, క్లబ్ మేనేజర్ భవనం శివారెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

ఆయుష్‌శాఖ ఆధ్వర్యంలో.. ఆయుష్ శాఖ ప్రాంతీయ ఉప సంచాలకుల కార్యాలయంలోను సీనియర్ వైద్యాధికారి భీమనాథ్, డాక్టర్ ఎం.భ్రమరాంబ, డాక్టర్ రాజ్‌కుమార్, కార్యాలయ పర్యవేక్షకులు జి.సుందర రావు, కె.కోటేశ్వరమ్మ, ఎం.సునీత, ఎం.ఉషారాణి, రమణమ్మ, బాజీ తదితరులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు.

ఎన్జీవో సంఘ భవనంలో.. స్థానిక ఎన్జీవో సంఘ భవనంలో ఏపీనాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బి.ఏడుకొండలు, మగ్దుం షరీఫ్, కిషోర్, ప్రసన్న, నాగరాజు, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా సెంట్రల్ స్కూలులో..


విద్యార్థుల వేషధారణలు

స్థానిక సాయిబాబా సెంట్రల్ స్కూలులో ప్రిన్సిపాల్ ఎం.మహేష్ విద్యార్థులతో గణతంత్ర దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అకడమిక్ డైరక్టర్ సాయినాథుని శృతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జనశిక్షణ సంస్థ కార్యాలయంలో.. జనశిక్షణ సంస్థ కార్యాలయంలో సంస్థ డైరెక్టర్ కె.శ్యాంసునీల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిబ్బంది, ఇన్‌స్ట్రక్టర్లు పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో.. ఒంగోలు(క్రైం): జిల్లా పోలీసు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మలికగర్గ్ జాతీయ జెండాను ఎగుర వేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్పీలు కె.నాగేశ్వరరావు, శ్రీధరరావు, ఏఆర్ అదనపు ఎస్పీ అశోక్‌బాబు, ఎస్పీ డీఎస్పీ బి.మరియదాసు, డీఎస్పీలు కె.నారాయణరెడ్డిస్వామి, డీసీఆర్‌బీ సీఐ బీమానాయక్ తదితరులు పాల్గొన్నారు.

- పోలీసు శిక్షణ కళాశాలలో రిపబ్లిక్ డే సందర్భంగా జాతీయ జెండాను ప్రిన్సిపాల్ ఏఆర్.దామోదర్ వేగుర వేశారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

- నగరంలోని జిల్లా జైలులో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని జైలు పర్యవేక్షణాధికారి వరుణారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కారగార సిబ్బంది వి.రమేష్, ఎస్.షాలీమ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

కిమ్స్ వైద్యశాలలో.. ఒంగోలు(రూరల్): నగరంలోని ప్రముఖ కిమ్స్ వైద్యశాల, నర్సింగ్ కళాశాల ఆవరణలో గణతంత్ర దినోత్సవం వైద్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ జాతీయజెండాను ఆవిష్కరించి వందనం చేశారు. కార్యక్రమంలో వైద్యులు అజయ్, ఎం.బాలాజీ, శ్రీహరిరెడ్డి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రజిని, చీఫ్ ఆపరేటింగ్ అధికారి కె.అంకి రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి.గిరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

మండలాల్లో..

ఒంగోలు(రూరల్): ఒంగోలు మండలంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నగరలోఠని ఎంపీడీవో కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎంపీడీవో అజిత ఆవిష్కరించారు. తహసీల్దార్ పి.మురళి తన కార్యాలయం వద్ద జాతీయ జెండాకు వందనం సమర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ పి.మల్లికార్జునరెడ్డి, సూపరింటెండెంట్ కె.శ్రీనివాసరెడ్డి, ఈవో ఆర్డీ వెంకటరమణమ్మ, డీటీ అజైకుమార్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే త్రోవగుంట హైస్కూలులో హెచ్ఎం బ్రహ్మయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులకు చాక్లెట్‌లను పంచిపెట్టారు.

మద్దిపాడులో..


దొడ్డవరంలో జాతీయగీతం ఆలపిస్తున్న విద్యార్థులు

మద్దిపాడు: మండలంలో గణతంత్ర దినోత్సవం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆశాజ్యోతి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ చంద్రశేఖరరావు, పీహెచ్‌సీలో డాక్టర్ ఆనంద్‌మోహన్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. తెల్లబాబు, దొడ్డవరం సచివాలయాల్లో సర్పంచ్ పూనూరి సుబ్బారావు, వెల్లంపల్లి సచివాలయంలో సర్పంచ్ అనిల్, సీతారాంపురంలో సర్పంచ్ మండవ శివానందరావు, ఏడుగుండ్లపాడులో సర్పంచ్ దాసరి శిల్పసౌందర్య, లింగంగుంటలో సర్పంచ్ కల్యాణి, నందిపాడులో సర్పంచ్ రుణ, పెదకొత్తపల్లిలో సర్పంచ్ శైలజ, గుండ్లాపల్లిలో సర్పంచ్ ఆంజనేయులు, మద్దిపాడులో సర్పంచ్ మద్దిరాల వెంకటేశ్వర్లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మద్దిపాడు పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శ్రీకాంత్ జాతీయ జెండాను ఎగురవేశారు.

చీమకుర్తిలో.. చీమకుర్తి: గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. చీమకర్తి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పిన్నిక మధుసూదనరావు, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో రాఘవేంద్ర, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఫజులుల్లాలు జాతీయజెండాలను ఎగురవేశారు.

సంతనూతలపాడులో..


పేర్నమిట్టలో ప్రశంసాపత్రం అందుకుంటున్న ఉద్యోగులు

సంతనూతలపాడు: మండలపరిధిలోని ప్రభుత్వ కార్యాలయాల్లోను, పాఠశాలల్లో శుక్రవారం గణతంత్ర దినోత్సవం అట్టహాసంగా నిర్వహించారు.

నాగులుప్పలపాడు మండలంలో.. నాగులుప్పలపాడు(ఒంగోలురూరల్): నాగులుప్పలపాడులోని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయజెండాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవో డి.జయమణి, తహసీల్దార్ సుకుమార్, ఎస్ఐ హరిబాబు జాతీయ జెండాలను ఎగురవేసి వందనం చేశారు. అలాగే విద్యాసంస్థల్లో జెండాలు ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటమి భయంతో

మల్లగుల్లాలు !

గిద్దలూరు, మార్కాపురం ఎమ్మెల్యేలతో మంతనాలు

పరస్పరం మారాలని వైసీపీ అధిష్ఠానం సూచన

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

ఓటమి భయంతో వైసీపీ అధిష్ఠానం అభ్యర్థుల ఎంపికపై నిలకడ లేని విధానాలతో మల్లగుల్లాలు పడుతోంది. తాను పోటీచేయనని ప్రకటించిన గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు, మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డిలతో శుక్రవారం సాయంత్రం మరోసారి మంతనాలు ప్రారంభించారు. వారిద్దరితో విడివిడిగా భేటీ అయిన అధిష్ఠానంలోని ముఖ్యనాయకులు కొందరు అన్నాను మార్కాపురంలో, నాగార్జునరెడ్డిని గిద్దలూరులో పోటీచేయమని సూచించినట్లు తెలిసింది. కాగా తన పరిస్థితిని ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి క్షుణ్ణంగా వివరించటంతో అర్థం చేసుకున్న నాయకులు సోమ, మంగళవారాల్లో సీఎం జగన్‌తో మాట్లాడి తుది నిర్ణయం తీసుకుందామని చెప్పినట్లు సమాచారం. ఎన్నికల్లో పోటీచేయనని ఎమ్మెల్యే రాంబాబు ప్రకటించిన తర్వాత గిద్దలూరు అభ్యర్థికోసం అనేకమందిని పరిశీలించారు. ఒకదశలో నాగార్జునరెడ్డిని అటు పంపాలని చూసినా ఆయన చెప్పిన వివరణతో సీఎం ఏకీభవించి ఆయనను మార్కాపురంలోనే పోటీకి సిద్ధం కావాలని సూచించారు. ఆ తర్వాత గిద్దలూరు నుంచి స్థానికుడైన రెడ్డికి అవకాశం ఇవ్వాలని కుస్తీపట్టారు. కంభానికి చెందిన లింగారెడ్డికి దాదాపుగా టికెట్ ఖరారైనట్లు చెప్పేశారు. అయితే అనుకోని విధంగా రాంబాబు తరపున ఆయన కుమారుడు రంగంలోకి వచ్చి మార్కాపురం నుంచి పోటీకి తాము సిద్ధమని అధిష్ఠానానికి సమాచారం పంపినట్లు తెలిసింది. ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని ద్వారా కూడా ఆయన సమాచారం పంపారు. గిద్దలూరులో వైసీపీకి వ్యతిరేక గాలి వీస్తుందన్న సంకేతం తాజా సర్వేలోను స్పష్టమైంది. ఎమ్మెల్యే రాంబాబు పోటీ చేయనని ప్రకటించి ఇప్పుడు మార్కాపురం వెళ్లేందుకు సిద్ధపడటంలోను ఆదే కారణమని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం వైసీపీ ముఖ్యనాయకులు సజ్జల, సీఎంఓ ముఖ్యకార్యదర్శి ధనుంజయరెడ్డి, విజయసాయిరెడ్డిలు ఇద్దరు ఎమ్మెల్యేలతో విడివిడిగా మాట్లాడారు. తొలుత రాంబాబుతో వారు మాట్లాడారు. అధిష్ఠానం తప్పదంటే మార్కాపురం నుంచి పోటీకి తాను సిద్ధమని ఆయన చెప్పినట్లు తెలిసింది. ఆ తర్వాత నాగార్జునరెడ్డితో మాట్లాడారు. మార్కాపురం నియోజకవర్గంలో మనకు స్పష్టమైన ఆధిక్యం ఉన్న విషయం ఐప్యాక్ సర్వేలో తేటతెల్లమైందని గుర్తుచేసి తనకు ఉన్న విజయావకాశాలను మరోసారి వివరించినట్లు తెలిసింది. ఇప్పుడు మళ్లీ బదిలీల ద్వారా ఇబ్బందిపెట్టవద్దని కోరారు. ఆ తర్వాత రాష్ట్ర నాయకులు సోమ, మంగళవారాల్లో వచ్చి జగన్‌ను కలవాలని మీరు చెప్పేది విన్న తర్వాత జగన్ తీసుకునే నిర్ణయమే ఫైనల్ అని చెప్పినట్లు తెలిసింది. ఈ తాజా పరిణామాలతో ఆ రెండు నియోజకవర్గాల్లోని వైసీపీ శ్రేణుల్లో మరింత గందరగోళ వాతావరణం నెలకొంది.

వైసీపీ పాలనలో బీసీలకు తీవ్ర అన్యాయం

నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీఎన్ ధ్వజం • మద్దిపాడు, ఉప్పుగుండూరులో జయహో బీసీ సదస్సులు


మద్దిపాడులో ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న బీఎన్, బాలాజీ, జయంత్‌బాబు


ఉప్పుగుండూరులో మాట్లాడుతున్న విజయ్‌కుమార్

మద్దిపాడు, జనవరి 26: రాష్ట్రంలో బీసీలకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తీవ్ర అన్యాయం చేశారని, రాష్ట్రంలో బీసీలను అణచివేయడమే లక్ష్యంగా అరాచక పాలన సాగుతోందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే బీఎన్.విజయకుమార్ ఆరోపించారు. శుక్రవారం మద్దిపాడులో జరిగిన జయహో బీసీ సదస్సుకు రాష్ట్ర బీసీ నాయకుడు అడకా స్వాములు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బీఎన్ మాట్లాడుతూ చేతి వృత్తులు చేసుకునే బీసీలకు సంక్షేమ పథకాలు అందజేయకుండా వైసీపీ ప్రభుత్వం తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందన్నారు. టీడీపీ హయంలో చంద్రబాబు ఆదరణ పథకంతో బీసీలకు పరికరాలను అందజేసిందని చెప్పారు. టీడీపీ బీసీలకు పెద్దపీట వేస్తుందన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీ మాట్లాడుతూ బీసీలు రాజకీయంగా ఎదిగిన పార్టీ టీడీపీ అని అన్నారు. అడకా స్వాములు మాట్లాడుతూ బీసీల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమన్నారు. మండల అధ్యక్షుడు మండవ జయంత్‌బాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం బీసీలకు మొండిచేయి చూపిస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మునపాటి రామకృష్ణ, రవి, బాలచందర్, అనిల్, శుద్దపల్లి సుబ్బారావు, రెబ్బవరపు ప్రభాకర్ పాల్గొన్నారు.

బీసీలకు టీడీపీతోనే న్యాయం

నాగులుప్పలపాడు(ఒంగోలురూరల్): బీసీలకు తెలుగుదేశంపార్టీతోనే అభివృద్ధి జరిగిందని నియోజకవర్గ ఇన్‌చార్జి బీఎన్.విజయకుమార్ పేర్కొన్నారు. ఉప్పుగుండూరు గ్రామంలో శుక్రవారం రాత్రి జయహో బీసీ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలలో రాజకీయ చైతన్యం టీడీపీతోనే వచ్చిందన్నారు. రాష్ట్రంలో బీసీలకు సముచిత స్థానం తిరిగి పొందటానికి టీడీపీ మరలా గెలిపించుకోవాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీ మాట్లాడుతూ చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేసుకుందామన్నారు. కార్యక్రమంలో అడపా స్వాములు, తేళ్ల మనోజ్‌కుమార్, కాకర్ల లక్ష్మీవరప్రసాదు, కనగాల శ్రీనివాసరావు, తెలగతోటి జాన్సన్, కె.సెల్వం, పాలపర్తి బాలకోటి, పిట్టు సురేష్, డాక్టర్ సురేష్, లంబు నాగేశ్వరరావు, మధుబాబు, మారెళ్ల శ్రీను, పోకూరి నాగేశ్వరరావు, తిరుమలశెట్టి శ్రీను, ఝాన్సీ. జనసేన నాయకులు పెంట్యాల కోటేశ్వరరావు, బాలిశెట్టి నాగేశ్వరరావు, పెంట్యాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

96 మద్యం బాటిళ్ల పట్టివేత

సింగరాయకొండ, జనవరి 26 : మండలంలోని పాకల పంచాయతీ పరిధి పల్లెపాలెంలో నిర్వహిస్తున్న రెండు బెల్ట్ షాపులపై ఎస్ఈబీ పోలీసులు దాడి చేశారు. 81 మద్యం క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఈబీ సీఐ నరహరి కథనం మేరకు.. గ్రామానికి చెందిన వాటుపల్లి అమేనియా, వల్లభుని రమేష్‌బాబు బెల్ట్ దుకాణాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందింది. దీంతో దాడి చేసి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకోవడంతోపాటు ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. సింగరాయకొండలోని కందుకూరు రోడ్డులో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న దేవూరి కొండలరావు ఇంట్లో దాడి చేసి 15 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో ఎస్సై దయాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులు, అధికారులకు కలెక్టర్ ఎట్ హోం

ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 26 : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టర్ బంగ్లాలో ప్రజాప్రతినిధులు, అధికారులకు కలెక్టర్ దినేష్‌కుమార్ ఎట్‌హోం ఇచ్చారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రజాప్రతినిధులు, అధికారులకు కలెక్టర్ స్వాగతం పలికారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎస్పీ మలికగర్గ్, జేసీ శ్రీనివాసులు, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్‌మీనా, ట్రైనీ కలెక్టర్ శౌర్యమన్‌పటేల్, డీఆర్వో శ్రీలత, పలు శాఖల అధికారులు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

అవీ..ఇవీ..

చీమకుర్తి కమిషనర్, ఎస్ఐలు బదిలీ

నూతన కమిషనర్‌గా ఈశ్వరరాజు • సీఐ పోస్టు కోసం ముగ్గురు పోటీ

చీమకుర్తి, జనవరి 26: త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో అధికారుల బదిలీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. చీమకుర్తి మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా నెల్లూరు జిల్లా ఆత్మకూరుకు బదిలీ కాగా, నెల్లూరు అర్బన్ డవలెప్‌మెంట్ అథారిటీలో పనిచేస్తున్న ఈశ్వరరాజును ఇక్కడకు బదిలీ చేశారు. ఇక చీమకుర్తి పోలీస్‌స్టేషన్ అప్‌గ్రేడ్ కావటంతో ఇప్పటివరకూ ఎస్‌హెచ్‌వోగా పనిచేస్తున్న ఎస్ఐ రామిరెడ్డిని డీసీఆర్‌బీకి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా చీమకుర్తి స్టేషన్ తొలి సీఐగా ఎవరు నియమితులవుతారనే విషయంపై ఉత్కంఠ నెలకొంది. జిల్లాలోనే హాట్‌స్టేషన్‌గా భావించే గెలాక్సీపురంగా పిలుచుకొనే చీమకుర్తి పోలీస్‌స్టేషన్‌కు సీఐగా రావటానికి ముగ్గురు సీఐలు తీవ్రంగా పోటీపడుతున్నారు. గుంటూరు జిల్లాలో పనిచేస్తున్న ఆంజనేయరెడ్డి, డీసీఆర్‌బీలో పనిచేస్తున్న దుర్గాప్రసాద్, జిల్లాలోనే పనిచేస్తున్న శివరామకృష్ణారెడ్డి తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఈ స్టేషన్ ఎస్ఐగా దర్శిలో పని చేస్తున్న కృష్ణయ్య నియామకం దాదాపు ఖాయమైనట్లు సమాచారం.

మృతులు ప్రేమజంటగా గుర్తింపు

ఒంగోలుక్రైం, జనవరి 26: ఒంగోలు-కరువది మధ్య ఈనెల 24వ తేదీ అర్ధరాత్రి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న యువతీయువకుడిని ప్రేమజంటగా రైల్వేపోలీసులు గుర్తించారు. వివరాల్లోకి వెళితే.. చినగంజాం మండలం సోపిరాలకు చెందిన తుమ్మలపెంట ఫణీంద్రసాయి, చీరాలకు చెందిన వేదాంతం కేశవ వెంకటహరిచందన ఒంగోలులోని ఓ డిగ్రీకళాశాలలో చదువుకున్నారు. అయితే వారు ఒకరినొకరు ప్రేమించుకున్నారు. వారి ప్రేమవ్యవహారం హరిచందన తల్లిదండ్రులకు తెలియడంతో గత నవంబరు నెలలో ఆమెకు వివాహం చేశారు. అయితే ఆమె భర్త పూజారి. అతని మీద ఇష్టం లేక ఈనెల 23న ఫణీంద్రసాయితో కలిసి ఒంగోలు వచ్చి కమ్మపాలెం నుంచి రైల్వేట్రాకుపై నడుచుకుంటూ వెళ్లి అర్ధరాత్రి వారిరువురు రైలుకిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డారు.

తహసీల్దార్‌కు ప్రశంసాపత్రం


కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న మధుసూదనరావు

చీమకుర్తి, జనవరి 26: చీమకుర్తి మండలంలోని పలువురు ప్రభుత్వ ఉద్యోగులకు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఉన్నతాధికారులు ఒంగోలులో ప్రశంశాపత్రాలను అందచేసి ఘనంగా సత్కరించారు. తహసీల్దార్‌గా గత కొన్నేళ్లుగా మండలంలో ఉత్తమ సేవలు అందిస్తున్న పిన్నిక మధుసూదనరావుకు కలెక్టర్ ప్రశంసాపత్రం అందజేసి ఘనంగా సత్కరించారు. అదేవిధంగా విద్యుత్‌శాఖ ఏఈ శ్రీనివాసరావు, పోలీస్‌శాఖ స్పెషల్ బ్రాంచ్‌లో పనిచేస్తున్న సురేష్, మెప్మాలో ఉద్యోగి ఆలూరి చిరంజీవిలకు ప్రశంసాపత్రాలు లభించాయి. వీరిని పలువురు అభినందించారు.

బీఎన్‌ను కలిసిన బెంగళూరు టీడీపీ ఫోరం


బీఎన్‌ను సత్కరించిన సభ్యులు

సంతనూతలపాడు, జనవరి 26: మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీఎన్.విజయ్‌కుమార్‌ను ఒంగోలులోని తన కార్యాలయంలో శుక్రవారం బెంగళూరు టీడీపీ ఫోరం టీం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి కష్టపడి పనిచేయాలని కోరారు. తొలుత బీఎన్‌ను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఫోరం సభ్యులు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలు కోరుకునే చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయడం కావడం కోసం సైనికుల్లా పనిచేస్తామని తెలిపారు.

ముగిసిన షటిల్ పోటీలు

నాగులుప్పలపాడు(ఒంగోలురూరల్), జనవరి26: ఉప్పుగుండూరులో ఈనెల 24 నుంచి జరుగుతున్న జిల్లాస్థాయి షటిల్ పోటీలు శుక్రవారంతో ముగిశాయి. ఈ పోటీలలో ప్రథమ విజేతలకు లోకేశ్ టీమ్ ఒంగోలు వారికి రూ.4116, ద్వితీయ విజేత షటిల్ ఫ్రెండ్స్ ఉప్పుగుండూరు టీమ్‌కు రూ.3116, మూడో విజేత కిరణ్ టీమ్ వేటపాలెం వారికి రూ.2116, నాల్గో విజేత షటిల్ ఫ్రెండ్స్ ఉప్పుగుండూరు టీమ్‌కు రూ.1516, ఐదో విజేత సూర్యటీమ్ చీరాల రూ.1116 నగదు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ ప్రతినిధి కొణిజేటి వెంకటసురేష్‌బాబు, ఎంపీటీసీ మున్నంగి వెంకట్రావు, ఒమ్మెవరం సర్పంచ్ పాలపర్తి బాలకోటి పాల్గొన్నారు.

డీపీఆర్వోగా రమేష్ బాధ్యతల స్వీకరణ


కలెక్టర్‌కు బొకే అందజేస్తున్న రమేష్

ఒంగోలు(రూరల్), జనవరి 26: డీపీఆర్వోగా ఎ.రమేష్ శుక్రవారం స్థానిక ప్రకాశంభవనంలోని తన కార్యాలయలో బాధ్యత స్వీకరించారు. ఆయన నెల్లూరు నుంచి ప్రమోషన్‌పై ఇక్కడకు వచ్చారు. అనంతరం కలెక్టర్ దినేష్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో డీఐపీఆర్వో కె.గ్రేస్‌లెనోరా, డివిజనల్ పీఆర్వో దుర్గాప్రసాదరావు పాల్గొన్నారు.

ఉద్యోగులకు డీపీవో అభినందనలు

ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 26: ఉత్తమ సేవలు అందించి కలెక్టర్ దినేష్‌కుమార్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్న ఉద్యోగులు, సిబ్బందిని జిల్లా పంచాయతీ అధికారి జీవీ.నారాయణరెడ్డి అభినందించారు. శుక్రవారం గణతంత్రదినోత్సవం పురస్కరించుకుని ఒంగోలులోని పోలీస్‌పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రశంసాపత్రాలను అందుకున్న పంచాయతీ కార్యాలయ పరిపాలన అధికారి ఎస్.శివప్రసాద్, సంతనూతలపాడు ఈవోఆర్డీ గడగొట్టు రామకృష్ణతో పాటు పలువురు ఉద్యోగులను అభినందించారు. ఇదే స్ఫూర్తితో ప్రజలకు సేవలు అందించి మంచి గుర్తింపు పొందాలని నారాయణరెడ్డి ఆకాంక్షించారు.

అల్లూరికి ఘన నివాళులు

ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 26: ఒంగోలు నగరం గుంటూరు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి శుక్రవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన జాతీయజెండాను వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, నిర్వాహకుడు రావూరి బుజ్జి పాల్గొన్నారు.

స్వామి హ్యాట్రిక్ విజయం ఖాయం : సత్య


మాట్లాడుతున్న దామచర్ల సత్య

కొండపి, జనవరి 26 : కొండపిలో మూడోసారి స్వామి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలుపొందడం ఖామయని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్యన్నారాయణ (సత్య) అన్నారు. స్థానిక పొదిలి రోడ్డులోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో శుక్రవారం జరిగిన పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జిలుగా వచ్చిన వారిలో ఒక్కరికి కూడా ఏమి మాట్లాడతారో తెలియదన్నారు. ఓటరు లిస్టులను జాగ్రత్తగా గమనించాలని సూచించారు. సమావేశంలో నాయకులు అడకా స్వాములు, గొర్రెపాటి రామయ్యచౌదరి, మండల అధ్యక్షుడు బొడ్డపాటి యల్లమంద నాయుడు, బెల్లం రామకృష్ణ, బత్తుల నారాయణస్వామి, చాగంరెడ్డి నరసారెడ్డి, కొర్రపాటి వసంతరాయుడు, బూదవాటి సోమయ్య, దేవూరి రత్తమ్మ, పెట్లూరు సర్పంచ్ ఆరెతోటి ఝాన్సీరాణి, మార్టూరి వెంకటేశ్వరరావు, ఈతముక్కల బ్రహ్మయ్య, షేక్ ఖాజాషా తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ విజయానికి కృషి చేయాలి

మర్రిపూడి : శాసనసభ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య సూచించారు. శుక్రవారం స్థానిక సుబ్రమణ్యం కాంప్లెక్స్‌లో జరిగిన పార్టీ మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమి విజయబావుటా ఎగురవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం గుండ్లసముద్రంలో మాజీ ఎంపీటీసీ చలగాలి శ్రీనివాసులును పరామర్శించారు. కార్యక్రమంలో యర్రమోతు శ్రీనివాసులు, మండల అధ్యక్షుడు చేరెడ్డి నర్సారెడ్డి, రేగులు వీరనారాయణ, తుళ్లూరి నరసింహారావు, సారెడ్డి యోగిరెడ్డి, గుండపునేని వెంకటేశ్వర్లు, గొంటు హనుమారెడ్డి, వై.వెంకటరెడ్డి, కె.మోహన్‌రావు, ఈదుమూడి గురుబ్రహ్మం, బూదాల దాసు, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

పర్చూరు వైసీపీలో హైడ్రామా

ఆమంచి పలాయనం ● భరత్‌ను పిలిచి మాట్లాడిన జగన్

నాలుగు పేర్లపై సర్వే ప్రారంభం

మీరు సహకరిస్తే ఆమంచే వస్తాడంటూ అసమ్మతి నేతలతో మంతనాలు

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

పర్చూరు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి వ్యవహారంలో హైడ్రామా ఆరంభమైంది. సీఎం జగన్ ఏరికోరి తెచ్చుకున్న ఆమంచి కృష్ణమోహన్ అకస్మాత్తుగా తాను పర్చూరు నుంచి పోటీచేయనని చేతులెత్తేయటంతో సమస్య మొదటికొచ్చింది. దీంతో ప్రత్యామ్నాయ చర్యలపై అధిష్ఠానం దృష్టిసారించింది. తదనుగుణంగా అక్కడ హైడ్రామా కొనసాగుతుండటం విశేషం. తాను పర్చూరులో పోటీచేయను.. చీరాలలో పోటీచేస్తానని అనుచరులకు ఆమంచి వెల్లడించగా అనంతరం ఆయనతో అధిష్ఠానం నాయకులు మాట్లాడిన దాఖలాలు లేవు. ఇదే సమయంలో సీఎంఓ నుంచి వచ్చిన పిలుపుతో గతంలో వైసీపీ ఇన్‌చార్జిగా పనిచేసిన గొట్టిపాటి భరత్ గురువారం తాడేపల్లిలో సీఎం జగన్‌ను కలిశారు. పర్చూరులో పోటీచేసేందుకు సిద్ధమేనా అంటూ జగన్ ప్రశ్నించగా తనదైన శైలిలో భరత్ సమాధానం చెప్పినట్లు తెలిసింది. అన్నిరకాల పరిస్థితులపై అధ్యయనం చేసి మూడు నాలుగు రోజుల్లో తన నిర్ణయాన్ని తెలియజేస్తానని భరత్ చెప్పినట్లు తెలిసింది. ఇదేసమయంలో గురువారం సాయంత్రం నియోజకవర్గంలోని ముఖ్యమైన నాయకులకు ఐప్యాక్ ప్రతినిధులు ఫోన్లు చేసి అభిప్రాయాలు తెలుసుకోవటం ప్రారంభించారు. పార్టీ అభ్యర్థిగా భరత్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రామనాథంబాబు, దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్, ఒంగోలులో రవిప్రియ మాల్ అధినేత రవిశంకర్‌లలో మీరు ఎవరిని సిఫార్సు చేస్తారని అడగటం విశేషం. దీంతో నియోజకవర్గానికి కొత్త ఇన్‌చార్జి రాబోతున్నాడంటూ వైసీపీ శ్రేణుల్లో ప్రచారం ప్రారంభమైంది. అదే సమయంలో మరోవైపు ఐప్యాక్‌లోని ముఖ్య ప్రతినిధి ఒకరు నియోజకవర్గంలో ఆమంచిని వ్యతిరేకిస్తున్న నాయకులతో ఫోన్‌లో మాట్లాడారు. మీకు పార్టీ అండగా ఉంటుంది, ఇప్పటికి ఎదురైన సమస్యలను పరిష్కరించుకోండి.. భవిష్యత్తులో సమస్యలు రాకుండా చూస్తారని చెబుతూ ఆమంచిని రంగంలోకి తెస్తే మీరు మద్దతిస్తారా? అని అడుగుతున్నట్లు సమాచారం. దీనిపై అసమ్మతి నాయకులు స్పష్టంగానే ఆయనకు సహకరించలేమని చెప్పినట్లు తెలుస్తోంది. అటు ఆమంచి తాను పర్చూరులో పోటీచేయనని అనుచరులకు చెప్పటం, ఇటు భరత్‌ను పిలిచి జగన్ మాట్లాడటం, మరోవైపు నాలుగు పేర్లపై సర్వే ప్రారంభించటం మధ్యలో ఆమంచి వ్యతిరేక వర్గీయులతో మంతనాలు కూడా మొదలవటంతో పర్చూరు వైసీపీ శ్రేణుల్లో అయోమయ స్థితి నెలకొంది. దీంతో అధిష్ఠానం డ్రామాకు తెరలేపిందన్న భావన వ్యక్తమవుతోంది. కాగా అందిన సమాచారం మేరకు చిలకలూరిపేట ప్రాంతానికి చెందిన కమ్మ సామాజికవర్గంలోని ఒక వ్యాపారి కూడా పర్చూరు వైపు దృష్టిసారించి కొందరు నాయకులకు టచ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది.

చంద్రబాబుతోనే ఐటీ అభివృద్ధి

● టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల



సమావేశంలో మాట్లాడుతున్న దామచర్ల జనార్దన్

ఒంగోలు (కార్పొరేషన్), జనవరి 26: ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు హయాంలోనే ఉమ్మడి రాష్ట్రంలో ఐటీ అభివృద్ధి చెందిందని, వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోయిందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. శుక్రవారం ఒంగోలులోని పార్టీ కార్యాలయంలో ఇతర ప్రధాన నగరాలలో ఉద్యోగాలు చేస్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు టీడీపీ గెలుపు కోసం పనిచేయాలని, మరోసారి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబును గెలిపించుకోవాలన్నారు.

డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తాం : నాగసత్యలత

తెలుగుదేశం అధికారంలోకి రాగానే నగరంలోని డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి, మురుగు సమస్యకు పరిష్కారం చూపుతామని దామచర్ల జనార్దన్ సతీమణి నాగసత్యలత పేర్కొన్నారు. నారీ కోసం నాగసత్యలత కార్యక్రమం శుక్రవారం నగరంలోని 16వ డివిజన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలతో మాట్లాడుతూ జనార్దన్ ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలోనే నియోజకవర్గం అభివృద్ధి చెందిందన్నారు. అలాగే రాబోయే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని, నిలిచిపోయిన టిడ్కో ఇళ్లను అర్హులైన వారందరకీ అందజేస్తామని ఆమె హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెలుగు మహిళలు పాల్గొన్నారు.

ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే లక్ష్యం

● సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల పిలుపు



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 26 : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలోని బీజేపీ ఓడించడం ద్వారా మాత్రమే రాజ్యాంగాన్ని కాపాడుకోగలని పలువురు వక్తలు పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వానికి వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఒంగోలులో బైక్, ట్రాక్టర్ ర్యాలీని నిర్వహించారు. జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుజ్జుల ఈశ్వరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దడాల సుబ్బారావులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ బీజేపీ తొమ్మిదేళ్ల పాలనలో రాజ్యాంగానికి పెనుముప్పు వాటిల్లిందన్నారు. మోదీ, అమీత్‌షాలు దేశ ప్రజల కోసం కాకుండా కేవలం కొద్దిమంది కార్పొరేట్ శక్తుల కోసం పనిచేస్తున్నారని ఆరోపించారు. రైతులకు గిట్టుబాటు ధరలు లేక ఆత్మహత్యలు చేసుకుంటుండగా యువత ఉద్యోగాలు లేక రోడ్డున పడ్డారని ఆరోపించారు. దడాల సుబ్బారావు మాట్లాడుతూ మతోన్మాద బీజేపీని గద్దెదించడమే లక్ష్యంగా గణతంత్ర దినోత్సవం రోజున దేశ వ్యాప్తంగా 640 జిల్లా కేంద్రాల్లో నిరసన ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరోమారు బీజేపీ అధికారంలోకి వస్తే దేశం అధోగతి పాలవుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్.నారాయణ, రైతు సంఘాల నాయకులు ఎస్.లలితకుమారి, కంకణాల రమాదేవి, కె.అరుణ, జాలా అంజయ్య, వడ్డే హనుమారెడ్డి, కె.వీరారెడ్డి, పమిడి వెంకట్రావు, పెండ్యాల హనుమంతరావు, ఆర్.వెంకట్రావు, ఎస్‌కే.మాబు, కంకణాల ఆంజనేయులు, కొత్తకోట వెంకటేశ్వర్లు, పీవీఆర్.చౌదరి, ఎస్‌డీ.సర్దార్, కాలం సుబ్బారావు, చుంచు శేషయ్య, చావలి సుధాకర్, ఆర్.మోహన్, రఘురాం పాల్గొన్నారు. ముందుగా స్థానిక మినీస్టేడియం నుంచి అద్దంకి బస్టాండు వరకు ర్యాలీని నిర్వహించారు.



స్వాతంత్ర్యసమరయోధుల వారసులను సత్కరిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్



పిల్లలకు పామును చూపిస్తున్న ఫారెస్టు అధికారులు



నవరత్నాల ముగ్గును పరిశీలిస్తున్న ఎంపీ మాగుంట, అధికారులు

ఘనంగా గణతంత్ర దినోత్సవం

గౌరవవందనం స్వీకరించిన కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ మలికగర్గ్

ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 26 : ఒంగోలులోని పోలీస్‌పెరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. ముందుగా కలెక్టర్ దినేష్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవవందనాన్ని స్వీకరించారు. ఈ వేడుకల్లో ఎస్పీ మలికగర్గ్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. డ్రీమ్స్ ఉన్నత పాఠశాల విద్యార్థుల వందేమాతరం అంటూ ప్రదర్శన ఇవ్వగా, గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గిరిజన నృత్యంను ప్రదర్శించారు. ఆపెక్స్ హైస్కూలు విద్యార్థులు జనజాగృతి నవభారత్ ప్రదర్శన ఇవ్వగా, బండ్లమిట్ట హైస్కూలు విద్యార్థినులు జయహోభారత్ అంటూ ప్రదర్శన ఇచ్చారు. సూర్యవిద్యానికేతన్ విద్యార్థులు దేశభక్తి గీతాన్ని ప్రదర్శించారు. గిరిజన వెల్ఫేర్ ఆధ్వర్యంలో లంబాడి నృత్యం చేయగా పతాంజలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో యోగాకోలాటం విశేషంగా ఆకట్టుకుంది. సాంస్కృతిక విభాగంలో మొదటి బహుమతిని డ్రీమ్స్ స్కూలుకు లభించగా ట్రైబల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గిరిజన ప్రదర్శన, లంబాడి నృత్య ప్రదర్శనకు ద్వితీయ, తృతీయ బహుమతి లభించాయి.

ఆకట్టుకున్న శకటాలు : కాగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఏర్పాటు చేసిన శకటాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. మెప్మా ఆధ్వర్యంలో మహిళాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న పథకాలను వివరిస్తూ మహిళలతో ప్రదర్శన నిర్వహించారు. వ్యవసాయ, ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో వ్యవసాయంలో వచ్చిన నూతన సాంకేతిక పరిజ్ఞానంతో శకటం ఏర్పాటు చేయగా, గృహనిర్మాణశాఖ, రవాణా శాఖ రోడ్డు ప్రమాదాల నివారణను వివరిస్తూ శకటాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, విద్యాఅండ్ సర్వశిక్ష, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఓటర్ల జాగృతిపై ఏర్పాటు చేసిన శకటం విశేషంగా ఆకట్టుకున్నాయి. వ్యవసాయశాఖ శకటానికి ప్రథమ, హౌసింగ్ శకటానికి ద్వితీయ బహుమతి లభించగా వైద్య ఆరోగ్యశాఖ, నగర పాలక సంస్థ, రవాణాశాఖ శకటాలకు తృతీయ బహుమతులు లభించాయి



నృత్యప్రదర్శనలు ఇస్తున్న విద్యార్థినులు, భరతమాత వేషధారణలో విద్యార్థిని

స్టాల్స్ ఏర్పాటు

వేడుకల్లో ఆయా శాఖల ఆధ్వర్యంలో పలు స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఆయా శాఖల సంక్షేమ పథకాలను వివరిస్తూ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను కలెక్టర్ దినేష్‌కుమార్, ఎంపీ మాగుంట, ఎస్పీ మలికగర్గ్, ఎమ్మెల్సీ పోతుల సునీతతో పాటు పలు శాఖల అధికారులు సందర్శించారు. పాఠశాల విద్యకు ప్రథమ, ఫారెస్టుశాఖకు ద్వితీయ, డ్వామా స్టాల్స్‌కు తృతీయ బహుమతి లభించింది.

స్వాతంత్ర్యసమరయోధుల వారసులకు సత్కారం

స్వాతంత్ర్య సమర యోధుల వారసులను కలెక్టర్ దినేష్‌కుమార్, జిల్లా ప్రధాన న్యాయాధికారి భారతి, ఎస్పీ మలికగర్గ్ సత్కరించారు. స్వాతంత్రసమరయోధుల వారసులు కరవది చంద్రశేఖర్, శేషగిరిరావు, పర్వతం వెంకటేశ్వర్లు, రామప్రసాద్‌లు సత్కారం అందుకున్నారు.



ప్రశంసాపత్రం అందుకుంటున్న రాహుల్‌మీనా | ఆర్.శ్రీలత | పి.జాన్‌ఇర్విన్ | వి.విశ్వేశ్వరరావు | బి.నారదముని | కె.మాధురి | బి.జాలిరెడ్డి | ఇ.పేరయ్య | ఆర్.సుశీల | జి.శ్రీనివాసులు

539 మందికి ప్రశంసాపత్రాలు

● అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి ప్రదానం చేసిన కలెక్టర్



జి.రాజరాజేశ్వరి | ఎన్.లక్ష్మానాయక్ | వి.రమణ | వి.శ్రీనివాసరావు | ఎస్.జగదీష్ | కె.వేణుగోపాల్ | పున్నారావు

ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 26 : గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి కలెక్టర్ దినేష్‌కుమార్ ప్రశంసాపత్రాలను అందజేశారు. స్థానిక పోలీస్‌పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన ఈ వేడుకల్లో ఎస్పీ మలికగర్గ్, జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, సంబంధిత జిల్లా శాఖల అధికారులతో కలిసి ఈ ప్రశంసాపత్రాలను అందజేశారు. 78శాఖలకు చెందిన 539మంది ప్రశంసాపత్రాలను అందుకున్నారు.

జిల్లా అధికారుల విభాగంలో.. రాహుల్ మీనా(మార్కాపురం సబ్‌కలెక్టర్), ఆర్.శ్రీలత(డిఆర్వో), పి.జాన్‌ఇర్విన్(కనిగిరి ఆర్డీవో), వి.విశ్వేశ్వరరావు(ఒంగోలు ఆర్డీవో), బి.నారదముని(ఎస్‌డీసీ విజిలెన్స్), కె.మాధురి (ఐసీడీఎస్ పీడీ), బి.జాలిరెడ్డి(జడ్పీ సీఈవో), ఇ.పేరయ్య(హౌసింగ్ పీడీ), ఆర్.సుశీల(డీటీసీ), జి.శ్రీనివాసులు(డీఎఫ్‌వో), పీవీ.రమణ(ఏపీఎంఐపీ పీడీ), బి.జగన్నాథరావు (ఫైన్స్ డీడీ), డీఎస్‌ఎస్.కిషోర్‌బాబు(సర్వే ఏడీ), జి.రాజరాజేశ్వరి(డీఎస్‌డీవో), పి.వరుణ్‌రెడ్డి(జిల్లా జైలు సూపరింటెండెంట్), ఎన్.లక్ష్మానాయక్ (సాంఘికసంక్షేమశాఖ డీడీ), ఎ.జ్ఞానశ్రీ(జిల్లా మలేరియా నివారణాధికారి), కళ్యాణి(ఒంగోలు మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్), డీవీఎస్.నారాయణరావు (ఎంసీ,కనిగిరి), కె.హిమబిందు(ఒడా ప్లానింగ్ ఆఫీసర్)ప్రశంసా పత్రాలను అందుకున్నారు. అలాగే పోలీస్‌శాఖ విభాగంలో.. 60మంది ప్రశంసాపత్రాలు అందుకోగా వారిలో వి.శ్రీనివాసరావు(ట్రాఫిక్ డీఎస్పీ) ఎస్.జగదీష్(టూటౌన్ సీఐ), కె. వేణుగోపాల్(ఎస్ఐ, ఒంగోలు ట్రాఫిక్), పున్నారావు(ఎస్ఐ, ఒంగోలు తాలూకా), వి.మహేష్(ఎస్ఐ, గిద్దలూరు) ఉన్నారు.

ఊరువాడా రిపబ్లిక్‌డే వేడుకలు

టంగుటూరు, జనవరి 26 : గణతంత్ర వేడుకలు మండలంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఊరువాడా మువ్వన్నెల పతాకం రెపరెపలాడింది. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సంజీవరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రత్నజ్యోతి జెండాను ఆవిష్కరించగా ఎంపీపీ పి.కోటేశ్వరమ్మ, కార్యాలయ సిబ్బంది హాజరయ్యారు. మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఎంఈవో చెంచుపున్నయ్య, పీహెచ్‌సీలో మండల వైద్యాధికారి ప్రసాద్‌బాబు జెండాను ఎగురవేశారు. పొగాకు బోర్డు కార్యాలయంలో వేలం కేంద్రం సూపరింటెండెంట్ అట్లూరి శ్రీనివాసరావు జెండాను ఆవిష్కరించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి నర్రా జగదీష్, ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో డాక్టర్ ప్రియాంక జాతీయ జెండాను ఆవిష్కరించగా సర్పంచ్ మద్దిరాల మమత, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ బెల్లం జయంత్‌బాబు, తెలుగురైతు నేత బెజవాడ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. పోతుల చెంచయ్య మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ బి.నారాయణ, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు తులసీప్రభ, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ఖాదర్‌బాషా జెండాను ఎగురవేశారు.



టంగుటూరులో జెండా వందనం చేస్తున్న పంచాయతీ కార్యదర్శి జగదీష్, నాయకులు

విద్యార్థులకు బహుమతులు

రిపబ్లిక్ డే సందర్భంగా స్థానిక పోతుల చెంచయ్య మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నగదు బహుమతులు పంపిణీ చేశారు. బీసీడి వెంకటనరసయ్య, తులశమ్మల జ్ఞాపకార్థం వారి కుమార్తె పోతుల ప్రేమకుమారి పాఠశాలలో ఇటీవల నిర్వహించిన ప్రీఫైనల్ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.20వేలు అందించారు. ప్రిన్సిపాల్ బి.నారాయణ, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు చిడిపోతు వెంకటేశ్వర్లు, ఉన్నం వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

కొండపిలో..

కొండపి : గణతంత్ర దినోత్సవాన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో డీటీ సుజాత, మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో ఎం.వి.రమణమూర్తి, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ పాండురంగారావు, ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ ఇ.స్వామిదాస్ జెండాలను ఆవిష్కరించారు.

మర్రిపూడిలో..

మర్రిపూడి: గణతంత్ర దినోత్సవాన్ని మండలంలో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ హరిబాబు, ఇన్‌చార్జి ఎంపీడీవో సాంబశివరావు, జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రెబ్బా వెంకటేశ్వర్లు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తారకనాథ్, ఎస్ఐ శివబసవరాజు, ఏవో వెంకటేష్‌లు వారి కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఎగురు వేశారు.

నాలుగో రోజుకు చేరిన సెర్ప్ ఉద్యోగుల సమ్మె

● బాలినేనిని కలిసిన జేఏసీ నాయకులు

ఒంగోలు నగరం, జనవరి 26: వైఎస్సార్‌కేపీ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులు చేస్తున్న సమ్మె శుక్రవారానికి నాలుగో రోజుకు చేరింది. ఆందోళనలో భాగంగా ఉద్యోగులు స్థానిక కలెక్టరేట్ ఎదుట ధర్నాను కొనసాగించారు. ప్రభుత్వం వెంటనే తమ డిమాండ్లను సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని జేఏసీ నాయకులు గోపీనాథ్, నారాయణ డిమాండ్ చేశారు. కాగా కేవీపీఎస్ నాయకులు రఘురామ్ వారికి మద్దతు తెలిపి మాట్లాడుతూ స్వయానా ఇచ్చిన హామీని నెరవేర్చమని అడగటం కూడా ఈ ప్రభుత్వానికి నేరంగా కనిపిస్తుందని ఆరోపించారు. అంగన్‌వాడీలు ధైర్యంగా ఉద్యమం చేసి విజయం సాధించారన్నారు. అనంతరం సెర్ప్ ఉద్యోగుల జేఏసి నాయకులు కలెక్టరేట్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. రాత్రి ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డిని కలిసి తమ సమస్యలను విన్నవించారు. సెర్ప్ ఉద్యోగులను రెగ్యులర్ చేసే అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి తమ కోరికల్ని నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు నరేంద్ర, డేవిడ్, నరేంద్ర, నారాయణ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నా..రూ.39కోట్లు మంజూరు ఎప్పుడన్నా..?

హామీ ఇచ్చి ఏడాదిన్నర అవుతున్నా అమలుకు నోచుకోని వైనం

జనరల్‌ఫండ్‌తో కార్యాలయ నిర్మాణ పనులు

అభివృద్ధికి ఆమడదూరంలో గెలాక్సీపురం

చీమకుర్తి, జనవరి 26 చీమకుర్తి పట్టణానికి సీఎం జగన్‌మోహనరెడ్డి ఏడాదిన్నర క్రితం విచ్చేశారు. అప్పుడు జరిగిన బహిరంగసభలో చీమకుర్తి మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనుల నిర్వహణకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే టీజేఆర్.సుధాకరబాబు మున్సిపల్ పాలకవర్గంతో కలిసి సీఎంకు వినతిపత్రం అందజేశారు. పలు పనుల నిర్వహణకు రూ.39కోట్లు మంజూరు చేయాలని కోరారు. దానికి సీఎం సభాముఖంగా మంజూరుకు హామీ ఇచ్చి ఇచ్చినా ఇంతవరకు పైసా కూడా మంజూరు చేయలేదు. గెలాక్సీపురంగా ప్రసిద్ధిగాంచిన చీమకుర్తి అభివృద్ధికి ఆమడదూరంలో ఉంది. గత నాలుగున్నరేళ్ళ వైసీపీ ప్రభుత్వ హయాంలో చెప్పుకోదగ్గ అభివృద్ధి పని ఒక్కటంటే ఒక్కటి కూడా లేకపోవటం గమనార్హం. టీడీపీ హయాంలో మంజూరైన రూ.68కోట్ల తాగునీటి పథకాన్ని కూడా మూలన వేశారు. వేయటం రివర్స్ టెండరింగ్‌తో



అర్థంతరంగా నిలిచిపోయిన ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణం

కొన్నేళ్లు కాలయాపన, తదుపరి కాంట్రాక్టర్‌కు డబ్బులు మంజూరు చేయకపోవటంతో ఆదిలోనే నిలిపి వేసి పలాయనం చిత్తగించాడు. దీంతో రామతీర్థం ప్రాజెక్ట్ చెంతనే ఉన్నా పట్టణవాసులు తాగునీటి సమస్యతో సతమతమవ్వాల్సి వస్తుంది. ఇక ఏళ్లతరబడి అపరిష్కృతంగా ఉన్న డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. శివారుకాలనీలు సూర్యానగర్, నెహ్రూనగర్, శిద్దా నగర్, యానాదికాలని తదితర ప్రాంతాలు మౌలికవసతుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి.

కార్యాలయ నిర్మాణ పనులకు జనరల్‌ఫండ్..

మున్సిపల్ కార్యాలయానికి పక్కనే నూతన కార్యాలయ నిర్మాణ పనులను చేపట్టారు. దీనికి ప్రభుత్వం నుంచి తొలి విడతలో కనీసం కోటిన్నర అయినా మంజూరు అవుతాయని పాలకవర్గం ఆశించింది. కేవలం రూ.50లక్షలు మాత్రమే మంజూరు కావటంతో కొంతకాలం పనులు ఆగాయి. తదుపరి అత్యవసర పనులు నిర్వహణ,ఉద్యోగుల జీతభత్యాలకు వినియోగించాల్సిన జనరల్‌ఫండ్ నిధులను మున్సిపల్ కార్యాలయ నిర్మాణానికి మళ్లించటం జరిగింది. పట్టణంలో అత్యవసరంగా చేపట్టాల్సిన పనులను పట్టించుకోకుండా దాదాపు కోటిన్నర నిధులను కార్యాలయ నిర్మాణానికి వినియోగించి నిర్మాణపనులను పూర్తి చేశారు. దీంతో జనరల్‌ఫండ్ ఖాళీ అయింది. రూ.39 కోట్లు సీఎం మంజూరు చేస్తారని, వాటితో మెయిన్‌రోడ్ విస్తరణ పనులను చేపట్టాలని ఉద్దేశ్యంతో ఆక్రమణలను కూడా తొలగించారు. మిని స్టేడియం, సీసీరోడ్, డ్రైనేజి నిర్మాణ పనులను చేపడతామని, పట్టణాన్ని సుందరాంగంగా తీర్చిదిద్దుతామని ప్రగల్భాలు పలికిన నాయకులు ఇపుడు కిక్కురుమనటం లేదు. త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ రానున్న సమయంలో ఇక రూ.39కోట్లు మంజూరు హుళక్కేనా అన్న సందేహం ఇపుడు సర్వత్రా నెలకొంది. రాబోయే ఎన్నికల్లో పట్టణవాసుల దగ్గరకెళ్లి ఓట్లడిగేది ఎలా అనే భావం ఎక్కువమంది కౌన్సిలర్లలో ఉంది.

27మంది ఎంపీడీవోలు బదిలీల

ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 26 : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో జిల్లాలో పనిచేస్తున్న మండల పరిషత్ అభివృద్ధి అధికారులు(ఎంపీడీవో) భారీగా బదిలీ అయ్యారు. జిల్లాలో ప్రస్తుతం పనిచేస్తున్న 27 మంది ఎంపీడీవోలు బదిలీలు కాగా వారిలో 18 మంది గుంటూరుకు, నెల్లూరుకు ఎనిమిది మంది, కృష్ణా జిల్లాకు ఒక ఎంపీడీవోను బదిలీ చేశారు. కాగా ప్రకాశం జిల్లాకు గుంటూరు నుంచి 23 మంది, అలాగే నెల్లూరు జిల్లా నుంచి ఆరుగురు ఎంపీడీవోలను బదిలీలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.


ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎరిక్షన్‌బాబు

అండగా ఉంటా.. ఆదరించండి

- డ్రైవర్స్ అసోసియేషన్ ఆత్మీయ సభలో ఎరిక్షన్‌బాబు

పెద్ద దోర్నాల, జనవరి 26: ప్రజల ఆశీర్వాదంతో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాబోతోందని, అందరికీ అందుబాటులో అండగా ఉంటానని, తనను ఆదరించాలని టీడీపీ ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. స్థానిక డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులతో శుక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవర్లు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సభలో ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ మాటల చెప్పి మభ్యపెట్టే ప్రభుత్వం, నాయకులు త్వరలోనే ఇంటికి పోతున్నారని, కొద్ది రోజుల్లోనే టీడీపీ అధికారంలోకి వస్తుందని, డ్రైవర్లను అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. ప్రమాద బీమా, సంక్షేమ పథకాలతో పాటు ఇంటి స్థలాలు ఇచ్చి పక్కా గృహాలు మంజూరు చేసే బాధ్యత తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఏర్వ మల్లికార్జునరెడ్డి, నాయకులు షేక్ మాబు, దొడ్డా శేషాద్రి, ఈదర మల్లయ్య దేసు నాగేంద్రబాబు, చంటి, షేక్ బాష, చల్లా వెంకటేశ్వర్లు, కె. శ్రీనివాసులు, ఎలకపాటి చెంచయ్య, షేక్ ఇస్మాయిల్, సీనియర్ నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి, రఫీ, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.


అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలుపుతున్న రైతు సంఘం నాయకులు

రైతుసంఘం నాయకుల నిరసన

ఎర్రగొండపాలెం, జనవరి 26 : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం ఎర్రగొండపాలెంలో అంబేడ్కర్ విగ్రహం ఎదుట ఏపీ రైతుసంఘం నాయకులు, ఏఐటీయూసీ నాయకులు నిరసన తెలిపారు. ఢిల్లీలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. బీజేపీ ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నల్లచట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి డి. శ్రీనివాసులు, రైతుసంఘం గౌరవాధ్యక్షులు టీసీహెచ్ చెన్నయ్య, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు బి. రామయ్య, ఎం. సాంబశివరావు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కేవీ కృష్ణగౌడ్, రైతు సంఘం సభ్యులు పాల్గొని నిరసన తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న కోఆర్డినేటర్

ప్రతి ఇంటికీ 'బాబు' గ్యారెంటీ పత్రాలు

కొమరోలు, జనవరి 26: మండలంలోని ప్రతి ఇంటికీ బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ పత్రాలను చేర్చాల్సిన బాధ్యత క్లస్టర్ ఇన్‌చార్జిలు, బూత్ కన్వీనర్లపై ఉందని జిల్లా రైతు సంఘం కార్యదర్శి వీవీ రాఘవరెడ్డి అన్నారు. మాజీ ఎంపీటీసీ ముత్తుముల సంజీవరెడ్డి నివాస గృహంలో శుక్రవారం మండల స్థాయి టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలు, బూత్ కన్వీనర్లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామాల్లో నియమించిన కుటుంబ సాధికార సర్వే కమిటీ సభ్యులు కష్టపడి పనిచేయాలన్నారు. అన్నీ గృహాలకు బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ బాండ్లను చేర్చి టీడీపీ ప్రవేశపెట్టిన ఆరు ప్రధాన పథకాలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్ళాలి అనేదానిపై సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు బిజ్జాల తిరుమలరెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షులు పులకుర్తి వెంకటేశ్వర్లు, మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ నబీ, నాయకులు కృష్ణమోహన్‌రెడ్డి, బాలిరెడ్డి, వేణమ్మ, గంగయ్య, నాగేశ్వరరెడ్డి, డి. శ్రీనివాసరెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


విగ్రహాలను ఆవిష్కరిస్తున్న వాసవీ సభ్యులు

మహాత్ముల విగ్రహాలు ఆవిష్కరణ

కొమరోలు, జనవరి 26 : మహాత్ముల జ్ఞాపకాలను రేపటి తరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందని తాటిచర్ల మాజీ సర్పంచ్ బాదం వేణుగోపాల్ అన్నారు. మండలంలోని తాటిచర్ల మోటులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలను వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈసందర్భంగా మాజీ సర్పంచ్ బాదం వేణుగోపాల్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహనీయుల జ్ఞాపకాలను భావితరాలకు తెలియచేసేందుకు ప్రతి భారతీయులు ప్రయత్నించాలన్నారు. గిద్దలూరు వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో వాసవీ క్లబ్ గవర్నర్ గర్రె పుల్లయ్య సహకారంతో నూతన విగ్రహాలను ఏర్పాటుచేశామని వాసవీక్లబ్, పంచాయతీ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వాసవీక్లబ్ నాయకులు మంచికంటి వెంకట రమేష్, గర్రె పుల్లయ్య, భవనాసి రామాంజనేయులును ఘనంగా పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు.

ముగిసిన షటిల్ పోటీలు

త్రిపురాంతకం, జనవరి 26: త్రిపురాంతకంలోని బీటీఆర్ చౌదరి ఇండోర్ షటిల్ కోర్టులో రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా ప్రారంభమైన ప్రకాశం, పల్నాడు జిల్లాల స్థాయి షటిల్ పోటీలు శుక్రవారం ముగిశాయి. ఆసక్తికరంగా సాగిన ఈపోటీలలోచిలకలూరిపేటకు చెందిన నవీన్, సైదా ప్రథమ స్థానం, వినుకొండకు చెందిన కరిముల్లా, మనోజ్ ద్వితీయ స్థానం సాధించారు. వినుకొండకు చెందిన అజయ్, లోకేష్ మూడో స్థానం, త్రిపురాంతకంకు చెందిన కోటినాగులు, పవన్ నాలుగో స్థానాన్ని కైవసం చేసుకున్నారు. అనంతరం విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఇండోర్ షటిల్ కోర్టు సభ్యులు, పోటీల నిర్వాహకులు, రాజుపాలెం యూత్ పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి సహకరిస్తాం

రాచర్ల, జనవరి 26 : జెపుల్లలచెరువు ఉన్నత పాఠశాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని కెనరా బ్యాంక్ మేనేజర్ ముత్యాల కృష్ణకిశోర్ అన్నారు. జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు జెపుల్లలచెరువు గ్రామస్థుడు జి.ప్రభాకర్‌తోపాటు, కెనరాబ్యాంక్ మేనేజర్ కృష్ణకిశోర్‌లు కలిసి రూ.1.50 లక్షల విలువ చేసే వస్తువులను శుక్రవారం అందజేశారు. కంప్యూటర్, టేబుల్, ప్రింటర్, కుర్చీలు, కూలింగ్ ఫ్రిడ్జ్, సౌండ్‌సిస్టమ్ అందజేశారు. సర్పంచ్ షేక్ ఖాశింబీ, షేక్ మౌలాలి తాగునీటి బోరును వేయించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం భాస్కర్‌రెడ్డి, కమిటీ చైర్మన్ పుట్టా బాలకృష్ణ, దేవరాయలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటమి భయంతో మల్లగుల్లాలు

- గిద్దలూరు, మార్కాపురం ఎమ్మెల్యేలతో మంతనాలు
- పరస్పరం మారాలని సూచన

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

ఓటమి భయంతో వైసీపీ అధిష్ఠానం అభ్యర్థుల ఎంపికపై నిలకడ లేని విధానాలతో మల్లగుల్లాలు పడుతోంది. తాను పోటీచేయనని ప్రకటించిన గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు, మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డిలతో శుక్రవారం సాయంత్రం మరోసారి మంతనాలు ప్రారంభించారు. వారిద్దరితో విడివిడిగా భేటీ అయిన అధిష్ఠానంలోని ముఖ్యనాయకులు కొందరు అన్నాను మార్కాపురంలో, నాగార్జునరెడ్డిని గిద్దలూరులో పోటీచేయమని సూచించినట్లు తెలిసింది. కాగా తన పరిస్థితిని ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి క్షుణ్ణంగా వివరించటంతో అర్థం చేసుకున్న నాయకులు సోమ, మంగళవారాల్లో సీఎం జగన్‌తో మాట్లాడి తుది నిర్ణయం తీసుకుందామని చెప్పినట్లు సమాచారం. ఎన్నికల్లో పోటీచేయనని ఎమ్మెల్యే రాంబాబు ప్రకటించిన తర్వాత గిద్దలూరు అభ్యర్థికోసం అనేకమందిని పరిశీలించారు. ఒకదశలో నాగార్జునరెడ్డిని అటు పంపాలని చూసినా ఆయన చెప్పిన వివరణతో సీఎం ఏకీభవించి ఆయనను మార్కాపురంలోనే పోటీకి సిద్ధం కావాలని సూచించారు. ఆ తర్వాత గిద్దలూరు నుంచి స్థానికుడైన రెడ్డికి అవకాశం ఇవ్వాలని కుస్తీపట్టారు. కంభానికి చెందిన లింగారెడ్డికి దాదాపుగా టికెట్ ఖరారైనట్లు చెప్పేశారు. అయితే అనుకోని విధంగా రాంబాబు తరపున ఆయన కుమారుడు రంగంలోకి వచ్చి మార్కాపురం నుంచి పోటీకి తాము సిద్ధమని అధిష్ఠానానికి సమాచారం పంపినట్లు తెలిసింది.

ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని ద్వారా కూడా ఆయన సమాచారం పంపారు. గిద్దలూరులో వైసీపీకి వ్యతిరేక గాలి వీస్తుందన్న సంకేతం తాజా సర్వేలోను స్పష్టమైంది. ఎమ్మెల్యే రాంబాబు పోటీ చేయనని ప్రకటించి ఇప్పుడు మార్కాపురం వెళ్లేందుకు సిద్ధపడటంలోను అదే కారణమని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం వైసీపీ ముఖ్యనాయకులు సజ్జల, సీఎంఓ ముఖ్యకార్యదర్శి ధనుంజయరెడ్డి, విజయసాయిరెడ్డిలు ఇద్దరు ఎమ్మెల్యేలతో విడివిడిగా మాట్లాడారు. తొలుత రాంబాబుతో వారు మాట్లాడారు. అధిష్ఠానం తప్పదంటే మార్కాపురం నుంచి పోటీకి తాను సిద్ధమని ఆయన చెప్పినట్లు తెలిసింది. ఆ తర్వాత నాగార్జునరెడ్డితో మాట్లాడారు.

మార్కాపురం నియోజకవర్గంలో మనకు స్పష్టమైన ఆధిక్యం ఉన్న విషయం ఐప్యాక్ సర్వేలో తేటతెల్లమైందని గుర్తుచేసి తనకు ఉన్న విజయావకాశాలను మరోసారి వివరించినట్లు తెలిసింది. ఇప్పుడు మళ్లీ బదిలీల ద్వారా ఇబ్బంది పెట్టవద్దని కోరారు. ఆ తర్వాత రాష్ట్ర నాయకులు సోమ, మంగళవారాల్లో వచ్చి జగన్‌ను కలవాలని మీరు చెప్పేది విన్న తర్వాత జగన్ తీసుకునే నిర్ణయమే ఫైనల్ అని చెప్పినట్లు తెలిసింది. ఈ తాజా పరిణామాలతో ఆ రెండు నియోజకవర్గాల్లోని వైసీపీ శ్రేణుల్లో మరింత గందరగోళ వాతావరణం నెలకొంది.

టీడీపీ గెలుపునకు సంఘటితంగా కృషి చేయాలి

టీడీపీ మార్కాపురం ఇన్‌చార్జి కందుల నారాయణరెడ్డి


బూత్‌కమిటీ ఇన్‌చార్జులతో మాట్లాడుతున్న టీడీపీ మార్కాపురం ఇన్‌చార్జి నారాయణరెడ్డి

పొదిలి, జనవరి 26 : టీడీపీ గెలుపునకు నాయకులు, కార్యకర్తలు సంఘటితంగా పనిచేయాలని టీడీపీ ఇన్‌చార్జి, మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని అక్కచెరువు, గురుగుబాడు గ్రామాల్లోని యూనిట్, బూత్‌కమిటీ ఇన్‌చార్జులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఇంటింటికి తిరుగుతూ వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను, దౌర్జన్యాలను ప్రజలకు వివరించాలన్నారు. టీడీపీ ప్రవేశపెట్టబోయే మినీమేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. అనంతరం భవిష్యత్‌లో యువతకు గ్యారెంటీ ఉండాలంటే టీడీపీ గెలుపు అవసరమన్నారు. ప్రస్తుతం రాష్ట్రం ఉన్న పరిస్థితుల్లో టీడీపీ విజయంతో పాటు చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. యువత ఆలోచించి ఓటు వేయకపోతే రాష్ట్రం అధోగతిపాలౌతుందన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను తుచ తప్పకుండా పాటిస్తూ, వాటిని విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషితో ముందుకు సాగాలన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తేనే మహిళలకు గౌరవం, యువతకు భవిష్యత్ ఉంటుందనే విషయాన్ని గుర్తించాలన్నారు. అన్నదాతలను ఆదుకునేందుకు చంద్రబాబునాయుడు వ్యవసాయదారులకు నేరుగా ఏటా వారిఖాతాల్లో 20వేల రూపాయలు నగదు జమ చేయనున్నట్లు చెప్పారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబు ప్రవేశపెట్టబోయే సంక్షేమ పథకాలు ప్రజలకు తెలిసేలా ప్రచారం చేసేందుకు ఈ రెండు నెలలు అలుపెరుగని కృషి చేయాలన్నారు. చంద్రబాబునాయుడిని గెలిపించుకుంటే వెలుగొండ ప్రాజెక్ట్‌తోపాటు, మార్కాపురం జిల్లాను కూడా సాధించుకోవచ్చన్నారు. జిల్లా వస్తే అనేక రకాల ప్రయోజనాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు, యూనిట్ సభ్యులు, బూత్‌కమిటీ ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు


సమరయోధుల వేషధారణలో చిన్నారులు


జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న జిల్లా న్యాయాధికారి సుభవాణి

మార్కాపురం వన్‌టౌన్, జనవరి 26: గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కోర్టులో 6వ అదనపు జిల్లా జడ్జి ఎం.సుభవాణి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో న్యాయాధికారులు దేవేంద్రరెడ్డి, బాలాజీ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ చౌదరి, సిబ్బంది పాల్గొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, బాలుర ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వైస్ చైర్మన్‌లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ, శ్రీశైలం ట్రస్టు బోర్డు సభ్యురాలు డాక్టర్ కనకదుర్గ, కమిషనర్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ రాహుల్ మీనా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జార్జ్, కిట్స్, ఏ1 గ్లోబల్, ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలల్లో, ఎన్ఎస్ఎ అగ్రికల్చర్ కళాశాలల్లో గణతంత్ర దినోత్సవం నిర్వహించారు.


ఉయ్యాలవాడ నరసింహారెడ్డి తిరిగిన కొండపై జాతీయ పతాకం ఆవిష్కరిస్తున్న ప్రజలు

బోడపాడు లో అలరించిన ప్రభుత్వ పాఠశాల చిన్నారులు

మార్కాపురం రూరల్ : మండలంలోని బోడపాడు ఎంపీపీ పాఠశాలలో శుక్రవారం జరిగిన గణతంత్ర వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలతో చిన్నారులు అలరించారు. స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో ప్రసంగాలు చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.

గిద్దలూరులో

గిద్దలూరు : గిద్దలూరు మండలంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో, కార్యాలయాల్లో, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను నిర్వహించారు. రేనాటి సూర్యుడైన తొలి స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి తిరిగిన కొండపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి బ్రిటీష్ పాలకులను ఆయన ఎదుర్కొన్న విధానాల గురించి పలువురు వివరించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా గురూజీ నారాయణరెడ్డి, సంఘ సేవకులు, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ నరసింహులు, రిటైర్డ్ హెచ్‌ఎం బాలకృష్ణారెడ్డి, బీజేపీ కోకన్వీనర్ రాముడు, తదితరులు పాల్గొన్నారు. స్ప్రింగ్‌బోర్డు పాఠశాలలో కరస్పాండెంట్ డాక్టర్ జె.వి.నారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, కృష్ణవేణి పాఠశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి పతాకాన్ని ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా వైస్ చైర్మన్లు ఆర్‌డీ రామకృష్ణ, కె.దీపిక, కమిషనర్ రామకృష్ణయ్య కౌన్సిలర్లు పాల్గొన్నారు.


ఎర్రగొండపాలెం తహసీల్దారు కార్యాలయం ఎదుట జాతీయ జెండాకు వందనం చేస్తున్న తహసీల్దారు

పొదిలిలో

పొదిలి : మండలంలో పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో శుక్రవారం గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలపరిషత్ కార్యాలయంలో శ్రీకృష్ణ, తహసీల్దార్ కార్యాలయంలో అశోక్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో డానియేల్, పోలీస్ స్టేషన్‌లో సీఐ రాఘవేంద్ర, ఎంఈవో శ్రీనివాసరెడ్డి, సబ్‌రిజిస్ట్రార్ సీహెచ్ నాగవరప్రసాదరావ్, జూనియర్ కాలేజీలో ప్రధానోపాధ్యాయురాలు తారావాణి, బాలికల ఉన్నతపాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కుమార్, అదే విధంగా ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

కొమరోలులో

కొమరోలు : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను తహసీల్దార్ రమాదేవి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కామూరి అమూల్య, పోలీసు స్టేషన్‌లో ఎస్సై సుబ్బరాజు, మాజీసైనికుల కార్యాలయంలో ఆ సంఘం అధ్యక్షులు అంబవరపు రామకృష్ణారెడ్డి, కొమరోలు, రాజుపాలెం వైద్యశాలల్లో వైద్యాధికారులు చైతన్యదీపక్, రజియాబాను, ఆయా సచివాలయాల్లో సర్పంచులు, కార్యాదర్శులు, పాఠశాలల్లో ఆయా ప్రధానోపాధ్యాయులు జెండాను ఆవిష్కరించారు. స్థానిక ఎస్‌బీఎస్‌ఆర్‌ఎం ఎయిడెడ్ పాఠశాలలో కరస్పాండెంట్ బందుగుల నారాయణరెడ్డి జెండాను ఆవిష్కరించారు.


కంభం బోర్డు స్కూలులో జాతీయజెండా ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

కంభంలో..

కంభం : కంభం, అర్ధవీడు మండలాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, సేవాసంస్థల్లో శుక్రవారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయాల్లో తహసీల్దార్లు ప్రసాద్, నరసింహులు, ఎంపీడీవో కార్యాలయాల్లో ఎంపీడీవోలు ప్రసాద్, మస్తాన్‌వలి, పోలీసుస్టేషన్లలో ఎస్సైలు పులి రాజేష్, నాగమల్లేశ్వరరావు, లయన్స్‌క్లబ్‌లో మహబూబ్ బేగ్, వాసవి పాఠశాలలో గోళ్ళ రత్నం జెండాలు ఎగురవేశారు.

రాచర్లలో..

రాచర్ల : మండలంలో శుక్రవారం గణతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో కార్యాలయం, సచివాలయాలలో ఎంపీపీ షేక్ ఖాశింబీ, వ్యవసాయశాఖ కార్యాలయంలో వ్యవసాయ శాఖాధికారి షేక్ మహబూబ్‌బాషా, పోలీసుస్టేషన్‌లో ఏఎస్సై ఆదిశేషయ్య, స్పందన ఉన్నత పాఠశాలలో డైరెక్టర్ పేర్ల సుధీర్‌కుమార్‌రెడ్డి, సచివాలయాల్లో సర్పంచ్‌లు జెండాలను ఆవిష్కరించారు. జెపుల్లలచెరువు హైస్కూలులో పాఠశాల చైర్మన్ పుట్టా బాలకృష్ణ జెండాను ఆవిష్కరించారు.

తర్లుపాడులో..

తర్లుపాడు : మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎస్.నరసింహులు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆబీద్ అహ్మద్ జాతీయ జెండాను ఎగురవేశారు. వ్యవసాయాధికారి కార్యాలయంలో ఏవో వెంటేశ్వర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి హరీష్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వేముల సుధాకర్, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు టి.సుధాకర్, నెహ్రూ యూత్ కేంద్రంలో అధ్యక్షులు బి.పుల్లయ్య, పలు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జెండాను ఎగరవేశారు. పలు పాఠశాలలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, జడ్పీటీసీ వెన్నా ఇందిర, పలువురు సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

ఎర్రగొండపాలెంలో

ఎర్రగొండపాలెం : ఎర్రగొండపాలెంలో శుక్రవారం గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు రవీంద్రారెడ్డి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో వై. నాగేశ్వరప్రసాదు ఆవిష్కరించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద ఎంఈవో పి. అంజనేయులు ఆవిష్కరించారు.అన్ని పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. స్థానిక ప్రధాన సెంటరులో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి ఆర్యవైశ్యనాయకులు పూలమాలలువేసి ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు.

త్రిపురాంతకంలో..

త్రిపురాంతకం : మండలంలోని అన్ని గ్రామాలలో గణతంత్ర వేడుకలను ప్రభుత్వ కార్యాలయాల వద్ద, పాఠశాలల వద్ద శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దారు కిరణ్, మండల విద్యావనరుల కేంద్రం వద్ద ఎంఈవో, త్రిపురాంతకం పోలీసు స్టేషన్ వద్ద ఎస్సై బి.సుదర్శన్, ఎన్నెస్పీ కార్యాలయం వద్ద ఏఈఈ, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో నీరజ, అన్ని కార్యాలయాల వద్ద, పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు జెండాలను ఎగురవేశారు.

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈవోపీఆర్డీ మురళీమోహన్, ఏపీవో సుజాత, ఆలయ ఈవో చెన్నకేశవరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ పాండురంగయ్య టైపిస్టు దివ్యవాణిలు ఒంగోలులో జరిగిన కార్యక్రమంలో కలెక్టరు దినేష్‌కుమార్, ఎస్పీ మల్లికగర్గ్ నుంచి ఉత్తమ సేవాపురస్కారాలను అందుకున్నారు.

పెద్దదోర్నాలలో..

పెద్ద దోర్నాల: మండలంలో గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు వేణుగోపాలరావు, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో నాసర్‌రెడ్డి, ఎంఈవో కార్యాలయం వద్ద ఎంఈవో మస్తాన్‌నాయక్, పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి మోహన్‌రావు, పోలీసుస్టేషన్ వద్ద ఎస్సై అంకమరావు, అటవీ శాఖ కార్యాలయం వద్ద రేంజి అధికారి విశ్వేశ్వరరావు,వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో జవహర్ లాల్ నాయక్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ విజయబాబు జాతీయ పతాకాలు ఎగుర వేసి జెండా వందనం చేశారు.

టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం


ఇంటింటి ప్రచారంలో కందుల నారాయణమ్మ, వసంతలక్ష్మి

మార్కాపురం వన్‌టౌన్, జనవరి 26: రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వంతోనే అన్ని రంగాలలో అభివృద్ధి సాధ్యమని మాజీ కౌన్సిలర్ కందుల నారాయణమ్మ అన్నారు. స్థానిక 31వ వార్డులో బాబుష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ పోల్ మేనేజ్‌మెంట్ క్లస్టర్ ఇన్‌చార్జి రామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న వైసీపీని వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలన్నారు. ఇంటింటికీ తిరుగుతు టీడీపీ చేపట్టబోయే పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కందుల వసంతలక్ష్మి, షేక్ మౌలాలి, కె.శ్రీనివాసులు, గులాబ్ ఖాన్, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత


విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న యూటీఎఫ్ జిల్లా సహాధ్యక్షుడు అబ్దుల్‌హై

పొదిలి, జనవరి 26 : ఉప్పలపాడు జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుతున్న 30 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను యూటీఎఫ్ జిల్లా సహాధ్యక్షుడు అబ్దుల్‌హై, హెచ్‌ఎం వై వెంకట్రావ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు స్టడీమెటీరియల్ ఉపయోగించుకొని మంచిగా చదవాలని ఆకాంక్షించారు. దాతలకు విద్యార్థులు, పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బాలవెంకటేశ్వర్లు, జిల్లా ఆడిట్‌కమిటీ సభ్యులు బుజ్జిబాబు, మండల ప్రధానకార్యదర్శి పాలడుగు వెంకటేశ్వర్లు, యూటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అసాంఘిక కలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు


మాట్లాడుతున్న ట్రైనీ డీఎస్పీ శహబాజ్

మార్కాపురం రూరల్ జనవరి 26: అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రైనీ డీఎస్పీ శహబాజ్ అహ్మద్ అన్నారు. మండలంలోని రాయవరం గ్రామంలో శుక్రవారం గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అక్రమ మద్యం అమ్మకాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారి సమాచారం పోలీసులకు తెలియజేయాలన్నారు. గ్రామంలో ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు సమన్వయంతో ఉండాలన్నారు. ఈ సమావేశంలో రూరల్ ఎస్సై వెంకటేశ్వర నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

నగర పంచాయతీ కమిషనర్‌గా శ్రీనివాసరావు

గిద్దలూరు టౌన్, జనవరి 26 : గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్‌గా శ్రీనివాసరావును నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేస్తున్న వై.రామకృష్ణయ్య కడప జిల్లా యర్రగుంట్లకు బదిలీ అయ్యారు. శ్రీనివాసరావు నాయుడుపేట నుంచి గిద్దలూరు నగర పంచాయతీకి కమిషనర్‌గా నియమితులయ్యారు.

పాతపింఛన్ సాధనసభను జయప్రదం చేయండి

పొదిలి, జనవరి 26 : యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 28వతేదీన రాజమండ్రిలో జరిగే పాతపింఛన్ సాధనసభను జయప్రదం చేయాలని సీపీఎస్ జిల్లా కన్వీనర్, పొదిలి డివిజన్ కార్యదర్శి బాలవెంకటేశ్వర్లు కోరారు. జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాలు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు.

కుక్కల దాడిలో యువకునికి గాయాలు

మార్కాపురం వన్‌టౌన్, జనవరి 26: మార్కాపురంలో కుక్కలు హల్ చల్ చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఇప్పటికే అనేక మంది కుక్కలబారిన పడి గాయాలపాలయ్యారు. స్థానిక డ్రైవర్స్ కాలనీలో నివాసముంటున్న మోటర్ మెకానిక్ సయ్యద్ ఇర్ఫాన్ శుక్రవారం కుక్కల దాడిలో గాయపడ్డాడు. మార్కాపురం పట్టణంలోని గొర్లగడ్డలో మెకానిక్ షాప్ నిర్వహించే ఇర్ఫాన్ ఇంటికి వెళుతుండగా అకస్మాత్తుగా కోడి అడ్డు రావటంతో కింద పడ్డాడు. ఈ నేపథ్యంలో అక్కడే ఉన్న 4 కుక్కలు ఇర్ఫాన్‌పై దాడి చేసి గాయపర్చాయి. స్థానికులు అతనిని రక్షించి కుక్కలను తరిమివేశారు. మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా కుక్కలను పట్టి ప్రజల ప్రాణాలు రక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

మహిళ ఆత్మహత్య

మార్కాపురం రూరల్ జనవరి 26: మండలంలోని జమ్మనపల్లి గ్రామంలో ఉరివేసుకుని గంజి మహాలక్ష్మి (37) అనే మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో మహాలక్ష్మి ఇనుప కడ్డీకి చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఆమె తల్లి ఇంట్లోకి వచ్చి చూడగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. జమ్మనపల్లి గ్రామానికి చెందిన గంజి మహాలక్ష్మి భర్త సుమారు మూడు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు.. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా ఆత్మహత్య చేసుకున్నట్లుగా భావిస్తున్నామని పోలీసులు తెలిపారు. జిల్లా వైద్యశాలలో శవ పరీక్ష నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఏఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

ఎస్ఈబీ సీఐగా కొండారెడ్డి



గిద్దలూరు టౌన్, జనవరి 26 : స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో గిద్దలూరు సీఐగా ఎస్.కొండారెడ్డి నియమితులయ్యారు. ఆయన శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కొండారెడ్డి గతంలో గురజాల సీఐగా పని చేస్తూ బదిలీపై గిద్దలూరు వచ్చారు. గిద్దలూరు ఎస్ఈబీ సీఐగా పని చేస్తున్న అరుణకుమారి తిరుపతి జిల్లా నాయుడుపేటకు బదిలీ అయ్యారు.

పలువురికి సేవా అవార్డులు

గిద్దలూరు, జనవరి 26 : గిద్దలూరు ప్రాంతంలోని పలువురు అధికారులకు ఉత్తమ సేవా అవార్డులు లభించాయి. గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి ఆయుష్మాన్ భారత్ అవార్డు రాగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సూరిబాబుకు జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ అవార్డును అందజేశారు. ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ గుర్రం బాబూరావుకు ఉత్తమ సేవా పురస్కారాన్ని కలెక్టర్ అందజేశారు. తహసీల్దార్ సీతారామయ్య, ఇంకా పలువురు అధికారులకు సేవ పురస్కారాలు లభించాయి.

ప్రధానోపాధ్యాయునికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

మార్కాపురం వన్‌టౌన్, జనవరి 26: మార్కాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.చంద్రశేఖర్‌రెడ్డి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఒంగోలులో కలెక్టర్ చేతుల మీదుగా చంద్రశేఖర్‌రెడ్డి ఈ అవార్డు అందుకున్నారు.

అధికారులకు ప్రశంసాపత్రాలు

ఎర్రగొండపాలెం : గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎర్రగొండపాలెం ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి ఎం. పద్మావతి, పాలుట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టరు పి. చంద్రశేఖర్, ఎర్రగొండపాలెం విద్యుత్ ఈఆర్‌వో మల్లిఖార్జునరావులు శుక్రవారం ఒంగోలులో జరిగిన వేడుకల్లో కలెక్టరు నుంచి ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

ఉత్తమ వీఆర్వో అవార్డు అందుకున్న సుబ్బరామిరెడ్డి

మార్కాపురం రూరల్: మండలంలోని వేములకోట సచివాలయంలో వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న చింతగుంట్ల సుబ్బరామిరెడ్డి శుక్రవారం కలెక్టర్ నుంచి ఉత్తమ వీఆర్వో అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో ప్రజలకు చేసిన సేవలను గుర్తించి ప్రభుత్వం అవార్డును అందించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు



కనిగిరిలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న డాక్టర్ ఉగ్ర



దర్శి తహసీల్దార్ కార్యాలయం ఎదుట జాతీయజెండా ఎగురవేస్తున్న అధికారులు



పామూరులో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న సర్పంచ్ రాగమ్మ

ఘనంగా కనిగిరి, దర్శి నియోజకవర్గాల్లో కార్యక్రమాలు

అమరావతి ప్రాంగణంలో జాతీయ జెండాను ఎగురవేసిన టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ ఉగ్ర

పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో కార్యక్రమాలు

కనిగిరి, జనవరి 26 : కనిగిరి, దర్శి నియోజకవర్గాల్లో గణతంత్ర వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాజకీయ ప్రముఖులు, ప్రభుత్వాధికారులు తమ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. కనిగిరిలోని అమరావతి గ్రౌండ్స్‌లో టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ ఉగ్ర ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు పాల్గొన్నారు. అలాగే ఎమ్మెల్యే బుర్రా క్యాంపు కార్యాలయం, వైసీపీ కార్యాలయం, ఏఎంసీ, మున్సిపల్ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ గఫార్, వైస్ చైర్మన్ పులి శాంతి, ఏఎంసీ చైర్మన్ సాల్మన్‌రాజు, ఎంపీపీ ప్రకాశం, కౌన్సిలర్లు తమ్మినేని సుజాత, దేవకి రాజీవ్, శ్రీరామ సతీష్, దేవకి సత్యవతి, నాయకులు రామనబోయిన సతీష్, దాసరి మురళీయాదవ్, పులి గోవర్ధన్‌రెడ్డి, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, జానీ, వివిధ బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆక్స్‌ఫర్డ్, కేటీఆర్ స్కూల్‌లో రిపబ్లిక్ డే వేడుకలు

స్థానిక ఆక్స్‌ఫర్డ్, కేటీఆర్ టెక్నో స్కూల్స్‌లో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లో జాతీయత ఉట్టిపడేలా చిన్నారులు వేసిన వివిధ జాతీయ నాయకుల, భరతమాత వేషధారణలు ఎంతో అలరించాయి. ప్రిన్సిపాల్ రమేష్‌బాబు, డైరెక్టర్ షియాజుద్దీన్‌లు రిపబ్లిక్ డే విశిష్టతను వివరించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు స్కూల్ చైర్మన్ ఉన్నం భాస్కర్‌రావు, సెక్రటరీ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ షయాజ్, బాల భాస్కర్, నరేంద్ర, రాంబాబు, ప్రిన్సిపాల్ రమేష్‌బాబు బహుమతులు అందచేశారు. అదేవిధంగా కేటీఆర్ టెక్నో స్కూలులో చైర్మన్ కుందురు తిరుపతిరెడ్డి, కరస్పాండెంట్ రఘురాంరెడ్డిలు జాతీయజెండాను ఎగురవేశారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షణగా నిలిచాయి.



సాంస్కృతిక ప్రదర్శనలు చేస్తున్న కేటీఆర్ స్కూల్ చిన్నారులు

జాతీయజెండాను ఎగురవేశారు. పలు పాఠశాలల్లో విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు.



తాళ్లూరులో జెండాకు వందనంచేస్తున్న ఎంపీడీవో, ప్రజాప్రతినిధులు

పామూరులో...

పామూరు, జనవరి 26 : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసులు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆవుల సురేష్, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అల్లూరి రాగమ్మ, సీఐ కార్యాలయంలో సీఐ రామనాయక్, ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ సుభానిబాషా, జూనియర్ కాలేజీలో ప్రిన్సిపాల్ సురేష్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం రామస్వామిలు జాతీయ జెండాలను ఎగురవేశారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ గణతంత్ర వేడుకలను నిర్వహించారు. అలాగే ఆల్ఫా ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులు జాతీయ జండాలతో ప్రదర్శనలు చేపట్టి కోలాటం ప్రదర్శించారు. ఈ కార్యక్రమాల్లో ఈవోఆర్డీ కేఎల్ శ్రీనివాసరావు, కార్యదర్శి బ్రహ్మానందరెడ్డి, మాజీ సర్పంచ్ డీవీ మనోహర్, ఓపెన్ స్కూల్ కరస్పాండెంట్ బిజ్జం శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ సీహెచ్ జయరామిరెడ్డి పాల్గొన్నారు.

పీసీపల్లిలో...

పీసీపల్లి, జనవరి 26 : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అత్యాల జఘన్య, పోలీసుస్టేషన్‌లో ఎస్సై జి.కోటయ్య, ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్.యషిత గిరిరావు, వీఆర్‌వోలు తదితరులు ఉన్నారు.

దర్శిలో...

దర్శి, జనవరి 26 : నియోజకవర్గంలోని అన్నిప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు వివిధ ప్రాంతాల్లో గణతంత్ర వేడుకలు వైభవంగా జరిగాయి. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జి తహసీల్దార్ ఏ రవిశంకర్, మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో నర్సింహారావు జాతీయ జెండాలను ఎగురవేశారు.

తాళ్లూరులో...

తాళ్లూరు, జనవరి 26 : తాళ్లూరులోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద జరిగిన వేడుకల్లో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, వైస్‌ఎంపీపీలు ఐ.వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో కేవై కీర్తి, తహసీల్దార్ కార్యాలయం తహసీల్దార్ కేవీ ప్రసాద్, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ వై.వి.రమణయ్య, వైద్యశాల వద్ద డాక్టర్ ఖాదర్‌మస్తాన్‌బీ, విద్యుత్ కార్యాలయం వద్ద ఏఈ బ్రహ్మం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద ఇన్‌చార్జి హెచ్‌ఎం సత్యనారాయణ, కస్తూర్బా విద్యాలయం వద్ద ఎస్‌వో జి.సుజిత, బీసీ బాలికల వసతి గృహాల వద్ద మ్యాట్రిన్ థెరీసమ్మ, వైకేపీ కార్యాలయం వద్ద ఏపీఎం దేవరాజ్, పీఐయూ కార్యాలయం వద్ద డీఈ శ్యాంప్రసాద్, బొద్దికూరపాడు, నాగంబొట్లపాలెం, శివరాంపురం, తూర్పుగంగవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో గణతంత్ర వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో జి.సుబ్బయ్య, కోఆప్షన్ సభ్యులు కరిముల్లా, సూప రిండెంట్ వజ్జా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ముండ్లమూరులో...

ముండ్లమూరు, జనవరి 26 : స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎండీ నయూం అహమ్మద్, మండల పరిషత్ కార్యాలయం వద్ద



ముండ్లమూరులో జెండా ఆవిష్కరణలో తహసీల్దార్ నయీం

ఎంపీడీవో బీ శంకరరావు, పోలీసు స్టేషన్ వద్ద ఎస్ఐ యూ వెంకట కృష్ణయ్య, ఏపీ మోడల్ స్కూల్ వద్ద ప్రిన్సిపల్ కే పూర్ణచంద్రరరావు, కేజీబీవీ పాఠశాల వద్ద ప్రత్యేక అధికారి ఆవుల సునీత, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద హెచ్‌ఎం మాధవీలత జాతీయ జెండాను ఎగుర వేశారు. ఆయా గ్రామాల సచివాలయాల వద్ద పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు తాతపూడి రత్నరాజు, ఎంఈవో కే వెంకటేశ్వర్లు, రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ ఏ స్రవంతి, సీనియర్ అసిస్టెంట్ పీ శేష

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు అభినందనీయం

దొనకొండ, జనవరి 26 : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల సొంత నిధులతో ఏర్పాటు చేయటం అభినందనీయమని ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ చెప్పారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఎంపీపీ ఉషామురళీ, ఎంఈవో సాంబశివరావు, ఒంగోలు జైభీమ్ వ్యవస్థాపకులు నాగేశ్వరరావు ఆవిష్కరించారు. హెచ్‌ఎం రామాంజనేయులు, తెలుగు పండిట్ సువర్ణబాబు పాల్గొన్నారు. మండలంలోని అన్నీ ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎం సువర్ణ, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో వసంతరావునాయక్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సైదుబాబు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

వేడుకల్లో ఇద్దరు విద్యార్థినులకు అస్వస్థత

స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో జరుగుతున్న వేడుకల్లో కేజీబీవీ పాఠశాలకు చెందిన ఇద్దరు బాలికలు నీరసంతో కళ్ల తిరిగి పడిపోయారు. అక్కడ ఉన్న 108 సిబ్బంది వారికి ప్రథమ చికిత్స చేశారు.



దొనకొండలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ



జాతీయ నాయకుల వేషధారణలో కనిగిరి ఆక్స్‌ఫర్డ్ స్కూల్ చిన్నారులు

పలువురు అధికారులకు ఉత్తమ సేవా అవార్డులు



అవార్డు అందుకుంటున్న ఈఈ కరీమ్

దర్శి, జనవరి 26 : దర్శిలో పనిచేస్తున్న పలు శాఖల అధికారులకు ఉత్తమ అవార్డులు దక్కాయి. ఎలక్ట్రికల్ ఈఈ ఎస్‌ఏ కరీమ్ ఆ శాఖ టెక్నికల్ డైరెక్టర్ జ యభారత్‌రావు చేతుల మీదుగా విజయవాడలో ఉత్తమ అవార్డు అందుకున్నారు. హౌసింగ్ శాఖ డీఈ నిరీక్షణ్‌రావు, ఆర్‌ఐ నాగార్జున రెడ్డి, వీఆర్వోలు రాయవరపు శ్రీనివాసరావు, జీ మాల్యాద్రి, కంప్యూటర్ ఆపరేటర్ అప్రోజ్‌లు జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు అందుకున్నారు.

కనిగిరిలో...



అవార్డులు అందుకుంటున్న ఆర్డీవో, కమిషనర్, సీసీ

కనిగిరి, జనవరి 26 : కనిగిరి మున్సిపల్ కమీషనర్ డీవీఎస్ నారాయణరావు, ఆర్డీవో జాన్‌ఇర్విన్, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఉత్తమ సహాయ గణాంకాధికారి రమణారెడ్డి, ఆర్డీవో సీసీ రజనీబాబు, ఏపీఎం జీవరత్నంలు జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఉత్తమ సేవా అవార్డులు అందుకున్నారు. అలాగే సీఎస్‌పురం పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎనుబరి ప్రసాద్ ఎస్పీ గర్గ్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకోగా, ఉత్తమ సర్పంచ్‌గా బజాజ్ బుజ్జి, గ్రామీణాభివృద్ధి శాఖ(డీఆర్‌డీఏ)కు చెందిన పెదగోగులపల్లి క్లస్టర్ సీసీ మద్దుల వెంకటనారాయణమ్మ అవార్డులు అందుకున్నారు.

దొనకొండ మండలంలో...



అవార్డు అందుకుంటున్న టైపిస్టు రాములు

దొనకొండ, జనవరి 26 : మండల పరిషత్తు కార్యాలయంలో టైపిస్టుగా పనిచేస్తున్న ఆవులపాటి రాములు, పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఐ మార్కండేయనాయక్ ఇరువురు ఒంగోలులో జరిగిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, జిల్లా ఎస్పీ మలికా గర్గ్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు అందుకున్నారు.

పామూరు మండలంలో...



అవార్డు అందుకుంటున్న నరసింహారావు

పామూరు, జనవరి 26 : మండలంలోని బొట్లగూడూరు, ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న డాక్టర్ హరిబాబు, మండలపరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ నరసింహారావులు జిల్లా కలెక్టర్, ఎస్పీల చేతులమీదుగా ఉత్తమ అవార్డులు అందుకున్నారు.

ముండ్లమూరు మండలంలో...



ముండ్లమూరు, జనవరి 26 : మండల రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ జీ పుల్లారెడ్డి, వైకేపీ ఏపీఎం హనుమంతురావు కలెక్టర్, ఎస్పీల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

అవార్డు అందుకుంటున్న డీటీ పుల్లారెడ్డి

తాళ్లూరు మండలంలో...



ప్రశంసాపత్రాన్నిఅందుకుంటున్నఏవో ప్రసాదరావు

తాళ్లూరు, జనవరి 26 : తాళ్లూరు వ్యవసాయాధికారి బి.ప్రసాదరావు, స్థానిక పీహెచ్‌సీలో పనిచేస్తున్న ఫార్మసిస్ట్ జి.రమేష్, సిహెచ్‌వో బి.ప్రమీలు జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా ఉత్తమ అవార్డులు అందుకున్నారు.

ఉత్తమ ఫీల్డ్‌అసిస్టెంట్‌గా రమేష్



ప్రశంసాపత్రం అందుకుంటున్న రమేష్

పీసీపల్లి, జనవరి 26 : పీసీపల్లి పంచాయతీలో ఉపాధిహామీ పథకంలో ఫీల్డ్‌అసిస్టెంట్‌గా పనిచేస్తున్న పారా రమేష్ ఉత్తమ ఫీల్డ్‌అసిస్టెంట్‌గా ఎంపికయ్యాడు. 2022-23లో 62,245 పనిదినాలు కల్పించి పంచాయతీలోని కూలీలతో ఉపాధి పనులు చేయించాడు. జిల్లాలో ఎక్కువ పనిదినాలు కల్పించిన రమేష్‌ను డ్వామా అధికారులు ఉత్తమ ఫీల్డ్‌అసిస్టెంట్‌గా ఎంపికచేశారు. గణతంత్రదినోత్సవం సందర్భంగా ఒంగోలులో జరిగిన కార్యక్రమంలో డ్వామా పీడీ సీనారెడ్డి రమేష్‌కు ప్రశంసాపత్రం ఇచ్చి సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఏపీవో సుబ్బారావులు రమేష్‌కు అభినందనలు తెలిపారు.

తెల్లరాయి తరలిస్తున్న టిప్పర్‌తోపాటు జేసీబీ స్వాధీనం



అధికారులు స్వాధీనం చేసుకున్న జేసీబీ

పీసీపల్లి, జనవరి 26 : అనుమతులు లేకుండా అక్రమంగా తెల్లరాయిని వెలికి తీస్తున్న యంత్రాలను మైనింగ్, ఫారెస్ట్ అధికారులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. అధికారులు తెలిపిన వివరాల మేరకు... మండలంలోని మురుగుమ్మి గ్రామ అడవి పేరంటాలమ్మ సమీపంలో అక్రమంగా తెల్లరాయిని తీస్తున్నారని మైనింగ్, అటవీశాఖ అధికారులకు ఫిర్యాదులు వెళ్లాయి. దీంతో ఇరు శాఖల అధికారులు తమ సిబ్బందితో క్వారీయింగ్ జరుగుతున్న ప్రాంతానికి వెళ్లగా అక్కడ జేసీబీ, టిప్పర్‌లు కనిపించాయి. వాటిని స్వాధీనం చేసుకున్న అధికారులు పోలీసుస్టేషన్‌కు తరలించారు. క్వారీపై దాడిచేసిన వారిలో మైనింగ్ ఏడీ రవివర్మ, సబ్‌డీఎఫ్‌వో శ్రీనివాసులు, డీఆర్వో నాయక్ ఉన్నారు.

పొట్లపాడు ఆర్బీకేలో దొంగతనం



వేలిముద్రలు సేకరిస్తున్న క్లూస్ టీం సిబ్బంది

కురిచేడు, జనవరి 26 : మండలంలోని పొట్లపాడు రైతు భరోసా కేంద్రంలో గురువారం రాత్రి కంప్యూటరు, టీవీలను చోరీ చేశారు. గ్రామానికి దూరంగా ఆర్బీకే భవనం ఉండడంతో దొంగలకు చోరీ సులువైంది. శుక్రవారం ఉదయం సిబ్బంది వచ్చి చూడగా ఆర్బీకే తాళాలు పగులకొట్టి ఉన్నాయి. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ దేవకుమార్ పరిశీలించి క్లూస్ టీంకు సమాచారం ఇచ్చారు. వారు వచ్చి వేలి ముద్రాలు సేకరించారు. ఆర్బీకే ఇన్‌చార్జి రామాంజనేయులు ఫిర్యాదు మేరకు ఎస్ఐ దేవకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలపై అవగాహన కల్పించాలి

పామూరు, జనవరి 26 : జగన్ రెడ్డి ప్రభుత్వ వరుస వైఫల్యాలపై మన టీడీపీ సోషల్ మీడియ యాప్ ద్వారా ప్రజలకు మరింతగా అవగాహన కల్పించి చైతన్య పరచాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సూచించారు. మన టీడీపీ యాప్‌లో లక్షకు పైగా పాయింట్లు సాధించిన టీఎన్ఎస్ఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి పోకా నాయుడుబాబుకు టీడీపీ రాష్ట్ర కార్యాలయం నుంచి మంజూరైన టేబుల్ స్టాండ్ సైకిల్‌ను రిపబ్లిక్‌డే సందర్భంగా కనిగిరిలోని అమరావతి గ్రౌండ్‌లో ఉగ్ర అందచేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ షేక్ జంషీర్‌అహ్మద్, టీడీపీ ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు షేక్ షరీఫ్, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు మార్నేని రామకృష్ణ, కోటపాటి రాము పాల్గొన్నారు.



ఉగ్ర ద్వారా టేబుల్ స్టాండ్ సైకిల్‌ను అందుకొంటున్న పోకా

నేడు పామూరులో టీడీపీ ఇంటిగ్రేటెడ్ శిక్షణ

పామూరు, జనవరి 26 : టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, నియోజకవర్గ ఇన్‌చార్జి ఉగ్ర ఆదేశాలతో మండల స్థాయి టీడీపీ ఇంటిగ్రేటెడ్ కార్యక్రమంపై స్థానిక శేషమహల్ కాంప్లెక్స్‌లోని పార్టీ కార్యాలయంలో శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టీడీపీ మండల కమిటీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షులు, క్లస్టర్లు, యూనిట్, క్లస్టర్, బూత్ కన్వీనర్లు, తెలుగు మహిళలు పాల్గొనాలని కోరారు.

రానున్న ఎన్నికల్లో ఆదరించండి : బూచేపల్లి

కీలక నేతలు డుమ్మా

తాళ్లూరు, జనవరి 26 : ప్రజలకు సేవా చేసేందుకు బూచేపల్లి కుటుంబం ఎప్పుడూ ముందు ఉంటుందని జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైసీపీ ఇన్‌చార్జి శివప్రసాద్‌రెడ్డి చెప్పారు. మా ఊరికి-మన శివన్న ప్రచార కార్యక్రమంలో మండలంలోని మల్కాపురం గ్రామంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో నేతలు తూము వెంకటసుబ్బారెడ్డి, ఐ.వెంకటేశ్వరరెడ్డి, నాగార్జునరెడ్డి, పోశం మధుసూదన్‌రెడ్డి, కోట రామిరెడ్డి, జి.మోషే గ్రామసర్పంచ్ ఎస్కే కాలేషావలి, ఎంపీటీసీ మేడగం వెంకట్రామిరెడ్డి, యాడిక శ్రీనివాసరెడ్డి, పులి ప్రసాదరెడ్డి, యల్ వెంకటేశ్వరరెడ్డి, వీరాస్వామి, కొప్రపాటి శరత్‌బాబు, జక్కుల రామకృష్ణ పాల్గొన్నారు. బూచేపల్లి ఎన్నికల ప్రచార కార్యక్రమానికి ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఐ.వేణుగోపాల్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ కరిముల్లా, రాష్ట్ర హౌస్‌వేర్ బోర్డుడైరెక్టర్ ఎం.ఎ.ప్రసాద్‌రెడ్డి, దర్శి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దారం రమణారెడ్డి, మన్నేపల్లి సొసైటీ మాజీ చైర్మన్ మంచాల వలసారెడ్డి తదితరులు హజరుకాలేదు.

మోటార్‌సైకిళ్లు ఢీ.. వ్యక్తికి తీవ్ర గాయాలు

దొనకొండ, జనవరి 26 : మోటార్‌సైకిళ్లు ఢీకొనడంతో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన దొనకొండలోని ప్రధాన రహదారిలోని గ్రోమోర్ సెంటర్ సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. అందిన వివరాల మేరకు... దొనకొండ వీరవెంకటాపురానికి చెందిన మాలపోలు వెంకటయ్య రోడ్డు పక్కనే ఉన్న వెల్డింగ్ షాపు వద్ద పని ముగించుకొని వాహనం వెనక్కి మళ్లిస్తుండగా, ఇండ్లచెరువు గ్రామ పాఠశాలలో ఉపాధ్యాయుడు కోటేశ్వరరావు ద్విచక్ర వాహనంపై దర్శి వెళ్తున్నాడు. ఈ క్రమంలో ఉపాధ్యాయుడు కోటేశ్వరరావు వెంకటయ్య వాహనాన్ని ఢీకొట్టాడు. దీంతో వెంకటయ్య కుడికాలు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. 108 సిబ్బంది బాధితుడ్ని మార్కాపురం వైద్యశాలకు తరలించారు.

మువ్వన్నెల రెపరెప

కురిచేడు, జనవరి 26 : మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో మువ్వన్నెల జండాను ఎగుర వేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నరసింహారావు, పోలీస్‌స్టేషన్ లో ఎస్ఐ దేవకుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవోలు జెండా వందనం చేశారు.

ఘనంగా పూజలు

తాళ్లూరు, జనవరి 26 : మండలంలోని కొత్తపాలెం సాయి మందిర 13వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఆలయ కమిటీ నిర్వహకులు అన్నసంతర్పణ చేశారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
బాపట్ల జిల్లా వార్తలు
5
శనివారం 27 జనవరి 2024


మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా


పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా, ఎస్పీ వకుల్‌జిందాల్

అభివృద్ధి వైపు అడుగులు

- వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం
- గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ రంజిత్‌బాషా
- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు
- ప్రత్యేక ఆకర్షణగా పోలీస్ జాగిలాల విన్యాసాలు



గణతంత్ర వేడుకలలో ప్రథమ బహుమతి పొందిన విద్యాశాఖ శకటం.


పౌరసరఫరాల శాఖ శకటం


వ్యవసాయ శాఖ శకటం



బాపట్ల, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): అన్ని రంగాల్లో జిల్లా అభివృద్ధి వైపు వడివడిగా అడుగులు వేస్తోందని కలెక్టర్ రంజిత్‌బాషా తెలిపారు. స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో శుక్రవారం 75వ గణతంత్ర వేడుకలు అట్టహాసంగా జరిగాయి. తొలుత జాతీయ జెండాను కలెక్టర్ ఎగురవేసి పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. వివిధ రంగాలలో జిల్లా సాధించిన ఫలితాలను కలెక్టర్ వివరించారు. సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలోని ప్రతి లబ్ధిదారుడికి అందుతున్నాయన్నారు. మహాత్మగాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యం స్థాపనలో భాగంగానే గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కీలకమైన వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. రైతులకు విత్తనాలు, వ్యవసాయ పరిహారాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పేదలందరికీ ఇళ్లు నిర్మించే కార్యక్రమంలో భాగంగా 288 లే అవుట్లలో 47,805 గృహాలు నిర్మించడానికి అనుమతి వచ్చిందన్నారు. ఇందులో ఇప్పటికే 15,768 ఇళ్ల నిర్మాణం పూర్తయిందన్నారు. 277 రెవెన్యూ గ్రామాల్లో భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం అత్యాధునిక పద్ధతులలో రీసర్వే చేస్తున్నామన్నారు. మహిళల అభ్యున్నతిలో భాగంగా 526 స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.1.05 కోట్ల రుణాలను పంపిణీ చేశామన్నారు.

వేడుకగా.. ఉత్సాహంగా...

పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. పుష్పాలతో అలంకరించిన ప్రత్యేక వాహనంలో కలెక్టర్, ఎస్పీ ప్రాంగణమంతా పర్యటించారు. త్రివర్ణ పతకాలతో ఆ ప్రదేశమంతా గణతంత్రశోభను సంతరించుకుంది. అమర్‌జవాన్ జశ్వంత్‌రెడ్డి తల్లి వెంకటేశ్వరమ్మలను కలెక్టర్ సత్కరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. జాతీయ గీతం రూపకర్త పింగళి వెంకయ్య మునిమనవడు సాయి పరుశురాంను కూడా కలెక్టర్ గౌరవించుకున్నారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందించారు. జిల్లాలో వివిధ రంగాల అభివృద్ధిని చాటుతూ శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. దేశభక్తిని చాటుతూ చిన్నారులు చేసిన నృత్యప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జాతీయ నేతల వేషధారణలతో అంగన్‌వాడీ కేంద్రాల చిన్నారుల ప్రదర్శన ముచ్చట గొలిపింది. శకటాలలో విద్యాశాఖకు ప్రథమ బహుమతిరాగా, వ్యవసాయ, ఉద్యాన, ఏపీఎం ఐసీ విభాగాల శకటానికి ద్వితీయ బహుమతి వరించింది. పౌరసరఫరాలశాఖ, సంస్థ సంయుక్తంగా ఏర్పాటు చేసిన శకటం తృతీయ బహుమతిని సొంతం చేసుకుంది. ప్రోత్సాహక బహుమతిని వైద్య, ఆరోగ్యశాఖ సొంతం చేసుకుంది.

ప్రేక్షకుల మదిని దోచుకున్న జాగిలాల ప్రతిభ..

నేర పరిశోధనలో జాగిలాల సహకారం ఎలా ఉంటుందో గణతంత్ర దినోత్సవ వేడుకలలో పోలీసులు చూపించారు. జాగిలాల ప్రతిభ ప్రేక్షకులను అబ్బురపరిచింది. కలెక్టర్‌కు బోకే అందించిన జాగిలం తర్వాత సెల్యూట్ చేసింది. కేసుల ఛేదనలో అవి చూపించే ప్రతిభను కళ్లకు కట్టినట్లు వాటితో చేయించారు. నిందితులను పట్టు కోవడంలో జాగిలాల పాత్రను నిర్వచించలేమని అధికా రులు వివరించారు. దిశయాప్ మహిళలకు ఏ విధంగా రక్షణ కల్పిస్తుందనే అంశాన్ని కూడా ప్రత్యక్షంగా ప్రదర్శించారు.

జాడేలేని ప్రజా ప్రతినిధులు..

జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజాప్రతినిధులు గణంతంత్ర వేడుకలకు హాజరవుతారు. అయితే ఈ దఫా వారి జాడే లేదు. ఎమ్మెల్యే రఘుపతి మాత్రం హాజరవగా, ఆయా నేతలకు ప్రాంగణంలో కేటాయించిన సీట్లు ఖాళీగా దర్శనమిచ్చాయి. ఈ వేడుకల్లో జేసీ శ్రీధర్, ఎస్పీ వకుల్ జిందాల్, ఏఎస్పీ మహేశ్, డీఆర్‌వో వెంకటరమణ, ఆర్డీవో రవీందర్ తదితరులు పాల్గొన్నారు


జాగిలం విన్యాసాలు


జెండా వందనం చేస్తున్న కలెక్టర్, ఎస్పీ, జేసీ తదితరులు


స్టాల్స్ పరిశీలించి వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ పి.రంజిత్‌బాషా, ఎస్పీ వకుల్ జిందాల్ తదితరులు.



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

సర్వజనులకు క్రీస్తు ఆశీస్సులు

- జె.శామ్యూల్ కిరణ్
- 86వ బైబిల్ మిషన్ మహోత్సవాలు ప్రారంభం
- అన్ని తరలివచ్చిన భక్తులు

పెదకాకాని, జనవరి 26: ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ.. సకల జనులకు ఏసుక్రీస్తు ప్రభువు ఆశీర్వాదం లభించాలని ఏకైక లక్ష్యంతో బైబిల్ మిషన్ మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు మహోత్సవాల కన్వీనర్ జె.శామ్యూల్ కిరణ్ తెలిపారు. శుక్రవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట గల సువిశాల ప్రాంగణంలో బైబిల్ మిషన్ మహోత్సవాలను అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఏసుక్రీస్తు బోధనలైన ప్రేమ, శాంతి, కరుణ, తదితర ఉత్తమ గుణాలను ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలన్నారు. ఈ మహోత్స వాలను ఇదే ప్రాంతంలో 1995 నుంచి దేవుని మహిమగా నిర్వహి స్తున్నామన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కేరళ, కర్ణాటక, బీహార్, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గడ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి లక్షలమంది భక్తులు మహోత్సవాలకు హాజరయ్యారు. తొలి రోజు శుక్రవారం బైబిల్ మిషన్ ఉపాధ్య క్షులు వి.జాన్ దేవదాస్, కార్యదర్శి కె.ప్రశాంత్‌కుమార్, జాయింట్ సెక్రెటరీ డి.సుధాకర్, జె.ఆగమనరావు, ఎం.రవి, గవర్నింగ్ బాడీ సభ్యులు సమావేశం వద్దకు చేరుకున్నారు. జె.వినోద్ కుమార్, డి.శామ్యూల్ కిరణ్, డి.సుధాకర్, కె.బాబు దేవదాస్, షాలోమ్ శరత్ తదితరులు వాక్యోపదేశం చేశారు. భక్తి గీతాలను చెన్నై, న్యూ గుంటూరు సంగీత బృందం ఆలపించారు. భక్తు లకు భోజన ఏర్పాట్లను చేశారు.



బైబిల్ మిషన్ మహోత్సవాల్లో వాక్యోపదేశం చేస్తున్న పాస్టర్లు, హాజరైన భక్తులు

ధాన్యం రైతు దిగాలు

- ప్రారంభంకాని కొనుగోలు కేంద్రాలు
- అయినకాడికి అమ్ముకుంటున్న అన్నదాతలు
- వ్యాపారుల మాయాజాలంతో నష్టపోతున్న వైనం


వ్యాపారులు కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలు

చీరాల, జనవరి 26: నూర్పిళ్లు మొదలయ్యాయి.. దిగు బడులేమో తగ్గిపోయాయి. నూ ర్పిళ్లు జరిగిన చేలల్లో ఎకరాకు 30 బస్తాలకు మించి రావడం లేదు. వచ్చిన పంటకు గిట్టుబా టు ధర అటుంచి కనీసం మద్దతు ధర కూడా లభించడం లేదు. ఆర్‌బీకేల ద్వారా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సకాలంలో ధాన్యం కొను గోలు చేస్తామన్న పాలకుల మాటలు నీటిమూటలయ్యాయి. ఈ పరిస్థితుల్లో రెక్కల కష్టం కూడా రావడంలేదని రైతులు దిగాలు చెందుతున్నారు. కొమ్మమూరు ఆయకట్టు పరిధిలో ముదురుచేలు నూర్పిళ్లకు వచ్చాయి. కొన్నిచోట్ల నూర్పిళ్లు ప్రారంభమయ్యాయి. కూలీల కొరత నేపథ్యంలో యంత్రాలతో కోతలు, నూర్పిడి ఒకేసారి జరుగుతోంది. ప్రస్తుతం 1262 రకం రూ.1440(76 కేజీల బస్తా), 1156 రకం రూ.1330(76 కేజీల బస్తా) ధర పలుకుతున్నాయి. కొన్నిచోట్ల గింజలో తేమ శాతం ఎక్కువగా ఉందని, తాలు ఉందని, మట్టి పెళ్లలు ఉన్నాయని, ఇలా ఏదో కారణం చెప్పి ఆ ధరలో కూడా తారం పేరుతో రెండు, మూడు కేజీలు దిగ్గోస్తున్నారని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో మద్దతు ధర క్వింటాకు రూ.2160 ఉంది. అయితే ఇప్పటివరకు ఒక్క ప్రభుత్వ కొనుగోలు కేంద్రం కూడా తెరచుకోలేదు. ఈ నేపథ్యంలో అటు ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి, ఇటు వ్యాపారుల మాయాజాలం మధ్య అవసరాల కోసం అయినకాడికి తెగనమ్ముకోవల్సిన పరిస్థితి ఏర్పడిందని సాగుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ-క్రాప్ లింకుతో నష్టపోతున్న కౌలు రైతు

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో కేవలం ఈ-క్రాప్ నమోదు చేసుకున్న రైతుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేస్తారు. కౌలు రైతుకు అయితే గుర్తింపు కార్డు ఉండాలి. పలు రకాల కారణాలతో కొన్ని వందల మంది ఈక్రాప్‌లో నమోదుకాని కౌలు రైతులు ఉన్నారు. వారంతా వచ్చిన పంటను వచ్చినట్లు నష్టం అని తెలిసి కూడా వ్యాపారులకే విక్రయిం చుకుంటున్నారు.

పేర్లు నమోదు చేసుకోమని చెప్తున్నాం

ధాన్యం విక్రయించాలనే రైతులను ముందస్తుగా పేర్లు నమోదు చేసుకోవాలని చెప్తున్నాం. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉంది. విక్రయదారులకు మెరుగైన సేవలు అందిం చేందుకు ప్రయత్నం చేస్తున్నాం. - **ఎఫ్రాయమ్, ఏడీఏ, చీరాల**

రైతుకు మిగులుతుంది మట్టే!

ఈ ప్రభుత్వంలో రైతులకు మట్టి మాత్రమే మిగిలుతుంది. నేను 20 ఎకరాల్లో మగాణి సాగుచేశా. ఎకరాకు రూ.30వేలు ఖర్చయ్యింది. కౌలు అదనం. 30 బస్తాలు మించి దిగుబడి లేదు. రూ.3 లక్షలు నష్టం వస్తుందని అంచనా. టీడీపీ హయాంలోనే రైతుకు మంచి జరిగింది. రైతు ప్రయోజనాలను ఈ ప్రభుత్వం పట్టించుకోవటం లేదు. నష్టం అని తెలిసి కూడా ప్రయివేటు వ్యాపారులు చెప్పిన ధరకు విక్రయించటమే అందుకు నిదర్శనం.


బి. శ్రీనివాసరావు, పూలవారిపాలెం, చినగంజాం మండలం

గుంటూరా.. గుంతలూరా..

- రోడ్ల దుస్థితిపై షర్మిల సెటైర్లు
- కాంగ్రెస్ వస్తే హోదాపైనే తొలి సంతకం
- ఏపీసీసీ చీఫ్‌కు శ్రేణుల ఘన స్వాగతం.. ర్యాలీ
- షర్మిల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన వైసీపీ నేతలు

గుంటూరు, జనవరి 26: 'ఇది గుంటూరా.. గుంతలూరా.. రోడ్లు వేసేందుకు డబ్బుల్లేవు..' అంటూ గుంటూరు నగర రహదారుల దుస్థితిపై ఏపీసీసీ చీఫ్ షర్మిల సెటైర్లు వేశారు. ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల శుక్రవారం గుంటూరు వచ్చారు. ఈ సందర్భంగా ఆమెకు పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గుంటూరు ఎన్‌జీవో కాలనీలోని మెట్టు అంజిరెడ్డి ఫంక్షన్ హాల్లో కార్యకర్తలతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా షర్మిల ప్రసంగిస్తూ ఉద్యోగులకు కనీసం జీతాలిచ్చేందుకు కూడా డబ్బుల్లేని పరిస్థితికి రాష్ట్రాన్ని వైసీపీ పాలకులు తీసుకొచ్చారని విమర్శించారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాల్లేక అల్లాడిపోతున్నారన్నారు. రాష్ట్రంతో పాటు అందరి భవిష్యత్ కోసం కాంగ్రెస్ కార్యకర్తలు సైన్యంగా మారాలన్నారు. బూత్‌స్థాయిలో కమిటీలు వేసి పార్టీకి పూర్వవైభవం దిశగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తొలి సంతకం రాష్ట్రానికి ప్రత్యేక హోదా పైనే అని తెలిపారు. కాంగ్రెస్ రాకపోతే ప్రత్యేక హోదా, ఫీజు రీయింబర్స్‌మెంట్, రుణమాఫీ వంటి పథకాలు రావని కార్యకర్తలు ఇంటింటికి వెళ్ళి ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 2014 నుంచి ఇప్పటి వరకు ఉన్న రెండు ప్రభుత్వాలు ప్రజల్ని మోసం చేశాయని విమర్శించారు. షర్మిల కాంగ్రెస్‌లోకి రాకముందు వైసీపీ నేతలు వై నాట్ 175 అన్నారని, ఇప్పుడు షర్మిల రాకతో దేముడి దయ ఉంటే అధికారంలోకి వస్తామంటున్నారన్నారు. రాష్ట్రంలోకి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తొలి మహిళా సీఎంగా షర్మిల అవటం ఖాయమన్నారు. కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే జరిగే మేలుపై ప్రజల్లో చర్చ జరగాలన్నారు. ఆంధ్రలో మార్పు రావాలి, కాంగ్రెస్ కావాలనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అనంతరం వైసీపీ ఎస్సీ సెల్ గుంటూరు జిల్లా అధ్యక్షుడు సాయిబాబా, చీరాలకు చెందిన వైసీపీ నాయకుడు శ్యామ్‌లకు కాంగ్రెస్ కండువాతో షర్మిల పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏపీసీసీ మాజీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, సీడబ్ల్యూసీ సభ్యులు రఘువీరారెడ్డి, కొప్పుల రాజు, ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌లు షేక్ మస్తాన్‌వలి, సుంకర పద్మశ్రీ, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు తాంతియాకుమారి, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లా, గుంటూరు నగర కాంగ్రెస్ అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు, గంటా అంజిబాబు, అలెగ్జాండర్ సుధాకర్, షేక్ ఉస్మాన్, ఉడా మాజీ చైర్మన్ వణుకూరి శ్రీనివాసరెడ్డి, ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, నేతలు మదన మోహన్ రెడ్డి, సయ్యద్ జబీవుల్లా, బాదినేడి కిషోర్, నూనె పవన్‌తేజ, కరిముల్లా, సుధీర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో ప్రసంగిస్తున్న వైఎస్ షర్మిల


వైఎస్ షర్మిలకు కార్యకర్తలు ఘన స్వాగతం పలుకుతూ ర్యాలీ

జగన్‌లో ఓటమి భయం

ప్రజా తిరుగుబాటు తప్పదని స్వరం మార్పు

ఓటర్ల జాబితాలో అవకతవకలు : ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్


గొట్టిపాటి రవికుమార్

అద్దంకి, జనవరి 26: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిలో ఓటమి భయం మొదలైందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదలచేశారు. జగన్‌రెడ్డి స్వరం మారుతోందని, గతంలో ఉన్న ధైర్యం, నమ్మకం పూర్తిగా సన్నగిల్లినట్లు తాజాగా ఆయన మాటల్నిబట్టి తెలుస్తుందన్నారు. ప్రజలలో వ్యతిరేకత ఉన్నందునే జగన్ అప్రజాస్వామిక విధానాలు నమ్ముకున్నారన్నారు. ఎన్ని కుయుక్తులు పన్నినా ప్రజాగ్రహానికి గురికావటం ఖాయమని చెప్పారు. గతంలో ఎ వరినీ లెక్కచేయకుండా అహంకారంతో విర్రవీగిన సీఎం జగన్మోహన్‌రెడ్డి ఇప్పుడు దిగజారి మిమ్మల్నే నమ్ముకున్నాను అనే దీనావస్థకు వచ్చారన్నారు. ప్రజలు ఇక తనను నమ్మడం లేదని గ్రహించి చివరకు ఓడిపోయినా పరవాలేదు, సంతోషంగా దిగిపోతాను అని అనడం ఆయనలో పరాకాష్ఠకు చేరిన ఓటమి భయానికి నిదర్శనమని రవికుమార్ పేర్కొన్నారు. జగన్ అక్రమాల కారణంగా ఈ ఏడాది జనవరి 5న రావాల్సిన ఓటర్ల జాబితా 22న విడుదలైందని ఎమ్మెల్యే గొట్టిపాటి పేర్కొన్నారు. అద్దంకి నియోజకవర్గంలో పలుచోట్ల ఓటర్ల జాబితాలో ప్రభుత్వం అనేక అవకతవకలు, అక్రమాలకు పాల్పడిందన్నారు. ప్రజలు వ్యతిరేఖంగా ఉన్నారన్న భయంతోనే జగన్ చివరకు దొంగ ఓట్లను, నకిలీ ఓటర్లను నమ్ముకునే దుస్థితికి దిగజారారన్నారు. తెలుగుదేశం, జనసేన కలయిక మంచి సుపరిపాలన అందిస్తుందన్న నమ్మకంతో ప్రజలు ఉన్నారన్నారు. ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పనిచేసి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే రవికుమార్ అన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి

ఇంకొల్లు, జనవరి 26: కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను ఉపసంహరించు కోవాలని సంయుక్త కిసాన్ మోర్చా కేంద్ర కమిటీ పిలుపు మేరకు ఇంకొల్లు మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వైజంక్షన్ నుంచి సినిమాహాల్ సెంటర్ వరకు ట్రాక్టర్లు, బైకులతో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా బాపట్ల జిల్లా రైతుసంఘం నాయకులు కందిమళ్ళ రామకోటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలన్నారు. స్వామినాథన్ కమిషన్ రిపోర్టును అమలుచేయాలని, వ్యవసాయాన్ని రక్షించి రైతాంగాన్ని కాపాడుకోవాలని కోరారు. వ్యవసాయ సబ్సిడీలను పెంచి పంటకు గిట్టుబాటు ధర కలిపించాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను కాలరాసే కార్మిక కోడ్‌లను ఉపసంహరించుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు శంకర్, ఆదెయ్య, మద్దినేని గోపి, వెంకన్న, మాదాల అంజయ్య, అనిల్, కిషోర్, శివయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

చీరాల మున్సిపల్ కమిషనర్ బాపట్లకు బదిలీ

చీరాల, జనవరి 25 : ఎన్నికల నియమావళిని అనుసరించి జరిగిన బదిలీలలో భాగంగా చీరాల మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి బాపట్లకు బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో సహచర అధికారులు, సిబ్బంది, మున్సిపల్ పాలకవర్గం, పలువురు పురప్రముఖులు ఆయనకు అభినందనలు తెలిపారు. శనివారం బాపట్ల మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం. రామచంద్రారెడ్డి శుక్రవారం బాపట్లలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ రంజిత్ బాషా చేతుల మీదుగా ఉత్తమ మున్సిపల్ కమిషనర్‌గా అవార్డు అందుకున్నారు. గురువారం చీరాల నియోజకవర్గ పరిధిలో ఉత్తమ అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ అధికారిగా అవార్డు అందుకున్నారు. చీరాల మున్సిపాలిటీలో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంలో సమయస్ఫూర్తితో వ్యవహరించారు.

ఆలయ అభివృద్ధికి సహకరిస్తాం

చీరాల, జనవరి 25: స్థానిక సంతబజారులో వేంచేసియున్న శ్రీభద్రావతి సమేత శ్రీభావనరుషి స్వామి ఆలయంలో జరుగుతున్న కల్యాణ బ్రహ్మోత్సవాల ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో శుక్రవారం వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కరణం వెంకటేష్ పాల్గొన్నారు. భక్తులతో కలసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ఎప్పుడు ఏఅవసరం వచ్చినా తమ వంతు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, దాసరి శారద, దాసరి రామకృష్ణ, చిలుకోటి శ్రీనివాసరావు, ప్రసాద్, వెంకటేశ్వరరావు, సాంబశివరావు, పోలయ్య, గంజి శ్రీనివాసరావు, రమేష్, మునగపాటి వెంకటేశ్వర్లు, గోలి ప్రసాద్, జంగిలి భాస్కర్, గోలి గంగాధర్, ఈవో జీవీఎల్ కుమార్, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

మార్టూరులో రైతు సంఘాల ర్యాలీ

మార్టూరు, జనవరి 26 : కేంద్ర ప్రభుత్వం రద్దుచేసిన మూడు నల్ల చట్టాలకు చట్ట భద్రత కల్పించాలని ఢిల్లీలో అప్పటి రైతు ఉద్యమంలో మృతి చెందిన రైతు కుటుంబాలకు ఎక్స్‌గేషియా చెల్లించాలని, తదితర సమస్యలపై శుక్రవారం మార్టూరులో కార్మిక, రైతు సంఘాలు ర్యాలీ నిర్వహించారు. మార్టూరులో తూర్పు బజారున వినాయక విగ్రహం వద్ద నుంచి ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా ప్రధాన సెంటర్ నుంచి మండల కాంప్లెక్స్ వరకు ర్యాలీ నిర్వహించారు. దేశవ్యాప్తంగా రైతు సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బత్తుల హనుమంతరావు, రాయని వినోద్, దేవర హనుమంతరావు, పేర్ని నాగేశ్వరరావు, ద్వారకపాడు మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

ఐక్య పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

చీరాల, జనవరి 25: ఐక్య పోరాటాలతోనే సమస్యలు పరిష్కరమవుతాయని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వరరావు అన్నారు. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం 16 రోజుల పాటు మున్సిపల్ కార్మికులు చేసిన పోరాటం ఫలితంగా సాధించిన విజయాలు అందుకు నిదర్శనమని చెప్పారు. స్థానిక మున్సిపల్ చిల్డ్రన్స్ పార్కులో శుక్రవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా వంద మందికిపైగా కార్మికులు, క్లాప్ డ్రైవర్లు సీఐటీయూలో చేరారు. కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ అధ్యక్షుడు ఎన్.బాబూరావు, వీరాస్వామి, ఎన్.రాజు, వై.సింగయ్య, జి.ఇమ్మానియేట్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వీర సైనికుడి ఫొటోను సేకరించిన పోలీసులు


పుట్టా సుబ్బారావు(ఫైల్)

మార్టూరు, జనవరి 26: మార్టూరు గ్రామానికి చెందిన పుట్టా సుబ్బారావు అనే సైనికుడు 1962లో భారత్, చైనాకు జరిగిన యుద్ధంలో వీర మరణం పొందారు. ఇటీవల ఢిల్లీలో నేషనల్ వార్ మెమోరియల్ శిలాఫలకంలో వీరమరణం పొందిన సైనికుల ఫొటోలను ఏర్పాటుచేస్తున్నారు. అందులోభాగంగా మార్టూరు గ్రామానికి చెందిన సైనికుడు సుబ్బారావు ఫొటో కోసం లెఫ్టినెంట్ కల్నల్ ప్రదీప్‌కుమార్ మార్టూరు పోలీసులను సంప్రదించారు. ఎస్ఐ ఎం.శ్రీనివాసరవు సైనికుని కుటుంబసభ్యుల దగ్గర ఫొటోను సేకరించి ఢిల్లీకి పంపించారు.

మృతులు ప్రేమజంటగా గుర్తింపు

ఒంగోలుక్రైం, జనవరి 26: ఒంగోలు-కరవది మధ్య ఈనెల 24వ తేదీ అర్ధరాత్రి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న యువతీయువకుడిని ప్రేమజంటగా రైల్వేపోలీసులు గుర్తించారు. వివరాల్లోకి వెళితే.. చినగంజాం మండలం సోపిరాలకు చెందిన తుమ్మలపెంట ఫణీంద్రసాయి, చీరాలకు చెందిన వేదాంతం కేశవ వెంకటహరిచందన ఒంగోలులోని ఓ డిగ్రీకళాశాలలో చదువుకున్నారు. అయితే వారు ఒకరినొకరు ప్రేమించుకున్నారు. వారి ప్రేమవ్యవహారం హరిచందన తల్లిదండ్రులకు తెలియడంతో గత నవంబరు నెలలో ఆమెకు వివాహం చేశారు. ఆమె భర్త పూజారి. అతని మీద ఇష్టం లేక ఈనెల 23న ఫణీంద్రసాయితో కలిసి ఒంగోలు వచ్చి కమ్మపాలెం నుంచి రైల్వేట్రాకుపై నడుచుకుంటూ వెళ్లి అర్ధరాత్రి వారిరువురు రైలుకింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డారు.

పొట్లపాడు ఆర్బీకేలో దొంగతనం

కురిచేడు, జనవరి 26 : మండలంలోని పొట్లపాడు రైతు భరోసా కేంద్రంలో గురువారం రాత్రి కంప్యూటరు, టీవీలను చోరీ చేశారు. గ్రామానికి దూరంగా ఆర్బీకే భవనం ఉండడంతో దొంగలకు చోరీ సులువైంది. శుక్రవారం ఉదయం సిబ్బంది వచ్చి చూడగా ఆర్బీకే తాళాలు పగులకొట్టి ఉన్నాయి. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ దేవకుమార్ పరిశీలించి క్లూస్ టీంకు సమాచారం ఇచ్చారు. వారు వచ్చి వేలి ముద్రాలు సేకరించారు. ఆర్బీకే ఇన్‌చార్జి రామాంజనేయులు ఫిర్యాదు మేరకు ఎస్ఐ దేవకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నా దారి నేను చూసుకుంటా..

బాలినేనికి తెగేసి చెప్పిన మాగుంట?
అరగంట సేపు ఇద్దరూ భేటీ
మధ్యలో బూచేపల్లి కూడా హాజరు
మాగుంట, కుమారుడు పోటీచేసే అవకాశం?
మళ్లీ సీఎం వద్దకు వెళ్లే ప్రయత్నంలో ఎమ్మెల్యే అభ్యర్థులు


మాగుంట ఇంటి నుంచి బయటకు వస్తున్న బాలినేని

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

'గడచిన 35 ఏళ్లుగా ప్రజాజీవితంలో ఉన్నాం. ప్రజలు మా కుటుంబాన్ని అమితంగా ఆదరిస్తున్నారు. ఇప్పుడు రాజకీయాలను వదలలేం కదా. నా దారి నేను చూసుకుంటా' అని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డికి తేల్చిచెప్పినట్లు తెలిసింది. శుక్రవారం ఒంగోలు వచ్చిన మాగుంటను ఆయన కార్యాలయంలో బాలినేని కలిశారు. వారిద్దరు భేటీలో ఉండగానే దర్శి వైసీపీ అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డి కూడా మాగుంటను కలిశారు. వీరి మధ్య త్వరలో జరగనున్న ఎన్నికల్లో పోటీచేసే అంశంపైనే మంతనాలు జరిగినట్లు సమాచారం.

ప్రస్తుతం వైసీపీ ఎంపీగా ఉన్న మాగుంటకి తిరిగి పార్టీ టికెట్ ఇచ్చే అవకాశం లేదని సీఎం జగన్ తేల్చిచెప్పారు. కొన్ని షరతులు విధించి వాటిని అమలుచేయకపోవటంతో ఎంపీని కలిసేందుకు కూడా సీఎం ససేమిరా అన్నారు. ఎమ్మెల్యే బాలినేని మాగుంట టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేశారు. అయితే చివరికి ఒంగోలులో పేదల స్థలాల భూసేకరణకు ప్రభుత్వం నిధులు ఇచ్చి కొన్ని స్థానాల్లో ఆయన సూచించిన వారికి టికెట్లు ఇవ్వగానే బాలినేని ఒంగోలు నుంచి పోటీచేయటానికి సిద్ధపడిన విషయం తెలిసిందే. మాగుంట స్థానే ఒంగోలు లోక్‌సభ నుంచి పోటీకి రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సూర్యనారాయణరెడ్డి పేరును కూడా పరిశీలనలోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొనేందుకు మాగుంట శుక్రవారం ఒంగోలు వచ్చారు. కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం మాగుంటను ఆయన కార్యాలయంలో బాలినేని కలిశారు. మాగుంట టీడీపీలో చేరే అవకాశం ఉందని, ఆయనకు అవసరమైతే కుమారుడికి కూడా టీడీపీ నుంచి పోటీకి అవకాశం ఇవ్వవచ్చని ప్రచారం జరుగుతోంది. దీంతో మాగుంటను కలిసిన బాలినేని ఈ అంశాలపైనే ప్రధానంగా మాట్లాడినట్లు సమాచారం. మాగుంట టికెట్‌కోసం తాను చేసిన ప్రయత్నాన్ని వివరించిన బాలినేని మీరు సర్దుబాటు ధోరణికి వస్తే వైసీపీ నుంచి పోటీకి అవకాశం ఉందని కూడా చెప్పినట్లు సమాచారం. అయితే మాగుంట ఆత్మగౌరవాన్ని పణంగా పెట్టలేం కదా అని వ్యాఖ్యానించినట్లు ప్రచారం జరుగుతోంది. ఆ సందర్భంగానే ఆయన 91లో తన అన్న రాజకీయాల్లోకి రావటం నుంచి ఇప్పటి వరకు ఒంగోలు లోక్‌సభ ప్రజలు ఇచ్చిన ఆదరణ కానీ పార్టీరహితంగా తన కుటుంబం పట్ల చూపుతున్న అభిమానాన్ని కానీ విస్మరించలేమని అన్నట్లు తెలుస్తోంది. అంతేగాక రాజకీయాలు వదలలేమని కాదు పొమ్మన్నా చూరు పట్టుకుని వేలాడలేమన్న తరహాలో మాట్లాడినట్లు కూడా చెప్తున్నారు. నా దారి నేను చూసుకుంటానని కూడా తేల్చిచెప్పినట్లు సమాచారం.

సీఎం దగ్గరకు తీసుకెళ్లేది ఎవరు?

కొంత సమయం తర్వాత దర్శి నుంచి పోటీచేయబోతున్న మాజీఎమ్మెల్యే బూచేపల్లి కూడా వచ్చి వారిని కలిశారు. ఆయన కూడా మీరుండాలన్నా అని మాగుంటను కోరగా 'నేను చెప్పదలచుకున్నదంతా చెప్పాను అంతకన్నా ఎక్కువ మనం మాట్లాడుకోవటం అనవసరం' అని మాగుంట అన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. దీంతో ఇటీవల నరసరావుపేట పరిధిలోని వైసీపీ ఎమ్మెల్యేలు ఎంపీ కృష్ణదేవరాయల టికెట్ కోసం సీఎం జగన్ వద్దకు వెళ్లిన అంశం కూడా ప్రస్తావనకు వచ్చింది. అయితే సీఎం తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకోకపోవటంపై కూడా వారి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. ఒకదశలో మాగుంట కోసం సీఎం వద్ద నా ప్రయత్నం నేను చేశా.. ఇక మీవంతే ఉందని బూచేపల్లిని ఉద్దేశించి బాలినేని వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. తదనుగుణంగా ఒంగోలు లోక్‌సభ పరిధిలో ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీచేసే వారు మరోసారి సీఎంను కలిస్తే ఎలా ఉంటుందని కూడా మాగుంటతో సంబంధం లేకుండా బాలినేని, బూచేపల్లి అనుకున్నట్లు సమాచారం. అయితే ఇప్పటికే బాలినేని తన ప్రయత్నం తాను చేసి విఫలం చెంది ఉన్నందున ఆయన ఎంతవరకు మరోసారి ముందుకెళ్తారనే విషయం సందిగ్ధంగా మారింది. దీంతో మరోసారి సీఎంను కలవాలంటే అందుకు ఎవరు నాయకత్వం వహించాలనే విషయంపై ఈ భేటీల అనంతరం నాయకుల మధ్య ఫోన్ చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. సీఎం జగన్ వైఖరి స్పష్టంగా ఉన్నందున అందుకు నాయకత్వం వహించేందుకు బాలినేని మినహా ఎవరూ సిద్ధపడటం లేదని కూడా తెలుస్తోంది.

కుమారుని కోసం వ్యూహాత్మక అడుగులు

కాగా ఈసారి తన కుమారుడు రాఘవరెడ్డి పోటీలో ఉంటాడని గతంలోనే మాగుంట ప్రకటించి ఉన్నారు. వైసీపీ నుంచి కుమారునికి అవకాశం ఇవ్వమని ఏడాదిన్నర క్రితమే సీఎం జగన్ కోరి ఉన్నారు. ప్రస్తుతం కూడా పార్టీ ఏదైనా కుమారుడిని రంగంలోకి తేవాలన్న ఆలోచనలోనే ఆయన దృఢంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల రాఘవరెడ్డి లోక్‌సభ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో వ్యక్తిగత పర్యటనలు సాగించారు. ఆ సందర్భంగా కొందరు నాయకులను ఆయన కలిశారు. ఆయా ప్రాంతాల్లో మాగుంట అనుచరులుగా ఉన్నవారు ప్రత్యేకించి ప్రస్తుతం ఎమ్మెల్యే అభ్యర్థులుగా రంగంలోకి వచ్చిన వారికి కాస్తంత దూరంగా ఉన్న నాయకులు రాఘవరెడ్డిని కలిసిపోవటం విశేషం. అంతేగాక దర్శిలో తనను కలిసిన నాయకులతో రాఘవరెడ్డి తాను పోటీలోనే ఉండబోతున్న విషయాన్ని స్పష్టంగా చెప్పారు. అయితే పార్టీ ఏదనే విషయాన్ని తేల్చిచెప్పలేదు. ఇంకోవైపు టీడీపీ అవసరమైతే తండ్రీకొడుకులను ఒంగోలు, నెల్లూరు లోక్‌సభల నుంచి పోటీచేయమని సూచించినట్లు కూడా సమాచారం. కుమారుని భవిష్యత్తు దృష్ట్యా ఎక్కడ ఎలా పోటీచేయాలనే విషయంపై ఇంకా మాగుంటకు స్పష్టత రాలేదని తెలుస్తోంది. టీడీపీ నుంచి పోటీచేయాల్సి వస్తే మాగుంట ఎంపీ స్థానానికి, ఆయన కుమారుడు అసెంబ్లీకి పోటీచేసే అవకాశం కూడా లేకపోలేదని అంటున్నారు. ఆ పరిస్థితే వస్తే దర్శి నుంచి పోటీచేసేందుకు మాగుంట కుటుంబం మొగ్గు చూపొచ్చన్న భావన వ్యక్తమవుతోంది. ఎలాగైనా మాగుంటను రాబట్టుకోవాలన్న ఆలోచనలో ఉన్న టీడీపీ నాయకులు పార్లమెంటు, అసెంబ్లీ స్థానం రెండింటిలోను అవకాశం ఇచ్చే చాన్స్ లేకపోలేదని పరిశీలకుల అంచనా. ప్రస్తుతం ఈ అంశం టీడీపీ శ్రేణులకన్నా వైసీపీ నాయకుల్లోనే చర్చనీయాంశం కావటం విశేషం.

పర్చూరు వైసీపీలో హైడ్రామా

ఆమంచి పలాయనం
భరత్‌ను పిలిచి మాట్లాడిన జగన్
నాలుగు పేర్లపై సర్వే ప్రారంభం
మీరు సహకరిస్తే ఆమంచే వస్తాడంటూ
అసమ్మతి నేతలతో మంతనాలు

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

పర్చూరు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి వ్యవహారంలో హైడ్రామా ఆరంభమైంది. సీఎం జగన్ ఏరికోరి తెచ్చుకున్న ఆమంచి కృష్ణమోహన్ అకస్మాత్తుగా తాను పర్చూరు నుంచి పోటీచేయనని చేతులెత్తేయటంతో సమస్య మొదటికొచ్చింది. దీంతో ప్రత్యామ్నాయ చర్యలపై అధిష్ఠానం దృష్టిసారించింది. తదనుగుణంగా అక్కడ హైడ్రామా కొనసాగుతుండటం విశేషం. తాను పర్చూరులో పోటీచేయను.. చీరాలలో పోటీచేస్తానని అనుచరులకు ఆమంచి వెల్లడించగా అనంతరం ఆయనతో అధిష్ఠానం నాయకులు మాట్లాడిన దాఖలాలు లేవు. ఇదే సమయంలో సీఎంఓ నుంచి వచ్చిన పిలుపుతో గతంలో వైసీపీ ఇన్‌చార్జిగా పనిచేసిన గొట్టిపాటి భరత్ గురువారం తాడేపల్లిలో సీఎం జగన్‌ను కలిశారు. పర్చూరులో పోటీచేసేందుకు సిద్ధమేనా అంటూ జగన్ ప్రశ్నించగా తనదైన శైలిలో భరత్ సమాధానం చెప్పినట్లు తెలిసింది. అన్నిరకాల పరిస్థితులపై అధ్యయనం చేసి మూడు నాలుగు రోజుల్లో తన నిర్ణయాన్ని తెలియజేస్తానని భరత్ చెప్పినట్లు తెలిసింది. ఇదేసమయంలో గురువారం సాయంత్రం నియోజకవర్గంలోని ముఖ్యమైన నాయకులకు ఐప్యాక్ ప్రతినిధులు ఫోన్లు చేసి అభిప్రాయాలు తెలుసుకోవటం ప్రారంభించారు. పార్టీ అభ్యర్థిగా భరత్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రామనాథంబాబు, దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్, ఒంగోలులో రవిప్రియ మాల్ అధినేత రవిశంకర్‌లలో మీరు ఎవరిని సిఫార్సు చేస్తారని అడగటం విశేషం. దీంతో నియోజకవర్గానికి కొత్త ఇన్‌చార్జి రాబోతున్నాడంటూ వైసీపీ శ్రేణుల్లో ప్రచారం ప్రారంభమైంది. అదే సమయంలో మరోవైపు ఐప్యాక్‌లోని ముఖ్య ప్రతినిధి ఒకరు నియోజకవర్గంలో ఆమంచిని వ్యతిరేకిస్తున్న నాయకులతో ఫోన్‌లో మాట్లాడారు. మీకు పాత్ర అండగా ఉంటుంది, ఇప్పటికి ఎదురైన సమస్యలను పరిష్కరించుకోండి.. భవిష్యత్తులో సమస్యలు రాకుండా చూస్తారని చెబుతూ ఆమంచిని రంగంలోకి తెస్తే మీరు మద్దతిస్తారా? అని అడుగుతున్నట్లు సమాచారం. దీనిపై అసమ్మతి నాయకులు స్పష్టంగానే ఆయనకు సహకరించలేమని చెప్పినట్లు తెలుస్తోంది. అటు ఆమంచి తాను పర్చూరులో పోటీ చేయనని అనుచరులకు చెప్పటం, ఇటు భరత్‌ను పిలిచి జగన్ మాట్లాడటం, మరోవైపు నాలుగు పేర్లపై సర్వే ప్రారంభించటం మధ్యలో ఆమంచి వ్యతిరేక వర్గీయులతో మంతనాలు కూడా మొదలవటంతో పర్చూరు వైసీపీ శ్రేణుల్లో అయోమయ స్థితి నెలకొంది. దీంతో అధిష్ఠానం డ్రామాకు తెరలేపిందన్న భావన వ్యక్తమవుతోంది. కాగా అందిన సమాచారం మేరకు చిలకలూరిపేట ప్రాంతానికి చెందిన కమ్మ సామాజికవర్గంలోని ఒక వ్యాపారి కూడా పర్చూరు వైపు దృష్టిసారించి కొందరు నాయకులకు టచ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది.

మునిసిపల్ కమిషనర్ల బదిలీ

ఇతర జిల్లాలకు ఒంగోలు, చీమకుర్తి, గిద్దలూరు కమిషనర్లు
త్వరలో ఎన్నికల నేపథ్యంలో స్థానచలనం

ఒంగోలు (కార్పొరేషన్), జనవరి 26 : త్వరలో సాధారణ ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రభుత్వం 92మంది మునిసిపల్ కమిషనర్లను బదిలీ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు జిల్లాలోని ఒంగోలు కార్పొరేషన్‌తోపాటు, చీమకుర్తి, గిద్దలూరు మునిసిపల్ కమిషనర్లను ఇతర జిల్లాలకు బదిలీ చేశారు. ఈ ఏడాది జూన్ 30లోపు ఒకేచోట మూడేళ్ల పదవీ కాలం పూర్తిచేసుకున్న అధికారులను బదిలీ చేస్తూ పురపాలక శాఖ చర్యలు చేపట్టింది. అందులోభాగంగా ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనరు ఎం.వెంకటేశ్వరరావును డీఎల్‌డీఓ(పీఆర్ అండ్ ఆర్డీ)కి బదిలీ చేయడంతోపాటు డిప్యుటేషన్‌పై వైఎస్సార్ తాడిగడప మునిసిపల్ కమిషనరుగా నియమించారు. కాగా ఒంగోలుకు తెనాలి కమిషనరుగా పనిచేస్తున్న ఎం.జశ్వంత్‌రావును నియమించారు. చీమకుర్తి నగరపంచాయతీ కమిషనరు ఫజులుల్లాను ఆత్మకూరు కమిషనరుగా బదిలీ చేశారు. అక్కడకు నుడా ఏఓగా విధులు నిర్వర్తిస్తున్న ఎస్. ఈశ్వర్‌రాజును నియమించారు. అలాగే ఇప్పటివరకు గిద్దలూరు కమిషనరుగా ఉన్న రామకృష్ణయ్యను వైఎస్సార్ జిల్లా ఎర్రగుంట్ల నగర పంచాయతీ కమిషనరుగా బదిలీ చేశారు. గిద్దలూరుకు నెల్లూరు జిల్లా నాయుడుపేట కమిషనరు వి.శ్రీనివాసరావును నియమించారు. వీరితోపాటు ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ సెక్రటరీ శ్రీలక్ష్మిని నెల్లూరు సెక్రటరీగా, ఇక్కడ ఏఓగా విధులు నిర్వరిస్తున్న ఎం.అంజయ్యను పుట్టపర్తి మునిసిపల్ కమిషనరుగా నియమించారు.

తెలుగు ప్రొఫెషనల్ వింగ్ సభ్యుల నియామకం

చీరాల, జనవరి 25: స్థానిక టీడీపీ కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గ తెలుగు ప్రొఫెషనల్ వింగ్ ప్రతినిధులను నియమించారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎంఎం కొండయ్య కుమారుడు గౌరీఅమర్‌నాథ్ నియమితులైనవారిని పార్టీ శ్రేణులకు పరిచయం చేశారు. ఉదయం నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎంఎం కొండయ్య జాతీయజెండాను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఓటమి భయంతో మల్లగుల్లాలు

గిద్దలూరు, మార్కాపురం ఎమ్మెల్యేలతో మంతనాలు
పరస్పరం మారాలని సూచన

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

ఓటమి భయంతో వైసీపీ అధిష్ఠానం అభ్యర్థుల ఎంపికపై నిలకడలేని విధానాలతో మల్లగుల్లాలు పడుతోంది. తాను పోటీచేయనని ప్రకటించిన గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు, మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డిలతో శుక్రవారం సాయంత్రం మరోసారి మంతనాలు ప్రారంభించారు. వారిద్దరితో విడివిడిగా భేటీ అయిన అధిష్ఠానంలోని ముఖ్యనాయకులు కొందరు అన్నాను మార్కాపురంలో, నాగార్జునరెడ్డిని గిద్దలూరులో పోటీచేయమని సూచించినట్లు తెలిసింది. కాగా తన పరిస్థితిని ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి క్షుణ్ణంగా వివరించటంతో అర్థం చేసుకున్న నాయకులు సోమ, మంగళవారాల్లో సీఎం జగన్‌తో మాట్లాడి తుది నిర్ణయం తీసుకుందామని చెప్పినట్లు సమాచారం. ఎన్నికల్లో పోటీచేయనని ఎమ్మెల్యే రాంబాబు ప్రకటించిన తర్వాత గిద్దలూరు అభ్యర్థికోసం అనేకమందిని పరిశీలించారు. ఒకదశలో నాగార్జునరెడ్డిని అటు పంపాలని చూసినా ఆయన చెప్పిన వివరణతో సీఎం ఏకీభవించి ఆయనను మార్కాపురంలోనే పోటీకి సిద్ధం కావాలని సూచించారు. ఆ తర్వాత గిద్దలూరు నుంచి స్థానికుడైన రెడ్డికి అవకాశం ఇవ్వాలని కుస్తీపట్టారు. కంభానికి చెందిన లింగారెడ్డికి దాదాపుగా టికెట్ ఖరారైనట్లు చెప్పేశారు. అయితే అనుకోని విధంగా రాంబాబు తరపున ఆయన కుమారుడు రంగంలోకి వచ్చి మార్కాపురం నుంచి పోటీకి తాము సిద్ధమని అధిష్ఠానానికి సమాచారం పంపినట్లు తెలిసింది. ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని ద్వారా కూడా ఆయన సమాచారం పంపారు. గిద్దలూరులో వైసీపీకి వ్యతిరేక గాలి వీస్తుందన్న సంకేతం తాజా సర్వేలోను స్పష్టమైంది. ఎమ్మెల్యే రాంబాబు పోటీ చేయనని ప్రకటించి ఇప్పుడు మార్కాపురం వెళ్లేందుకు సిద్ధపడటంలోను అదే కారణమని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం వైసీపీ ముఖ్యనాయకులు సజ్జల, సీఎంఓ ముఖ్య కార్యదర్శి ధనుంజయరెడ్డి, విజయసాయిరెడ్డిలు ఇద్దరు ఎమ్మెల్యేలతో విడివిడిగా మాట్లాడారు. తొలుత రాంబాబుతో వారు మాట్లాడారు. అధిష్ఠానం తప్పదంటే మార్కాపురం నుంచి పోటీకి తాను సిద్ధమని ఆయన చెప్పినట్లు తెలిసింది. ఆ తర్వాత నాగార్జునరెడ్డితో మాట్లాడారు. మార్కాపురం నియోజకవర్గంలో మనకు స్పష్టమైన ఆధిక్యం ఉన్న విషయం ఐప్యాక్ సర్వేలో తేటతెల్లమైందని గుర్తుచేసి తనకు ఉన్న విజయావకాశాలను మరోసారి వివరించినట్లు తెలిసింది. ఇప్పుడు మళ్లీ బదిలీల ద్వారా ఇబ్బందిపెట్టవద్దని కోరారు. ఆ తర్వాత రాష్ట్ర నాయకులు సోమ, మంగళవారాల్లో వచ్చి జగన్‌ను కలవాలని మీరు చెప్పేది విన్న తర్వాత జగన్ తీసుకునే నిర్ణయమే ఫైనల్ అని చెప్పినట్లు తెలిసింది. ఈ తాజా పరిణామాలతో ఆ రెండు నియోజకవర్గాల్లోని వైసీపీ శ్రేణుల్లో మరింత గందరగోళ వాతావరణం నెలకొంది.

ఎస్సీ, ఎస్టీ సెల్ సీఐగా భూషణం

9 మంది ఎస్సైలు బదిలీ

ఒంగోలు(క్రైం), జనవరి 26: ప్రస్తుతం రేంజి వీఆర్‌లో ఉన్న వి.భూషణంను ఎస్సీ, ఎస్టీ సెల్ సీఐగా నియమిస్తూ ఎస్పీ మలికగర్గ్ ఉత్తర్వులు జారీచేశారు. అదేవిధంగా తొమ్మిది మంది ఎస్ఐలను లూప్‌లైన్ పోస్టులకు బదిలీ చేస్తూ ఆదేశాలిచ్చారు. ఎస్ఎన్‌పాడు ఎస్ ఐ ఆంజనేయులు, పొదిలి ఎస్సై జి.వెంకటసైదులు, ఒంగోలు వన్‌టౌన్ ఎస్ఐ ఎల్.సంపత్ కుమార్‌లను వీఆర్‌కు పంపారు. అద్దంకీడు ఎస్ఐ వి.నాగేశ్వరరావును దిశ స్టేషన్‌కు బదిలీ చేశారు. దిశలో పనిచేస్తున్న ఎస్‌కె.రజియాసుల్తానాబేగంను డీసీఆర్‌బీకి బదిలీ చేశారు. చీమకుర్తి లో పనిచేస్తున్న జి.రామిరెడ్డి, ఎస్‌హెచ్ స్క్వాడ్‌లో ఉన్న ఎస్.కమ లాకర్‌లను డీసీఆర్‌బీకి బదిలీ చేశారు. వీఆర్‌లో ఉన్న ఎస్.శా రాకుమారి, సీసీఎస్‌లో ఉన్న జె.కృష్ణుడును పీసీఆర్‌కు బదిలీ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఎస్పీ ఉత్తర్వులు జారీచేశారు.

తెల్లరాయి తరలిస్తున్న టిప్పర్‌తోపాటు జేసీబీ స్వాధీనం

పీసీపల్లి, జనవరి 26 : అనుమతులు లేకుండా అక్రమంగా తెల్లరాయిని వెలికి తీస్తున్న యంత్రాలను మైనింగ్, ఫారెస్ట్ అధికారులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. అధికారులు తెలిపిన వివరాల మేరకు... మండలంలోని మురుగుమ్మి గ్రామ అడవి పేరంటాలమ్మ సమీపంలో అక్రమంగా తెల్లరాయిని తీస్తున్నారని మైనింగ్, అటవీశాఖ అధికారులకు ఫిర్యాదులు వెళ్లాయి. ఇరు శాఖల అధికారులు తమ సిబ్బందితో క్వారీయింగ్ జరుగుతున్న ప్రాంతానికి వెళ్లగా అక్కడ జేసీబీ, టిప్పర్‌లు కనిపించాయి. వాటిని స్వాధీనం చేసుకున్న అధికారులు పోలీసుస్టేషన్‌కు తరలించారు. క్వారీపై దాడిచేసిన వారిలో మైనింగ్ ఏడీ రవివర్మ, సబ్‌డీఎఫ్‌వో శ్రీనివాసులు, డీఆర్వో నాయక్ ఉన్నారు.

మోటార్‌సైకిళ్లు ఢీ.. వ్యక్తికి తీవ్ర గాయాలు

దొనకొండ, జనవరి 26 : మోటార్‌సైకిళ్లు ఢీకొనడంతో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన దొనకొండలోని ప్రధాన రహదారిలోని గ్రోమోర్ సెంటర్ సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. అందిన వివరాల మేరకు... దొనకొండ వీరవెంకటాపురానికి చెందిన మాలపోలు వెంకటయ్య రోడ్డు పక్కనే ఉన్న వెల్డింగ్ షాపు వద్ద పని ముగించుకొని వాహనం వెనక్కి మళ్లిస్తుండగా, ఇండ్లచెరువు గ్రామ పాఠశాలలో ఉపాధ్యాయుడు కోటేశ్వరరావు ద్విచక్ర వాహనంపై దర్శి వెళ్తున్నాడు. ఈ క్రమంలో ఉపాధ్యాయుడు కోటేశ్వరరావు వెంకటయ్య వాహనాన్ని ఢీకొట్టాడు. దీంతో వెంకటయ్య కుడికాలు విరిగి తీవ్ర గాయాలయ్యాయి.

చీమకుర్తి కమిషనర్, ఎస్ఐలు బదిలీ

- నూతన కమిషనర్‌గా ఈశ్వరరాజు
- సీఐ పోస్టు కోసం ముగ్గురు పోటీ

చీమకుర్తి, జనవరి 26 : త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో అధికారుల బదిలీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. చీమకుర్తి మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజూలుల్లా నెల్లూరు జిల్లా ఆత్మకూరుకు బదిలీ కాగా, నెల్లూరు అర్బన్ డవలెప్‌మెంట్ అథారిటీలో పనిచేస్తున్న ఈశ్వరరాజును ఇక్కడకు బదిలీ చేశారు. ఇక చీమకుర్తి పోలీస్‌స్టేషన్ అప్‌గ్రేడ్ కావటంతో ఇప్పటివరకూ ఎస్‌హెచ్‌వోగా పని చేస్తున్న ఎస్ఐ రామిరెడ్డిని డీసీఆర్‌బీకి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా చీమకుర్తి స్టేషన్ తొలి సీఐగా ఎవరు నియమితులవుతారనే విషయంపై ఉత్కంఠ నెలకొంది. జిల్లాలోనే హాట్‌స్టేషన్‌గా భావించే గెలాక్సీపురంగా పిలుచుకొనే చీమకుర్తి పోలీస్‌స్టేషన్‌కు సీఐగా రావటానికి ముగ్గురు సీఐలు తీవ్రంగా పోటీపడుతున్నారు. గుంటూరు జిల్లాలో పనిచేస్తున్న ఆంజనేయరెడ్డి, డీసీఆర్‌బీలో పనిచేస్తున్న దుర్గాప్రసాద్, జిల్లాలోనే పనిచేస్తున్న శివరామకృష్ణారెడ్డి తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఈ స్టేషన్ ఎస్ఐగా దర్శిలో పనిచేస్తున్న కృష్ణయ్య నియామకం దాదాపు ఖాయమైనట్లు సమాచారం.

ముగిసిన షటిల్ పోటీలు

నాగులుప్పలపాడు(ఒంగోలురూరల్), జనవరి 26 : ఉప్పుగుండూరులో ఈనెల 24 నుంచి జరుగుతున్న జిల్లాస్థాయి షటిల్ పోటీలు శుక్రవారంతో ముగిశాయి. ఈ పోటీలలో ప్రథమ విజేతలకు లోకేశ్ టీమ్ ఒంగోలు వారికి రూ.4116, ద్వితీయ విజేత షటిల్ ఫ్రెండ్స్ ఉప్పుగుండూరు టీమ్‌కు రూ.3116, మూడో విజేత కిరణ్ టీమ్ వేటపాలెం వారికి రూ.2116, నాల్గో విజేత షటిల్ ఫ్రెండ్స్ ఉప్పుగుండూరు టీమ్‌కు రూ.1516, ఐదో విజేత సూర్యటీమ్ చీరాల రూ.1116 నగదు బహుమతులను అందజేశారు.

వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు



అద్దంకి తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న తహసీల్దార్ సుబ్బారెడ్డి, తదితరులు

చీరాల, జనవరి 26: గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం పలు ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల వద్ద ఘనంగా జరుపుకున్నారు. జాతీయ జెండాను ఎగురవేశారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయం వద్ద నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే బలరాం పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు అంకితభావంతో కూడిన సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందాలని చెప్పారు. ముందుగా అధికారులు జెండా ఎగురవేశారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రశంసాపత్రాలను ఎమ్మెల్యే బలరాం, ఆర్డీఓ సరోజిని అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రభాకరరావు, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్‌చైర్మన్ జైసన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సెయింట్‌ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. చీరాల శ్రీగౌతమి విద్యాసంస్థల్లో జాతీయజెండాను ఎగురవేశారు.

అద్దంకిలో.. అద్దంకి, జనవరి 26: గణతంత్ర వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. అద్దంకిలోని కోర్టు భవనాల సముదాయంలో న్యాయాధికారులు బాబునాయక్, బుజ్జప్ప లు, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ సుబ్బారెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ శ్రీనివాసులు జాతీయ జెండా ఆవిష్కరించగా, చైర్‌పర్సన్ ఎస్తేరమ్మ, వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనిమిరెడ్డి హాజరయ్యారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

పర్చూరులో.. పర్చూరు, జనవరి 26: గణతంత్ర దినోత్సవ వేడుకలను పర్చూరులో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంచిపెట్టారు. కోర్టు భవనాల సముదాయంలో జూనియర్ సివిల్ న్యాయాధికారి శాంతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొల్లా నరేంద్రకుమార్, న్యాయవాదులు పాల్గొన్నారు. తహసీల్దార్ సంధ్యశ్రీ, ఎంపీపీ మేకా ఆనందకుమారి, ఎంపీడీవో ప్రద్యుమ్నకుమార్, ఎస్సై రవి శంకర్‌రెడ్డి, ఎంఈవో వెంకట్రామయ్య ఆయా కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. శారదా హైస్కూల్, శాతవాహనా హైస్కూల్, ఆక్స్‌ఫర్డ్, ఎస్ఎఫ్ఎస్ ఇంగ్లీషు మీడియం పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు వేడుకగా జరిగాయి.

బల్లికురవలో.. బల్లికురవ, జనవరి 26: మండలంలోని అన్ని గ్రామాలలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ప్రభుత్వ పాఠశాలల్లో జెండా వందనం చేసి విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేశారు. ఉప్పుమాగులూరు ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఏడుకొండలు తదిత రులు పాల్గొన్నారు.

పంగులూరులో.. పంగులూరు, జనవరి 26: మండలంలో శుక్రవారం 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ పద్మావతి, సూపరింటెండెంట్ తానికొండ రమేష్, హెచ్ఎం రమాదేవి ఆయా కార్యాలయాల వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆయా శాఖల అధికారులు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, పంచాయతీల వద్ద కార్యదర్శులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రాయిణి ప్రమీల, మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చినగంజాంలో.. చినగంజాం, జనవరి 26: మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. తహసీల్దార్ పి.పార్వతి, ఇన్‌చార్జ్ ఎంపీడీవో ఎస్.వేణుగోపాలకృష్ణమూర్తి, బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ రేపాక మంగతయారు ఆయా కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి మందిరం ఆవరణలో మండల ఆర్యవైశ్య సంఘం, వాపవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. వాపవి వనితా క్లబ్ సభ్యులు స్థానిక వాల్మీకిసేవా సంఘంలోని వృద్ధులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో హెచ్ఎంలు, పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.



పర్చూరు కోర్టు భవనాల సముదాయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న న్యాయాధికారి శాంతి

ఇంకొల్లులో.. ఇంకొల్లు, జనవరి 26: స్థానిక మండల కార్యాలయాల ఆవరణలో ఎంపీపీ బండారు అనూష, రోటరీగంగ భవనం వద్ద డాక్టర్ రాజగోపాల్‌రావు, పోలీసుస్టేషన్‌లో ఎస్సై నయాబ్ రసూల్, బాలికోన్నతపాఠశాలలో హెచ్ఎం ఉదయకుమారి జాతీయ జండాను ఎగురవేశారు. రోటరీగంగ వద్ద కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కరి కమలేశ్వరరావు, జెట్టి స్వామి, సోమేపల్లి రామ్మోహనరావు, మద్దినేని, పి.రామ్మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

సంతమాగులూరులో.. సంతమాగులూరు, జనవరి 26: మండలంలోని గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీపీ ఎనుబర్ల యలమంద, ఎంపీడీవో ఎం. కోటేశ్వరరావు, ఎస్ఐ శివకుమార్, సీడీపీవో సుధ, ఏఈ దీపక్, ఎంఈవో వేమవరపు కోటేశ్వరరావు ఆయా కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు.

మేదరమెట్లలో.. మేదరమెట్ల, జనవరి 26: గణత్రంత దినోత్సవ సందర్భంగా మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జండాను ఆవిష్కరించారు.శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో సురేష్‌బాబు, జడ్పీటీసీ తుళ్ళూరి వెంకటరమణ, ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి సమక్షంలో జాతీయజండా ఆవిష్కంచి జండా వందనం గావించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ బి.సుశీల జాతీయ జండాను ఎగురవేశారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బందితో పాటు ఎంఈవో ఎల్.పున్నయ్య, మండల సర్వేయర్ మహేష్ బాబు, వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

చీరాలటౌన్: చీరాల పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శుక్రవారం గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోర్టు ప్రాంగణంలో సీనియర్ సివిల్ న్యాయాధికారి సుధ జెండా ఆవిష్కరించారు. ప్రతిఒక్కరూ దేశ ఔన్నత్యాన్ని చాటాలని పేర్కొన్నారు.

కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి రెహానా, రెండవ తరగతి మేజిస్ట్రేట్ నరహరి శ్రీనివాసరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్‌బాబు, న్యాయవాదులు సాయిబాబు, రవికుమార్‌రెడ్డి, హేమంత్‌కుమార్, పుల్లయ్య, సత్యన్నారాయణ, మస్తాన్‌రావు, ప్రసాద్, శారద, పద్మిని తదితరులు పాల్గొన్నారు.



చీరాల సెయింట్‌ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన ప్రతినిధులు



కారిశపాడులో జాతీయ జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్ సుశీల



చీరాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న న్యాయాధికారి సుధ



చీరాల: కలెక్టర్ రంజిత్ బాషాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం బలరాం

కలెక్టర్ తేనేటి విందు

చీరాల, జనవరి 26: స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రజాప్రతినిధులకు, అధికారులకు కలెక్టర్ రంజిత్‌బాషా తేనేటి విందు ఏర్పాటుచేశారు. విందుకు హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు పర స్పరం ఆహ్లాదకర వాతావరణంలో ఆప్యాయంగా పలకరించుకున్నారు.

గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను పరస్పరం తెలుపుకున్నారు. విందుకు హాజరైన వారిలో ఎమ్మెల్యేలు కరణం బలరామకృష్ణమూర్తి, కోన రఘుపతి, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, ఎస్పీ వకుల్ జిందాల్, జేసీ చామకూరి శ్రీధర్, వైసీపీ వేమూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ వరికూటి అశోక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

శ్రీరాములు కుటుంబసభ్యులను పరామర్శించిన దగ్గుబాటి దంపతులు



సందిరెడ్డి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దగ్గుబాటి దంపతులు

అద్దంకి, జనవరి 26: ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల కోసం రాజకీయ పార్టీలు వెతుకులాటడం ప్రారంభించటం శుభపరిణామమని మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు అన్నారు. అద్దంకి పట్టణంలో ని కాకాని పాలెంకు చెందిన సందిరెడ్డి శ్రీరాములు ఇటీవల మృతి చెందగా కు టుంబసభ్యులను బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, దగ్గుబాటి వెంకటేశ్వరరావు శుక్రవారం పరామర్శించారు. శ్రీరాములు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

ఈసందర్భంగా వెంకటేశ్వరరావు విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఎన్నికలలో పోటీచేసేందుకు అభ్యర్థులు పోటీ పడేవారని చెప్పారు. ప్రస్తుతం పెరిగిన ఎన్నికల ఖర్చులతో ఆ పరిస్థితి లేకుండా పోయిందన్నారు. సోషల్ మీడియా ప్రభావం పెరగటం సామాజిక విప్లవానికి నాంది అన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై మాట్లాడేందుకు పురందేశ్వరి ఆసక్తి చూపలేదు.

రేపు పంగులూరులో ఎడ్ల పోటీలు

పంగులూరు, జనవరి 26: పంగులూరులో ఈనెల 28న రాష్ట్రస్థాయి పోలురాదా ఎడ్ల పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలకు సంబంధించిన వివరాలతో కూడిన కరపత్రాన్ని శుక్రవారం వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనిమిరెడ్డి స్థానిక నేతలతో కలసి విడుదల చేశారు. వివరాలకు 9010991926, 6303285578 నెంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

కారు బోల్తా.. నలుగురికి స్వల్పగాయాలు

అద్దంకి, జనవరి 26: మండలంలోని చక్రాయపాలెం సమీపంలో కారు బోల్తాపడి నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికుల కథనం మేరకు.. నిజామాబాద్‌కు చెందిన నలుగురు వ్యక్తులు నెల్లూరులోని దర్గా వద్దకు వెళుతున్నారు. ఈక్రమంలో నామ్ రోడ్డులో శాంతినగర్, చక్రాయపాలెం మధ్యలో శుక్రవారం సాయంత్రం కారు అదుపుతప్పి రోడ్డు మార్జిన్‌లో బోల్తా పడింది. స్వల్పంగా గాయపడ్డ కేపీ నాయుడు, షేక్ అమీర్, ఇక్రాముద్దీన్, కలీన్‌ను 108 వాహనంలో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు గిరిజారెడ్డి ఎంపిక

చినగంజాం, జనవరి 26: కొత్తపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని మూలగానివారిపాలెంకు చెందిన కుంచాల గిరిజారెడ్డి జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైనట్లు తైక్వాండో కోచ్ వాటుపల్లి సుబ్రహ్మణ్యం తెలిపారు. నంద్యాలలోని పద్మావతి ఇండోర్ స్టేడియంలో ఈనెల 21, 22 తేదీలలో జరిగిన జూనియర్ విభాగంలో అండర్-55 కేజీల కేటగిరిలో గిరిజారెడ్డి రజిత పతకం సాధించినట్లు సుబ్రహ్మణ్యం తెలిపారు. జూనియర్ విభాగంలో ప్రతిభ చూపి రజిత పతకం సాధించిన గిరిజారెడ్డిని ఫిబ్రవరి 8,9,10 తేదిలలో పాండిచ్చేరిలో జరిగే జాతీయ పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా కొత్తపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం జరిగిన అభినందన సభలో సర్పంచ్ ఆసోది బ్రహ్మారెడ్డి, తైక్వాండో రాష్ట్ర అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎస్‌కే అబ్దుల్ సలాం, శిక్షకులు వి.సుబ్రహ్మణ్యం, సీహెచ్ మణికంఠ, గ్రామ కార్యదర్శి బాబురావు, వెల్ఫేర్ అసిస్టెంట్ సుబ్బారెడ్డి, బిల్ కలెక్టర్ కోకి రమేష్, గ్రామ పెద్దలు గిరిజారెడ్డిని అభినందించారు.

ఉత్తమ సేవలకు పురస్కారం

పంగులూరు, జనవరి 26: 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పంగులూరు ఎంపీడీవో బి.రామాంజనేయులు కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. విధి నిర్వహణలో అందించిన సేవలకు గుర్తుగా ఎంపీడీవో రామాంజనేయులు, కొప్పెరపాడు పంచాయతీ కార్యదర్శి ఎస్వీ మాధవిలకు కలెక్టర్ రంజిత్ బాషా శుక్రవరం బాపట్లలో జరిగిన గణతంత్ర వేడుకలలో ప్రశంసాపత్రం అందజేశారు.

పంగులూరు మండలం రేణంగివరం ఎస్ఐ తిరుపతిరావు పురస్కారం లభించింది. విధి నిర్వహణలో అందించిన సేవలను గుర్తించి ఉత్తమ ఎస్ఐగా ఎంపికచేశారు. శుక్రవారం బాపట్లలో జరిగిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ రంజిత్ బాషా, ఎస్పీ వకుల్‌జిందాల్ ద్వారా ప్రశంసాపత్రం అందుకున్నారు.

చినగంజాం: మండలంలోని చినగంజాం, సంతరావూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఎస్.విజయభాస్కరరావు, కోట్ల కీర్తిసరోజ్ ప్రశంసా పత్రాలను అందుకున్నారు. రిపబ్లిక్‌డే సందర్భంగా బాపట్లలోని పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ వైద్య సేవలు అందించినందుకుగాను డాక్టర్ విజయభాస్కరరావు, కీర్తిసరోజ్‌లకు కలెక్టర్ పి.రంజిత్ బాషా ప్రశంసాపత్రాలను అందజేశారు. 104 డీఈవో పొదిలి రాఘవకు కలెక్టర్ ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ప్రశంసా పత్రాలు అందుకున్న వైద్యాధికారులు, రాఘవకు సంతరావూరు, చినగంజాం పీహెచ్‌సీ డాక్టర్లు పి.సాయిశ్రీ చరణ్, బి.నాగేంద్ర, సీహెచ్‌వో యూస్రీరాణి, హెచ్ఎన్ ఎస్.బేబి, సూపర్‌వైజర్లు చిరంజీవి, ఉల్లారాణి, పీహెచ్‌సీల వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

బల్లికురవ: గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా బల్లికురవ తహసీల్దార్ కె.రవిబాబును కలెక్టర్ ఉత్తమ అధికారిగా ఎంపికచేసి ప్రశంసాపత్రాలతో సత్కరించారు. శుక్రవారం బాపట్లలో జరిగిన గణతంత్ర వేడుకలలో తహసీల్దార్ రవిబాబుకు డీఆర్వో వెంకటరమణ ప్రశంసాపత్రాన్ని అందజేసి సత్కరించారు. కొప్పెరపాడు గ్రామ రెవెన్యూ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావును ఉత్తమ వీఆర్వోగా ఎంపికచేసి చీరాల ఆర్డీవో సరోజని, ఎమ్మెల్యే బలరాం అయనను సత్కరించారు.

మేదరమెట్ల: గణతంత్ర దినోత్సవం సందర్భంగా కొరిశపాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సురేష్ బాబుకు కలెక్టర్ పి.రంజిత్‌బాషా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. శుక్రవారం బాపట్లలో నిర్వహించిన వేడుకల్లో కలెక్టర్ రంజిత్‌బాషా, ఎస్పీ వకుల్‌జిందాల్, జాయింట్ కలెక్టర్ శ్రీధర్, అడిషనల్ ఎస్పీ మహేష్ తదితర అధికారుల సమక్షంలో సురేష్‌బాబు ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. డీఆర్‌డీఏ పీడీ చొప్పర కృష్ణ చేతుల మీదుగా ఏపీఎం అనూరాధ, సీసీ సాంబయ్య, అనమనమూరు వీవోఏ ధర్మవరపు రత్నకుమారి ఉత్తమసేవా పురస్కార పత్రాలను అందుకున్నారు. చీరాల రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఆర్డీవో సరోజినీ చేతులమీదుగా ఆర్ఐ రవి కాంత్ ఉత్తమసేవా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

అద్దంకి: పన్నుల వసూలులో అద్దంకి మున్సిపాలిటీ జిల్లా స్థాయిలో ప్రథమస్థానం, రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించారు. ఈనేపథ్యంలో శుక్రవారం బాపట్లలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో కలెక్టర్ రంజిత్‌బాషా, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధుల ద్వారా మేనేజర్ శ్రీదేవి ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈసందర్భంగా మున్సిపల్ పాలకవర్గం, అధికారులు అభినందనలు తెలిపారు.



పంగులూరు: ప్రశంసా పత్రం అందుకుంటున్న ఎంపీడీవో రామాంజనేయులు, రేణంగివరం ఎస్ఐ తిరుపతిరావు



మేదరమెట్ల: ఉత్తమసేవా ప్రశంసాపత్రం అందుకుంటున్న ఎంపీడీవో సురేష్‌బాబు



అద్దంకి: ప్రశంసాపత్రం అందుకుంటున్న మున్సిపల్ మేనేజర్ శ్రీదేవి

ఉత్తమ గ్రంథపాలకునిగా మోహనలక్ష్మీనరసింహాచార్యులు

చినగంజాం, జనవరి 26: స్థానిక శాఖా గ్రంథాలయం గ్రంథపాలకులు ఎ.మోహనలక్ష్మీనరసంహాచార్యులు ఉత్తమ గ్రంథపాలకులుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఒంగోలు పోలీసు పెరేడ్‌గ్రౌండ్‌లో జరిగిన గణతంత్ర వేడుకలలో ప్రకాశం జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ నరసింహాచార్యులకు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. మోహనలక్ష్మీనరసంహాచార్యులకు గ్రంథాలయ జిల్లా చైర్‌పర్సన్ రాచగోర్ల వెంకటుసుశీల, కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి అభినందనలు తెలిపారు.



షర్మిలతో కరచాలనం చేస్తున్న అభిమానులు

ఇసుకదర్శి వద్ద ఆగిన వైఎస్ షర్మిల

కరచాలనం చేసిన అభిమానులు

మార్టూరు , జనవరి 26: పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల శుక్రవారం రాత్రి సుమారు 9గంటల సమయంలో 16వ నెంబరు జాతీయ రహదారిపై మార్టూరు మండల పరిధిలో ఇసుకదర్శి ప్లైఓవర్ దిగిన తరువాత గుంటూరు వైపు నుంచి ఒంగోలు వైపు వెళ్తూ కొద్దిసేపు ఆగారు. ఆమె కారులో కూర్చొని ఉండడం, కారు అద్దాలు కిందకు దించకపోవడంతో కారులో ఉన్న వ్యక్తులు ఎవరో అర్థంకాక స్థానికులు తికమక పడ్డారు.

ఆమె కారు ఆగిన సమీపంలో రోడ్డు పక్కన రెండు టీ స్టెప్‌లు ఉండడంతో అక్కడ ఉన్న ప్రజానీకం ఆసక్తిగా వారి కాన్వాయన్‌ను పరిశీలించారు. అనంతరం కొద్దిసేపు తరువాత కారు అద్దం కిందకు దించిన షర్మిలను గమనించిన స్థానికులు ఆనందంతో ఆమెకు షేకండ్ ఇచ్చి ఫొటోలు దిగారు. ఆమె కారులో కూర్చున ప్పటికి కారు పక్కనే నిలబడి ఫొటోలు దిగారు. విషయం తెలియగానే మండలంలోని ఇసుకదర్శి గ్రామానికి చెందిన పలువురు యువకులు వచ్చి ఆమె కారు వద్ద ఫొటోలు దిగారు. అనంతరం ఆమె కారులో ఒంగోలు వెళ్ళిపోయారు.

అద్దంకి మున్సిపల్ కమిషనర్‌గా అబ్దుల్ రషీద్

అద్దంకి, జనవరి 26: అద్దంకి మున్సిపల్ కమిషనర్‌గా అబ్దుల్ రషీద్‌ను నియమిస్తూ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చాయి. అద్దంకి మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న బి.శ్రీనివాసులును రామచంద్రాపురం కమిషనర్‌గా బదిలీ చేశారు. అద్దంకి కమిషనర్‌గా నూజివీడు మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న అబ్దుల్ రషీద్‌ను నియమించారు.

ఘనంగా ఏలూరి జన్మదిన వేడుకలు



పర్చూరులోని పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ శ్రేణులు



మార్టూరు టీడీపీ కార్యాలయంలో రక్తదానం చేస్తున్న యువకులతో పార్టీ నాయకులు, మార్టూరులో కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే ఏలూరి సోదరి సుబ్బాయమ్మ, నేతలు, పూసూరులో కేక్ కట్‌చేస్తున్న టీడీపీ నాయకులు



పర్చూరు: నూతలపాడు వృద్ధాశ్రమంలో కేక్ కట్‌చేస్తున్న వృద్ధులు

పర్చూరు, జనవరి 26: మండలంలో శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామగ్రామాన తెలుగు తమ్ముళ్ళు కేక్ కట్‌చేసి ఏలూరికి శుభాకాంక్షలు తెలిపారు. ఆలయాలు, మసీదులు, ప్రార్థనా మందిరాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పర్చూరులోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి దాసరి ఉషారాణి, బీసీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోడూరి శేషుబ్రహ్మాచారి, మండల పార్టీ అధ్యక్షుడు షేక్ షంషుద్దీన్, దూళిపల్లి వెంకటస్వామి, పట్టణ పార్టీ అధ్యక్షుడు అగ్నిగుండాల వెంకటకృష్ణారావు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మానం హరిబాబు, మక్కెన శేఖర్‌బాబు ఆధ్వర్యంలో భారీ కేక్ కట్‌చేసి ఏలూరికి శుభాకాంక్షలు తెలిపా రు. అనంతరం పార్టీ కార్యాలయం ప్రాంగణంలో భారీఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కార్యక్రమంలో కొల్లా శ్రీనివాసరావు(ఫ్యాక్టరీ), పోట్రు శోభన్, కొల్లా శివరాం ప్రసాద్, కొండ్రగుంటి శివ నాగేశ్వరరావు, ఎంపీటీసీ కాపు రవిచంద్ర, కొరిటాల సురేష్, మామిడిపాక హరిప్రసాద్, పఠాన్ సమీర్, తులసి శ్రీనివాసరావు, కంచేటి శ్రీహరి, శ్రీరాం వెంకటసుబ్బారావు, పోపూరి శ్రీనివాసరావు, లక్కిపోగు సుమన్, షేక్ బాబు, దండా శ్రీనివాసరావు, చెరుకూరి చింపయ్య, సాంబశివరావు, మేక నాగరాజు, దాశి కిరణ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, విభిన్న ప్రతిభావంతులు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో కేక్‌కట్‌చేసి అభిమానం చాటుకున్నారు. కార్యక్రమంలో కొత్తూరి సు నీత, వేణుబాబు, వాసు, రవి తదితరులు పాల్గొన్నారు. నూతలపాడు వృద్ధాశ్రమంలో తెలుగుదేశం, జనసేన పార్టీల ఆధ్వర్యంలో ఏలూరి జన్మదిన వేడుకల సందర్భంగా వృద్ధులు కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమంలో విన్నకోట సతీష్, షేక్ భాజీమా, కంచేటి శ్రీహరి, విన్నకోట అచ్చయ్య, లలాంద, విన్నకోట అజేయ్, గ్రంధి రాజశేఖర్, గరిపిశెట్టి రాజేష్, తెలగ నేని వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఇంకొల్లులో.. ఇంకొల్లు, జనవరి 26: స్థానిక మండల పార్టీ కార్యాలయం వద్ద పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక తెలుగు దేశం పార్టీ నాయకులు జన్మదిన కేకును కట్ చేశారు. కార్యక్రమంలో వలేరు మార్కు, నాగయ్య, కొల్లూరి రాంబాబు, పంగులూరి హను మయ్య, షేక్ రఫీ, రాజశేఖర్, కొల్లూరి గౌతమ్, బోడా వుల శివయ్య, గుంజి వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

కారంచేడులో.. పర్చూరు, జనవరి 26: కారంచేడు మండలంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఆయా గ్రామాల్లో భారీ ఎత్తున కేకులను కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా కారంచేడు గ్రామ పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కేక్ కట్‌చేసి ఏలూరిపై అభిమానం చాటుకున్నారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్ర మంలో డి.చౌదరి, చాగంటి లక్ష్మీనారాయణ, జాగర్ల మూడి ప్రహ్లాదు, యార్లగడ్డ రత్తయ్య చౌదరి, మంద పాటి సుబ్బారాయుడు, హుస్సేన్ సాహెబ్, పోతిని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కారంచేడులోని పార్టీ కార్యాలయంలో కేక్ కట్‌చేస్తున్న టీడీపీ శ్రేణులు

మార్టూరులో.. మార్టూరు, జనవరి 26: ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావు 47వ జన్మదిన వేడుకలను శుక్రవారం మార్టూరు, యద్దనపూడి మండలాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఇసుకదర్శిలోని క్యాంప్ కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి, ఏలూరి నాగేశ్వరరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శిబిరంలో వైద్యులు 480 మందికి పరీక్షలు నిర్వహించగా, 290 మందిని ఆపరేషన్లకు రిఫర్ చేశారు.

మారుర్టులోని పార్టీ కార్యాలయం వద్ద యువకులు రక్తదానం చేశారు. తదనంతరం నాయకులు కార్యకర్తలు ద్విచక్ర వాహనాలపై భారీగా ర్యాలీగా గన్నవరం రోడ్డు గుండా బొడ్డురాయి సెంటర్‌కు చేరి అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తూర్పు బజారున వినాయకుడి గుడి వద్దకు చేరి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం పార్టీ కార్యాలయానికి చేరుకోగా, ఎమ్మెల్యే ఏలూరి సోదరి సుబ్బాయమ్మ కేక్ కట్ చేశారు. అయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.




చినగంజాం: కేకు కట్ చేస్తున్న టీడీపీ మండల అధ్యక్షుడు వీరయ్య

కార్యక్రమంలో నేతలు తాటి నాగేశ్వరరావు, కామినేని జనార్దన్, షేక్ రజాక్, మిన్నెకంటి రవికుమార్, తేల్రపోలు సాంబశివరావు, శానంపూడి చిరంజీవి, తొట్టెంపూడి భుజంగరావు, కమ్మ శివనాగేశ్వరరావు, రావినేని శ్రీనివాసులు, శివరాత్రి శ్రీను, కామేపల్లి హరిబాబు, గొట్టిపాటి వెంకట్రావు, జాష్టి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

డేగరమూడి గ్రామంలో గురువారం అర్ధరాత్రి గ్రామ పార్టీ అధ్యక్షుడు జాగర్లమూడి ఎనివాసరావు ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేశారు. శుక్రవారం రాత్రి వలపర్ల సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం కంభంపాటి హనుమంతరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. యద్దనపూడి మండలం పూనూరు గ్రామంలో శుక్రవారం రాత్రి 25 కేజీల భారీ కేక్‌ను నాయకులు కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బోయపాటి సాంబశివరావు, బత్తుల కృష్ణవేణి, బత్తుల కోటేశ్వరరావు, మండవ వెంకటేశ్వర్లు, తల్లపునేని సుధాకర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

చినగంజాంలో.. చినగంజాం, జనవరి 26: మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు 47వ జన్మదిన వేడుకలను శుక్రవారం పండుగలా నిర్వహించారు. స్థానిక టీడీపీ మండల పార్టీ కార్యాలయ ఆవరణలో మండల ప్రధాన కార్యదర్శి అజాద్ అధ్యక్షతన జరిగిన సభలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు పొద వీరయ్య కేకు కట్ చేశారు. స్థానిక వాల్మీకి వృద్ధాశ్రయంలోని వృద్ధులకు రగ్గులు పంపిణీ చేశారు. గ్రామ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో 600 మందికి, సోపిరాల రైల్వేగేటు సెంటర్‌లో 600 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కార్యక్రమంలో చినగంజాం గ్రామ పార్టీ అధ్యక్షుడు చెరుకూరి రాఘవయ్య, చినగంజాం, నీలాయపాలెం గ్రామ సర్పంచ్‌లు రాయని ఆత్మారావు, తూమాటి శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ యార్లగడ్డ లక్ష్మి, నాయకులు టి.జయరావు, నక్కల వెంకటనారాయణ, సందు శ్రీనివాసరావు, మోటుమర్రి రామసుబ్బారావు, నరహరి శ్రీనివాసరావు, బెల్లంకొండ రమేష్ బాబు, తాటి రాజశేఖర్, కోట శివరామకృష్ణ, పి.పార్థసారిధి, గంటా చెన్నయ్య, శనగపల్లి వెంకటసుబ్రమణ్యం, తుమ్మల పెంట చిన్నా, షేక్ జిలాని, కె.శ్యాంబాబు, జి.నరసింహారావు, డి.తిరుపతిరావు, కె.విష్ణు, జె.సంధ్యారాణి, వాసవీ వనితా క్లబ్ సభ్యులు, పలు గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





ముష్కరులను తుదముట్టిస్తూ..



అగ్నికి ఎదురెళ్లి..



బ్రిటీష్ హయాంలో దీనస్థితిని కళ్లకు కట్టినట్టు ప్రదర్శిస్తున్న విద్యార్థులు



కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధికార యంత్రాంగం

మదినిండా.. మువ్వన్నెల జెండా!

జిల్లావ్యాప్తంగా 'గణతంత్ర' సంబరం



నెల్లూరు (సాంస్కృతికం) : ఊరూరా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సంబరాలు అంబరాన్నంటాయి. జిల్లా కేంద్రం మొదలు గ్రామస్థాయి వరకు దేశభక్తి ఉప్పొంగింది. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు మువ్వన్నెల జెండాను ఎగుర వేశారు. అలాగే ప్రైవేటు సంస్థలు, వాణిజ్య సముదాయాలు తదితర ప్రాంతాల్లోనూ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి తమ దేశభక్తిని చాటుకున్నారు. జిల్లా కేంద్రమైన నెల్లూరులోని పోలీస్ కవాతు మైదానంలో కలెక్టర్ ఎం.హరినారాయణన్ జాతీయ జెండాను ఎగుర వేసి, పోలీసు వందనం స్వీకరించారు. అనంతరం శాంతి కపోతాలు ఎగురవేశారు. చివరగా విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచిన అధికారులు, ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసాపత్రాలను అందజేశారు. కాగా వివిధ శాఖలు రూపొందించిన శకటాలు సభికులను ఆకట్టుకున్నాయి. అటవీ, వ్యవసాయ, విద్య శాఖ శకటాలు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్నాయి. జాతీయ ఓటరు దినోత్సవ శకటం, గృహ నిర్మాణ శాఖలు ప్రోత్సాహక బహుమతులు అందుకునాయి. మైదానంలో పలు శాఖలు స్టాళ్లను ఏర్పాటు చేసి తమ పనితీరు, బ్రాండ్లను తెలియ జేశాయి. వీటిని కలెక్టర్, ఇతర అధికారులు సందర్శించారు. స్వాతంత్ర్య సమర యోధులైన కేవీ. చలమయ్య, అరుణా చలం జగన్నాథం లను కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, ఎమ్మెల్యే ఆనం రామనారా యణరెడ్డి, ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి, జిల్లా న్యాయాధికారి యామిని, ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, నగర కమిషనర్ వికాస్ మర్మత్, డీఆర్‌ఓ లవన్న తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం కస్తూర్బా కళాక్షేత్రంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అన్ని శాఖల జిల్లా ఉన్నతాధికారులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.



● అలరించిన నృత్య ప్రదర్శనలు

జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు మతసామరస్యం, దేశభక్తితోపాటు స్వాతంత్ర్య సమరం స్ఫూర్తిని నింపే గీతాలతో నృత్య ప్రదర్శనలు, పిరమిడ్స్ ప్రదర్శించి ప్రేక్షకుల జేజేలు అందుకున్నారు. అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులను కలెక్టర్ అభినందించారు.

● పోలీసు శునకాలు భళా!

పోలీసు జాగిలాలు (శునకాలు) ప్రదర్శించిన ప్రతిభా పాటవాలకు అధికారులు, ప్రేక్షకులు అభినందనలు తెలిపారు. కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి సెల్యూట్ చేయడంతోపాటు బాంబును కనిపెట్టడం, సాహసోపేత (హర్డిల్స్) విన్యాసాలు, దొంగలను పసిగట్టి వేటాడటం వంటి విన్యాసాలను ప్రదర్శించాయి. అలాగే అగ్ని మాపక దళం ప్రదర్శించిన విన్యాసం ప్రేక్షకుల్లో ఉత్కంఠను రేపింది.

మైదానంలో భరతమాత వేషధారణలో..



ప్రథమ బహుమతి అందుకున్న అటవీ శాఖ శకటం



పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ హరినారాయణన్

ప్రగతిపథంలో నడిపేందుకు సహకరించండి

● గణతంత్ర వేడుకలో కలెక్టర్ హరినారాయణన్



నెల్లూరు (ఆంధ్రజ్యోతి) : జిల్లాను ప్రగతిపథంలో నడిపించడానికి అందరూ తమవంతు సహకారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ఎం హరినారాయణన్ పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న మహనీయులను నేటితరం స్ఫూర్తిగా తీసుకొని, వారి బాటలో అడుగులు వేయాలని కోరారు. నెల్లూరులోని పోలీసు కవాతు మైదానంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ప్రసంగించారు. ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి, సంక్షేమ పనులు, భవిష్యత్‌లో తీసుకునే చర్యలను ఆయన వివరించారు. 'ప్రస్తుత రబీ సీజన్‌లో 2.55 లక్షల ఎకరాల్లో పంటలు సాగు జరుగుతున్నాయి. మిచౌంగ్ తుఫాన్ కారణంగా 932 హెక్టార్లలో పంట నష్టం జరిగింది. 3822 మంది ఉద్యాన రైతులకు పెట్టుబడి రాయితీ కింద రూ.2.33 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు ప్రతిపాదించాం. ముదివర్తి-ముదివర్తిపాలెం మధ్య పెన్నా నదిపై సబ్ మెర్సిబుల్ కాజ్ వే నిర్మాణ పనులు రూ.93.32 కోట్లతో చేపట్టేందుకు ఆమోదం లభించింది. మర్రిపాడు మండలంలో 397 ఎకరాలను స్థిరీకరించేందుకు చాబోలు రిజర్వాయర్ నిర్మాణానికి రూ.88.47 కోట్లు మంజూ రవగా అందుకు అవసర మైన భూసేకరణ పనులు కొనసాగుతున్నాయి. సోమశిల ఆనకట్ట వద్ద దెబ్బతిన్న ఆప్రాన్ పనులు రూ.117.10 కోట్లతో మొదలయ్యాయి. ఇప్పటి వరకు 25 శాతం పనులు పూర్తయ్యాయి. బోగోలు మండలంలో జువ్వలదిన్నె వద్ద రూ.288.89 కోట్లతో ఫిషింగ్ హార్బర్ నిర్మాణం పూర్తయింది. ఇతర మౌలిక సదుపాయాల నిర్మాణాలు పురోగతిలో ఉన్నాయి. ● నాడు-నేడు రెండో విడత కార్యక్రమం కింద 1376 పాఠశాలల్లో రూ.465.79 కోట్ల అంచనాలతో పనులు జరుగుతున్నాయి. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కింద మొదటి విడత 663 శిబిరాలు ఏర్పాటు చేసి 18.88 లక్షల మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాం. జనవరి నుంచి జూన్ వరకు రెండో విడతలో మరో 724 వైద్య శిబిరాలను ఏర్పాటు చేయనున్నాం. నెల్లూరు నగరానికి సంగం ఆనకట్ట నుంచి రూ.556 కోట్ల అంచనాతో సమగ్ర తాగునీటి సరఫరా పథకం చేపట్టి పనులు పూర్తి చేశాం. శాశ్వత భూహక్కు - భూరక్ష పథకం కింద 737 గ్రామాలకు 325 గ్రామాల్లో రీసర్వే ప్రక్రియ పూర్తయింది. 234 గ్రామాల్లో భూహక్కు పత్రాలను రైతులకు అందజేశాం. ● రామాయపట్నం పోర్టు నిర్మాణానికి కేటాయిం చిన 850 ఎకరాలకుగానూ 765 ఎకరాలను సేకరించి ఒక బెర్తు నిర్మాణం కూడా పూర్తయింది. ఇండస్ట్రియల్ హబ్ నిర్మాణానికి అవసర మైన 4827 ఎకరాలకు 1604 ఎకరాల పట్టా భూమి సేకరణ జరుగుతోంది. నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం కింద జిల్లాలో 86,122 ఇళ్లు మంజూరు కాగా ఇప్పటి వరకు 16019 ఇళ్లు పూర్తయ్యాయి. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.54.17 కోట్లు విడుదల కాగా వాటిని అన్ని గ్రామ పంచా యతీల్లో జమ చేశాం. ● నెల్లూరు నగరంలో 27312 టిడ్కో ఇళ్లు మంజూరు కాగా వాటిలో 4800 ప్లాట్లను లబ్ధిదారులకు అందజేశాం. మిగిలిన 22512 టిడ్కో ఇళ్లల్లో మౌలిక వసతులు కల్పించి ఫిబ్రవరి నెలాఖరు నాటికి లబ్ధిదారులకు అందజేస్తాం. గడప గడపకు మన ప్రభుత్వం పథకం కింద 5235 పనులు రూ.225 కోట్ల అంచనాతో మంజూరయ్యాయి. రూ.100 కోట్ల విలువైన 2444 పనులు పూర్తయ్యాయి' అంటూ కలెక్టర్ జిల్లా ప్రగతి పురోగతిని వివరించారు.



కస్తూరిబా కళాక్షేత్రంలో విద్యార్థుల ప్రదర్శన



కలెక్టర్ హరినారాయణన్ నుంచి అవార్డు అందుకుంటున్న సత్యవాణి, సుస్మిత, పెంచలయ్య



నిర్మలానందబాబా, ఏ. సాలెంరాజు, మందారాణి, ఆర్‌కే.యతిరాజ్



అబ్దుల్ సుభాన్, వై. శ్రీనివాసరావు, ఎం. బాబి, ఎం. నాగేశ్వరమ్మ



కే. రామకృష్ణారెడ్డి, ఏ. శివక్రిష్ణారెడ్డి, వై. రంగనాథ్, ఎస్. సుమాన్



కే.ముత్యాలరావు, ఎం.కాంతికుమార్, సుబ్బారావు, కుమార్



డా.గంగాధర్, హెచ్‌ఎస్ హుస్సేన్‌బాషా, ఆర్. నరిహరరావు, వి. వెంకటేశ్వరరావు



జి. బాలకృష్ణ, డాక్టర్ వెంకటరమణ, బాలమురళీకృష్ణ, మురళీకృష్ణ



శ్రీనివాసులు, గుండ్రాల నరేంద్రబాబు, ఎం. త్రివేణి, మహ్మద్ రియాజ్



స్వప్నసింగ్, కోటేశ్వరరావు, ఎం. శ్రావణి, సుబ్రహ్మణ్యం,



డాక్టర్ బ్రిజిత, సురేష్, రామచంద్రారెడ్డి, శర్మద



శ్రీనివాసులు, సుబ్బరాజు, రామకోటేశ్వరరావు, విజేత

వెంకటగిరి వైసీపీలో అసమ్మతి సెగలు

● అభ్యర్థిని మార్చాలని నాయకుల డిమాండ్.. కుదరదన్న విజయసాయి
● సహకరించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరిక



విజయసాయితో సమావేశమైన వైసీపీ నాయకులు

నెల్లూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : వెంకటగిరి వైసీపీలో అసమ్మతి సెగలు రాజుకున్నాయి. నియోజకవర్గ ఇన్‌చార్జి నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డికి వ్యతిరేకంగా ఆ పార్టీ నాయకులు గొంతు విప్పారు. అభ్యర్థిని మార్చాలని, ఆయనే అభ్యర్థి అయితే సహకరించమని తెగేసి చెప్పారు. అయితే విజయసాయిరెడ్డి అందుకు ససేమిరా అన్నారు. నేదురుమల్లికి సహకరించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఈ నెల 25వ తేదీన వెంకటగిరిలో అసమ్మతి నాయకులను విజయసాయి తాడేపల్లికి పిలిపించుకున్నారు. వెంకటగిరి వైసీపీ కన్వీనర్ ఢిల్లీబాబు, ఎంపీపీ తనుజారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సుధాకర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ దొంతు శారద, రాష్ట్ర చేనేత కార్పొరేషన్ డైరెక్టర్ నక్కా వెంకటేశ్వరరావు, బాలయ్యపల్లి ఎంపీపీ విజయభాస్కర్‌రెడ్డి, వెంకటగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ రావు, రాపూరు ఎంపీపీ ప్రసన్న, జడ్పీ వైస్ చైర్మన్ ప్రసూన, పెంచలకోన మాజీ చైర్మన్ చెన్ను తిరుపాల్‌రెడ్డి, రమణారెడ్డి, కలువాయి జడ్పీటీసీ అనిల్‌రెడ్డి, పలువురు సర్పంచులతోపాటు సైదాపురానికి చెందిన నాయకులు విజయసాయిని కలిశారు. సమావేశంలో రాంకుమార్ ముందు మాట్లాడటానికి నాయకులు ఇష్టపడకపోవడంతో ఆయన్ను మరో గదిలోకి పంపి విజయసాయి ఒక్కరే వారితో మాట్లాడారు. అత్యధికశాతం మంది నాయకులు రాంకుమార్‌రెడ్డి వ్యవహారశైలిపై ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. తామంతా ఆనం వర్గమనే ఉద్దేశంతో తమను పక్కన పెట్టేశారని, ఏమాత్రం విలువ ఇవ్వలేదని వాపోయారు. ఆయన అభ్యర్థి అయితే తాము ఏమాత్రం సహకరించమని, అభ్యర్థిని మార్చితేనే పనిచేస్తామని స్పష్టం చేసినట్లు తెలిసింది. అయితే అభ్యర్థి మార్పు కుదరదని, పార్టీ కోసం సర్దుకొనిపోవాలని విజయసాయి కోరినట్లు తెలిసింది. అలా సర్దుకుపోని పక్షంలో క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించినట్లు సమాచారం. అయితే ఈ హెచ్చరికలను అసమ్మతి నాయకులు లెక్క చేయకపోవడంతో వైసీపీ అధిష్ఠానం వెంకటగిరి అభ్యర్థి విషయంలో పునరాలోచనలో పడినట్లు జోరుగా ప్రచారం నడుస్తోంది.

సరిగ్గా పదేళ్ల క్రితం దిగ్గజాలు కొలువుదీరిన నెల్లూరు కాంగ్రెస్ ఇప్పుడు నాయకత్వమే లేక అచేతనంగా మారిపోయింది. సంప్రదాయ ఓటర్లు, అభిమానులు ఉన్నా జనాకర్షక నాయకత్వలేమితో కాంగ్రెస్ పార్టీ దాదాపుగా మనుగడ కోల్పోయినట్లుగానే కనిపించింది. అయితే మొన్నటి తెలంగాణ ఫలితాలతో కాంగ్రెస్ సజీవంగానే ఉందనే నమ్మకం ఆ పార్టీ శ్రేణుల్లో కలిగింది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా కాంగ్రెస్‌కు పూర్వవైభవం వస్తుందనే ఆశ ఆ పార్టీ నేతల్లో చిగురిస్తోంది. పీసీసీ అధ్యక్షురాలిగా వైఎస్.షర్మిల బాధ్యతలు తీసుకోవడంతో కాంగ్రెస్ అభిమానుల్లో ఆ ధైర్యం మరింత పెరిగింది.

నాటి వైభవం నేడొచ్చేనా!?

✓ సంప్రదాయ ఓటర్లు ఉన్నా నాయకత్వ లేమి!
నేడు పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రాక
పూర్వ వైభవంపై కేడర్‌లో చిగురిస్తున్న ఆశలు

నెల్లూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో రాజకీయ ఉద్దండులందరూ కాంగ్రెస్ పార్టీ నుంచే ప్రాతినిధ్యం వహించారు. నేదురుమల్లి, ఆనం, మేకపాటి కుటుంబాలు కాంగ్రెస్‌తోనే ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నాయి. అయితే, రాష్ట్ర విభజన కారణంగా ప్రజలు కాంగ్రెస్‌కు దూరం కాగా, వైసీపీ ఆవిర్భావంతో నాయకులు ఆ పార్టీలోకి వలస వెళ్లిపోయారు. ప్రస్తుతం ఐదేళ్ల వైసీపీ పాలన చూసిన నాయకులు, కార్యకర్తలు, అట్టడుగు వర్గాలు విసిగిపోయి మళ్లీ కాంగ్రెస్ వైపు చూస్తున్నాయి. తెలంగాణలో సమర్థవంతమైన నాయకత్వంతో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం దక్కినట్లే సమర్థులైన నాయకులు పీసీసీ పగ్గాలు చేపడితే ఇక్కడా పార్టీకి పునరుజ్జీవం వస్తుందని ఆశించారు. సరిగ్గా ఆ సమయంలో వైఎస్సార్ కుమార్తెగా తన ప్రసంగాలతో, పాదయాత్రలో ప్రజలను విశేషంగా ఆకర్షించిన షర్మిల పీసీసీ పగ్గాలు చేపట్టడంతో కాంగ్రెస్ అభిమానుల్లో కొండంత ధైర్యం వచ్చింది.





● ఆమె ఆధారం

కాంగ్రెస్ అభిమానుల ఆశలు నెరవేర్చే బాధ్యత షర్మిల భుజస్కంధాలపై ఉంది. బలమైన అధికార పక్షం, అంతే బలమైన ప్రతిపక్షం ఉన్న రాష్ట్రంలో మూడో ప్రతిపక్ష పార్టీ బలం పుంజుకోవాలంటే సామాన్య విషయం కాదు. ఇప్పటికిప్పుడు సాధ్యపడే పనికాదు. అయితే మనసు పెట్టి ప్రణాళికాబద్ధంగా ప్రయత్నిస్తే కొంత కాలానికి అది సాధ్యం కాకపోదు. ఆ ప్రయత్నంలో తొలుత క్షేత్రస్థాయిలో నాయకత్వాన్ని బలోపేతం చేసుకోవాలి. కాంగ్రెస్ నుంచి వైసీపీలోకి వెళ్లిన నాయకులను తిరిగి పార్టీలోకి ఆకర్షించాలి. శ్రేణుల్లో నమ్మకం కలిగేలా రాష్ట్ర నాయకత్వం ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడాలి. అప్పుడే బలమైన నాయకులు క్షేత్రస్థాయిలో నాయకత్వ పగ్గాలు చేపట్టడానికి ముందుకు వస్తారు. ఊరూరా నాయకులు సిద్ధమైతే ఇక యుద్ధానికి కాంగ్రెస్ సిద్ధమైనట్లే.

● నేతలతో నేడు భేటీ

పీసీసీ చీఫ్‌గా వైఎస్ షర్మిల తొలిసారిగా శనివారం నెల్లూరుకు వస్తున్నారు. నగరంలోని ఇందిరాభవన్‌లో జరిగే నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని జాతీయ రహదారి నుంచి ప్రత్యేక కాన్వాయ్‌లో ఇనమడుగు సెంటర్, ఆత్మకూరు బస్టాండ్, కనక మహల్ మీదుగా ఇందిరాభవన్‌కు మధ్యాహ్నం 2 గంటలకు చేరుకోనున్నారు. షర్మిల వెంట ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్యం ఠాగూర్, మాజీ రాజ్యసభ సభ్యుడు కేవీపీ రామచంద్రరావ్, ఇతర నేతలు డాక్టర్ నీలకం ఠాపురం రఘువీరారెడ్డి, కొప్పుల రాజు, గిడుగు రుద్రరాజు, మేయప్పన్, జేడీ శీలం, సిరివెళ్ల ప్రసాద్, మస్తాన్‌వలి తదితరులు ఉంటారు.

కావలి
కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

వాడవాడలా త్రివర్ణ పతాకం రెపరెపలు

కందుకూరు, జనవరి 26: కందుకూరులో శుక్రవారం మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాలు, విద్యాసంస్థలలో 75వ గణతంత్ర్య దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సబ్ కలెక్టరు కార్యాలయంలో సబ్ కలెక్టరు జి.విద్యాధరి, సబ్ కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ న్యాయాధికారి ఎన్.విజయ్‌బాబు, టీడీపీ కార్యాలయంలో ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆంధ్రకేసరి సేవాసమితి ఆధ్వర్యంలో పట్టణంలోని కోవూరు రోడ్డులో ఉన్న టంగుటూరు ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కావలిటౌన్ : ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో జాతీయ జెండా ఆవిష్కరించగా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్ రెడ్డి, డీఎస్పీ వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్‌లు జెండా వందనం చేశారు. అనంతరం చిన్నారుల నృత్య ప్రదర్శన అలరించింది. కార్యకరమంలో తహసీల్దారు మాధవరెడ్డి, ఏవో, డివిజనల్ సర్వేయర్ ఆర్ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్ రెడ్డి, పింఛనర్ల భవన్ వద్ద సంఘం అధ్యక్షుడు ఆకుల రమణయ్య పీఎస్సాఆర్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయ ప్రాంగణంలో మున్సిపల్ మాజీ చైర్మన్ డాక్టర్ ప్రభాకర్ నాయుడు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో పసుపులేటి వెంకటేశ్వర్లు, లోక్ అదాలత్ సభ్యుడు మాలకొండారెడ్డి పాల్గొన్నారు. శ్రీనివాస కల్యాణ మండపంలో పాఠశాల విద్యార్థులకు దేశభక్తి గీతాలు, నృత్య పోటీలు నిర్వహించారు. సంయుక్త సంస్థ అధ్యక్షుడు సురేంద్ర, డాక్టర్ సతీష్, ఖాదర్‌బాషా పాల్గొన్నారు. రెడ్‌క్రాస్ రక్తనిధి భవనంలో చైర్మన్ రవిప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఆర్డీవో, ఎమ్మెల్యే పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి జెండా ఆవిష్కరించారు. జిల్లా సభ్యుల గంధం ప్రసన్న, కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, కలికి శ్రీహరిరెడ్డి, హరినారపరెడ్డి పాల్గొన్నారు.

కావలి రూరల్ : పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ వెంకటరమణ, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు మాధవరెడ్డి, ఎమ్పీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఆలూరు కొండమ్మ, మహిళ సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం కాంతారావు, 1వ, 2వ, రూరల్ పోలీస్ స్టేషన్‌లో సీఐలు రాజేష్, కొండవీటి శ్రీనివాసరావు, కాటూరి శ్రీనివాసరావు, మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాలల్లో అధికారులు, హెచ్‌ఎంలు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రాఘవులు, ఎమ్పీడీవో ఏవీ క్రిష్ణమోహన్, ఏవో శ్రీధర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

అల్లూరు : తహసీల్దారు చంద్రశేఖర్, ఎంపీపీ దర్శిగుంట శశిరేఖ, ఎంపీడీఓ జ్యోతి, ఎస్ఐ శ్రీనివాసులు రెడ్డి, కమిషనరు ఫణికుమార్‌లు తమతమ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో నీలం సాయికుమార్, ఉస్మాన్ షరీఫ్, గుమ్మడి సురేంద్ర, ఎంఈవోలు, విశ్రాంత ఉపాధ్యాయులు కొప్పు శ్రీనివాసులు పాల్గొన్నారు. నార్తుమోపూరు శ్రీచైతన్య విద్యాసంస్థల్లో కరస్పాండెంట్ శివకుమార్, డైరెక్టర్ ఖాజారంతుల్లాలు, రామకృష్ణా విద్యాసంస్థలు, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాలు, పాఠశాలల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. శ్రీచైతన్య విద్యార్థులు వేసిన దేశ నాయకుల వేషధారణలు ఆకట్టుకున్నాయి.

జలదంకి : మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలో మువ్వన్నెల జెండా ఎగురవేశారు. తహసీల్దారు ఏవీ రమణరావు, ఎంపీడీవో సింగయ్య, ఎస్ఐ ఆదిలక్ష్మిలు త్రివర్ణపతాకాన్ని ఎగురవేశారు.

లింగసముద్రం : తహసీల్దారు టీ.ప్రసాద్, ఎంపీడీవో యు.శేషుబాబు, ఎంఈఓ-2 శివకుమార్, సీహెచ్‌వో జీ.శ్రీనివాసులు, ఎస్ఐ ఎం.బాజీబాబులు ఆయా కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగుర వేశారు. విద్యార్థులకు చాక్లెట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెన్నా కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

వలేటివారిపాలెం : మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో మువ్వెనల జెండా రెపరెపలాడింది. ఎంపీడీవో రఫీక్‌అహ్మద్, తహసీల్దారు సుందరమ్మ, ఎస్ఐ బాలమహేంద్రనాయక్, ఎంఈఓ రవికుమార్, విద్యుత్ ఈఏ మధుబాబు,మెడికల్ ఆఫీసర్ శ్రీనివాసరావులు ఆయా కార్యాలయాల్లో, హైస్కూల్‌లో హెచ్‌ఎం కమల్‌కుమార్, పశు వైద్యశాలలో ఏడీఏ బ్రహ్మయ్య, జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమాలలో ఎంపీపీ పొనుగోటి మౌనిక, జడ్పీటీసీ ఇంటూరి భారతి, ఎంపీటీసీలు ఇంతలపూడి రవీంద్ర, చౌడబోయిన యానాది, చెన్నిబోయిన ఓబులుకొండయ్య, ఇంటూరి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

బిట్రగుంట : బోగోలు తహసీల్దారు హేమంత్‌కుమార్, ఎస్ఐ శేఖర్ బాబు, ఎంపీడీవో వెంకటసుబ్బారావులు ఆయా కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ సుజాత, జడ్పీటీసీ కీర్తన, జాతీయ వందనసమర్పణ చేశారు.


కావలిటౌన్ : జెండా వందనం చేస్తున్న ఆర్డీవో, ఎమ్మెల్యే


కందుకూరు : టీడీపీ కార్యాలయంలో...


ఆత్మకూరు : జెండా వందనం చేస్తున్న ఎంపీడీవో


సంగం : జెండా ఆవిష్కరిస్తున్న అధికారులు


చేజర్ల : జెండా వందనం చేస్తున్న ఎస్ఐ ప్రభాకర్


కావలిటౌన్ : జెండా ఆవిష్కరిస్తున్న డాక్టర్ ...


బిట్రగుంట : జెండా వందనం చేస్తున్న తహసీల్దారు

కలిగిరి : తహసీల్దారు శ్రీరామకృష్ణ, ఎంపీడీవో జీ వెంకటేశ్వర్లు ఆయా కార్యాలయాల్లో, టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు జాతీయ జెండాను ఎగురవేశారు. పవిత్ర, న్యూ ఇన్‌ఫాంట్ ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థులు దేశనాయకులు వేషధారణలతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పాఠశాల యాజమాన్యం మాదాల శ్రీనివాసులు, దుగ్గిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, పాల్గొన్నారు.

కొండాపురం : మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలలో అధికారులు, ఉపాధ్యాయులు జాతీయజెండాను ఎగురవేసి విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

ఆత్మకూరు : ఇన్‌చార్జి ఆర్డీవో సంజయ్ సిన్హా, ఇన్‌చార్జ్ మున్సిపల్ కమిషనర్ ఖాసీమ్, డీఎస్పీ కోటారెడ్డి, ఇరిగేషన్ ఈఈ రాపూరు వెంకటేశ్వర్లు, ఎంపీడీవో పీ.ఐజాక్ ప్రవీణ్, డీటీ రాజేష్‌లు పట్టణంలోని ఆయా కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ జీ.వెంకటరమణమ్మ, వైస్‌చైర్మన్లు డాక్టర్ కేవీ శ్రావణ్‌కుమార్, షేక్ సర్దార్, జేఏసీ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, ఇరిగేషన్ ఏఈలు, ఎస్ఐలు ముత్యాలరావు, సాయిప్రసాద్ పాల్గొన్నారు. బీసీ, ఎస్సీ సంక్షేమశాఖ ఉపసంచాలకుల కార్యాలయాల్లో ఏబీసీడబ్ల్యూ శ్రీదేవి, ఏఎస్‌డ బ్ల్యూవో బ్రహ్మానందచారి, బీసీ బాలికల కాలేజీ బాలికల వసతిగృహంలో హెచ్‌డబ్ల్యూవోలు సునీత, మమత, ఎస్సీ బాలుర, బాలికల హాస్టళ్లలో హెచ్‌డబ్ల్యూవోలు సంగీత, స్పందన జెండాను ఆవిష్కరించారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో, సబ్‌జైలులో, అటవీశాఖ, వ్యవసాయం, విద్యుత్, పంచాయతీ రాజ్, ఎంఈవో, ఆర్టీసీ డిపో, అగ్నిమాపక కేంద్రంలో మువ్వన్నెల జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు.

సంగం : ఎంపీపీ పద్మావతమ్మ, తహసీల్దారు నాగరాజు, సర్కిల్, పోలీస్‌స్టేషన్‌లో సీఐ రవినాయక్, ఎస్ఐ నాగార్జునరెడ్డి, ప్రభుత్వ వైద్యశాలలో వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులురెడ్డి, ఇరిగేషన్ కార్యాలయంలో ఏఈ ఈవీ కృష్ణ, ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏఈ, సచివాలయాల్లో ఆయా సచివాలయ కార్యదర్శులు, పంచాయతీల్లో సర్పంచులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, ప్రైవేటు పాఠశాల్లో ఆయా పాఠశాలల పేరెంట్స్ కమిటీ చైర్మన్‌లు, ప్రధానోపాధ్యాయులు, కళాశాలల్లో ప్రిన్సిపాల్స్, వసతి గృహాల్లో వార్డెన్‌లు జాతీయ జెండా ఆవిష్కరించారు. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

చేజర్ల : తహసీల్దారు పీ.విజయ్, ఎంపీడీవో ఎన్ విజయలలిత, ఎస్ఐ ప్రభాకర్, ఏపీఎం సుజన, ఏవో శశిధర్, చిత్తలూరు పీహెచ్‌సీ డాక్టర్లు నవీన్, జ్యోతి, ఎంఈవో కళాధర్‌లు ఆయా కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించారు. ఆదురుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ పీర్ల పార్థసారధి, మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో, కార్యాలయాల్లో జెండా వందనం చేశారు.

కలువాయి : డీటీ డి.మంజుల, ఎంపీడీవో గోవర్ధన్, డాక్టర్ రమాకుమారి, ఎస్ఐ అయ్యప్ప ఆయా కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బి.అనిల్ కుమార్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మీదేవి పాల్గొన్నారు.

ఏఎస్ పేట : తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు లక్ష్మినరసింహ, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ ప్రసాద్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు.

మర్రిపాడు : మండలంలోని పోలీస్‌స్టేషన్, తహసీల్దారు, ఎంపీడీవో కార్యాలయాలతో పాటు సచివాలయాలు, అన్ని పాఠశాలల్లో జాతీయ జండా ఎగుర వేశారు. ఈ కార్యక్రమం లో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.


కందుకూరు సబ్ కోర్టు ఆవరణలో జెండా ఆవిష్కరణ


లింగసముద్రం : జెండా వందనం చేస్తున్న ఎంపీడీవో


ఏఎస్ పేట : జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దారు

అనంతసాగరం : మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎగర వేశారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

● గణతంత్ర దినోత్సవం సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పోలీస్ అకాడమీ వారు అనంతసాగరానికి చెందిన చల్లా భాస్కర్‌రెడ్డికి ఉత్తమ సేవా పురస్కారం, బంగారు పతకం అందజేశారు. పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

ఉదయగిరి : ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, సచివాలయాలు, ఆర్టీసీ డిపో, డిగ్రీ కళాశాల, సివిల్ జడ్జి కోర్టు, విద్యుత్, ఎంపీడీవో, తహసీల్దారు, పోలీస్‌స్టేషన్, బ్యాంక్‌లు, మసీదుల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేసి మిఠాయిలు పంచిపెట్టారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం బాలకేశవులు, ఎస్ఎంసీ చైర్మన్ షాకీరాబేగం తదితరులు పాల్గొన్నారు.

దుత్తలూరు(ఉదయగిరి రూరల్) : స్థానిక వైసీపీ కార్యాలయంలో నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, జడ్పీ ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ లెక్కల లక్ష్మీకాంతమ్మలు జాతీయ జెండాలను ఎగురవేశారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, సచివాలయాలు, పంచాయతీ కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్‌లలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. సిద్దార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు దుత్తలూరు సెంటర్‌లో 720 అడుగులు కలిగిన జాతీయ జెండాను ప్రదర్శిస్తూ ర్యాలీ చేపటారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, నాయకులు ఎల్‌పీ మాలకొండారెడ్డి, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీతారామపురం : తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు సుధాకర్ రావు, ఎంపీడీవో కార్యలయం వద్ద ఏవో చంద్రశేఖర్, మండల పరిధిలోని సచివాలయలలో పంచాయతీ కార్యదర్శులు గోవర్ధన్‌రెడ్డి, జీవన్, పిడుగు రవింద్ర జాతీయ జెండాను ఎగురవేశారు. అన్ని పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

వరకుంటపాడు : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీదేవి, విద్యావనరుల కేంద్రంలో ఎంఈవో షావుద్దీన్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ తిరుపతయ్య, తహసీల్దారు కార్యాలయంలో రీసర్వే డీటీ నరసారెడ్డి, జాతీయ పతాకాలను ఎగురవేశారు. మిగిలిన విద్యుత్, వైద్యశాల, ఇందిరా క్రాంతిపథం కార్యాలయాల్లో జెండా వందనం జరగలేదు. కాంచెరువు పాఠశాలలో చెట్లకొమ్మల నడుమ జాతీయ జెండా చిక్కుకొని కన్పించనేలేదు. విద్యుత్, సచివాలయం, భోగ్యంవారిపల్లి పాఠశాల, వైద్యశాల లల్లో నలిగిన పాత జెండాలతోనే కాలం గడపడంపై తీవ్ర ఆరోపణలు విన్పిస్తున్నాయి. హౌసింగ్, వ్యవసాయ, సొసైటీ, బీఎస్ఎన్ఎల్ కార్యాలయాలతో పాటు బ్యాంక్, గ్రంధాలయా ల్లో జాతీయ పతాకాలను ఎగుర వేసే నాదులే కరువయ్యా రు. పెద్దిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలల ప్రాంగణంలో విద్యార్థులు ఉప్పులో మూడు రంగులు కలిపి తీర్చి దిద్దిన భారతదేశం చిత్రంతో పాటు విద్యార్థులు వివిధ రకాల దేశ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయుడు రావిళ్ల నాగార్జున విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పీఎంసీ చైర్మన్ ఎస్ రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వింజమూరు : అన్ని కార్యాలయాల్లో జెండాను ఆవిష్కరించారు. అలాగే పలు కార్యాలయాల్లో పండుగ వాతావరణం నెలకొంది.


దుత్తలూరులో 720 అడుగుల జెండా..


కావలిటౌన్ : చిన్నారుల నృత్య ప్రదర్శన


కలువాయి :జెండా వందనం చేస్తున్న వైద్య సిబ్బంది


కలిగిరి : దేశ నాయకుల వేషధారణలో విద్యార్థులు


ఎస్ఆర్‌పురం : ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు


కావలిరూరల్ : గాంధీకి నివాళులర్పిస్తున్న అధికారులు


వలేటివారిపాలెం : జెండా వందనం చేస్తున్న...


అల్లూరు : జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దారు


వింజమూరు : జెండాను ఎగురవేస్తున్న అధికారులు

వైభవంగా వెంగమాంబ కల్యాణం

దుత్తలూరు(ఉదయగిరి రూరల్), జనవరి 26: ధర్మప్రచార వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని తెడ్డుపాడు గ్రామంలో వెంగమాంబ పేరంటాలమ్మ కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలు చేపట్టి కల్యాణోత్సవం నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవం చేపట్టారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి ఉషశ్రీ, ఆలయ ఉప ప్రధాన అర్చకులు బెల్లంకొండ పెద్దభద్రయ్య, గ్రామస్థులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


అమ్మవారి కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

గృహ నిర్మాణశాఖ అధికారిపై ఫిర్యాదు

సంగం, జనవరి 26: మండలంలోని గృహ నిర్మాణశాఖ అధికారిపై సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు శుక్రవారం ఎంపీడీవో గోపీకి ఫిర్యాదు చేశారు. గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఇచ్చిన సిమెంట్ వెరిఫికేషన్ పేరుతో తమ వద్ద కంప్యూటర్ లాగిన్, పాస్‌వార్డ్ తీసుకుని మాకు తెలియకుండానే మా లాగిన్‌లో సుమారు 3,395 బస్తాల సిమెంట్‌ను లబ్ధిదారులకు ఇచ్చినట్లు సీఆర్‌వో (సిమెంట్ రిలీజ్ ఆర్డర్)లు తీశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు మేరకు విచారించి ఉన్నతాధికారులకు తెలియజేస్తానని వారికి హామీ ఇచ్చారు.

పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన గుడ్లూరు సీఐ

లింగసముద్రం, జనవరి 26: రాబోయే ఎన్నికల సందర్భంగా ముందు జాగ్రత్తగా గ్రామాలను సందర్శించి అన్ని వివరాలు సేకరించాలని గుడ్లూరు సీఐ టీవీవీ సుబ్బారావు ఎస్ఐ ఎం బాజీబాబును ఆదేశించారు. గుడ్లూరులో సీఐగా ఇటీవల బాధ్యతలు తీసుకున్న అనంతరం శుక్రవారం లింగసముద్రం పోలీస్‌స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

కావలి రూరల్, జనవరి 26: పట్టణంలోని ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు తప్పవని రెండవ పట్టణ సీఐ కొండవీటి శ్రీనివాసరావు హెచ్చరించారు. రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద శుక్రవారం ట్రాఫిక్ నిబంధనలపై ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి తప్పని సరిగా యూనిఫాం ధరించాలన్నారు.

బంగారు సరుడు చోరీ

కావలి రూరల్, జనవరి 26: పట్టణంలోని మద్యలవారి వీధిలో గురువారం రాత్రి ఇంటి వద్ద ఆరుబయట దుస్తులు ఉతుకుతున్న ఝాన్సీ అనే వృద్ధురాలి మెడలోని సరుడును గుర్తు తెలియని దుండగుడు లాక్కెళ్లాడు. ఈ మేరకు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు 1వ పట్టణ పోలీసులు తెలిపారు.

172 మద్యం సీసాలు స్వాధీనం

వలేటివారిపాలెం, జనవరి 26: మండలంలోని అంకభూపాలపురం రోడ్డులోక్రమంగా మద్యం తీసుకెళ్తున్న ఇద్దరు వ్యక్తులను ఎస్ఐ బాలమహేంద్రనాయక్ అదుపులోకి తీసుకొని వారి నుంచి 172 క్వార్టర్ మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. అదుపులోకి తీసుకున్న ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చసి కోర్టులో హాజరుపరచనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆత్మకూరు కమిషనర్‌గా ఫాజుల్లాహ

ఆత్మకూరు, జనవరి 26: రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న బదిలీల్లో భాగంగా ప్రకాశం జిల్లా చీమకుర్తి మున్సిపల్ కమిషనర్‌గా పని చేస్తున్న ఫాజుల్లాహ‌ను ఆత్మకూరు నూతన మున్సిపల్ కమిషనర్‌గా శుక్రవారం చీఫ్ సెక్రటరీ నియమించింది. ఆత్మకూరులో కమిషనర్ బి నాగేశ్వరావు దాసేపల్లి నగర పంచాయతీకి బదిలీ అయ్యారు.

బీసీల ద్రోహి జగన్ : బొల్లినేని

కొండాపురం, జనవరి 26: బీసీల ద్రోహి జగన్ అని ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు అన్నారు. గొట్టిగుండాలలో శుక్రవారం ఉదయగిరి నియోజకవర్గ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి గడ్డె రామక్రిష్ణ అధ్యక్షతన జరిగిన జయహో బీసీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం బీసీ కార్పొరేషన్లు ఏర్పాటుచేసి నిధులు, విధులు లేకుండా 140 పైగా బీసీ కులాలను మోసం చేసిందన్నారు. ఈసందర్భంగా గ్రామంలో వైసీపీకి చెందిన 40 ఎస్సీ కుటుంబాలు, 27 బీసీ కుటుంబాలకు చెందిన దాదాపు 200 మంది టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈకార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ చెంచలబాబు యాదవ్, పరిశీలకులు వికాస్ హరిక్రిష్ణ, కన్వీనర్ ఎమ్.ఓంకారం, నాయకులు గంజాం రాఘవేంద్ర, యారవ క్రిష్ణయ్య, పోలినేని రమేష్, రామమోహనరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బొల్లినేని

కలిగిరి : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నెల్లూరులో ఈ నెల 28న నిర్వహించే రా- కదలిరా కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు పిలుపునిచ్చారు.

వింజమూరు : రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం అని, రానున్న ఎన్నికల్లో ఆయన సీఎం కావడం ఖాయమని ఉదయగిరి మాజీ శాసనసభ్యుడు, టీడీపీ ఇన్‌చార్జ్ బొల్లినేని వెంకటరామారావు అన్నారు. వింజమూరు పట్టణంలోని బీసీ కాలనీలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ ప్రజా దీవెనలో భాగంగా ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ మేనిఫెస్టోతో పాటు జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అవలంభించిన ప్రజా వ్యతిరేక విధానాలపై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు.

చంద్రబాబు పాలన రావాలి : దామచర్ల

కావలి : రాష్ట్రాన్ని దొరికినకాడికి దోచుకుతింటూ నియంతలా వ్యవహరిస్తున్న జగన్ పాలన పోవాలంటే చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ చెప్పారు. కావలి టీడీపీ కార్యాలయంలో టీడీపీ ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడు అధ్యక్షతన శుక్రవారం సాయంత్రం కావలి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ నెల్లూరులో ఈ నెల 28న జరిగే చంద్రబాబు నాయుడి సభను విజయవంతం చేసేందుకు కావలి నియోజకవర్గం నుంచి టీడీపీ శ్రేణులు కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ చంద్రబాబు సభకు కావలి నుంచి అధిక సంఖ్యలో హాజరయ్యేటట్లు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కావలి నియోజకవర్గ పరిశీలకులు బొమ్మి సురేంద్రతోపాటు కావలి నియోజకవర్గంలోని పట్టణంతో పాటు అన్ని మండలాల టీడీపీ నాయకులు క్లస్టర్, యూనిట్, వార్డు ఇన్‌చార్జీలు అనుబంధ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న దామచర్ల జనార్దన్

అదుపుతప్పి రోడ్డు మార్జిన్‌లోకి వెళ్లిన ఆర్టీసీ బస్సు

వలేటివారిపాలెం, జనవరి 26 : ఎదురుగా వస్తున్న కారుకు సైడు ఇవ్వబోయిఎపప ఆర్టీసీ బస్సు అదుపుతప్పి రోడ్డు మార్జిన్ దిగి పక్కకు దూసుకెళ్లింది. ఈ ఘటనలో డ్రైవర్‌తో సహా పలువురు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. మండలంలోని అమ్మపాలెం సమీపంలో శుక్రవారం జరిగింది. వివరాల మేరకు కందుకూరు నుంచి మొగిలి చెర్లకు బయలుదేరిన బస్సు ఎదురుగా వస్తున్న కారకు సైడు ఇచ్చే క్రమంలో అదుపుతప్పింది. బస్సు డోర్ రేకు కల్వర్టుకు తగిలి బస్సు నిలిచింది. లేకపోతే బస్సు బోల్తాపడి ఘోర ప్రమాదం జరిగేది.

అభివృద్ధికి సహకరించండి

ఉదయగిరి, జనవరి 26: మండలంలో చేపట్టే అభివృద్ధి పనులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంపీపీ మూలె పద్మజావినయ్‌రెడ్డి కోరారు. శుక్రవారం ఉదయగిరి పోలీస్‌స్టేషన్ ఎదుట రూ.3 లక్షలతో మురికి కాలువ నిర్మాణం, అన్నపూర్ణా నగర్‌లో రూ.5 లక్షలతో సిమెంట్ రోడ్డు, బస్టాండ్ సెంటర్‌లో బస్‌షెల్టర్ రూ.3 లక్షలతో ఆధునికీకరణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ ఓబులరెడ్డి, ఉపసర్పంచ్ ముర్తుజా, ఎంపీటీసీ తిరుపతి, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ గడియాల్లీ ఎస్థానీ, మాజీ సర్పంచులు మూలె సుబ్బారెడ్డి, అక్కులరెడ్డి, ఎంపీడీవో ఈశ్వరమ్మ, ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి, నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసులు, షంషీర్, శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెంకయ్యనాయుడుకు పద్మవిభూషణ్‌పై హర్షం

ఉదయగిరి రూరల్, జనవరి 26: భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడుకు పద్మవిభూషణ్ అవార్డు దక్కడంపై టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి పొన్నెబోయిన చెంచలబాబుయాదవ్ శుక్రవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఉదయగిరి శాసనసభ్యులుగా, కేంద్ర మంత్రిగా, భారత ఉప రాష్ట్రపతిగా దేశానికి సేవలందించిన నెల్లూరు జిల్లా ముద్దుబిడ్డ వెంకయ్యకు పద్మవిభూషణ్ అవార్డు దక్కడం పట్ల ప్రత్యేక శుభాకాంక్షలు తెలియచేశారు.

దుత్తలూరు: భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడుకు పద్మవిభూషణ్ అవార్డు దక్కడంపై మండల బీజేపీ సీనియర్ నాయకులు మేకపాటి మాల్యాద్రినాయుడు ఓ ప్రకటనలో ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియచేశారు.

రిజిస్ట్రేషన్లపై అవగాహన

ఉదయగిరి, జనవరి 26: స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో శుక్రవారం పేదలందరికీ ఇళ్లు- రిజిస్ట్రేషన్లపై సీనియర్ అసిస్టెంట్ కృష్ణచైతన్య అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి, సీతారామపురం, వరికుంటపాడు, మర్రిపాడు, దుత్తలూరు మండలాల వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.